


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

బుధవారం | 11 మార్చి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 141

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, అష్టమి రా.2.24, జ్యేష్ఠ రా.8.31, వర్జ్యం తె.5.20 నుంచి 5.47 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.35 వరకు

# ఇంటింటికీ తాగునీరు



- జల్ జీవన్ మిషన్ గడువును 2028 డిసెంబర్ వరకు పొడిగింపు
- రూ.8.8 లక్షల కోట్ల భారీ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రైల్వే నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్
- రహదారి కనెక్టివిటీ, విమానాశ్రయ అభివృద్ధికి ప్రాధాన్యం
- కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు



6 లో

దేశాభివృద్ధికి సంబంధించి కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## స్పీకర్‌పై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ



6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు




5 లో

- ఇరాన్ యుద్ధం త్వరలో ముగియవచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో సానుకూల సంకేతాలు
- 640 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 233 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- సూచీలను మించి రాణించిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు

## చైనా ఎఫ్‌డీఐలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్!



6 లో

భారత్‌తో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చైనా సహా మిగిలిన అన్ని దేశాల ఎఫ్‌డీఐల విషయంలో ఉన్ననిబంధనలను సరళతరం చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది.

## రాష్ట్ర బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం భట్టి కసరత్తు

- ఆయా శాఖలపై ప్రీ-బడ్జెట్‌కు ఇప్పటి నుండే నజర్
- తెలంగాణ బడ్జెట్ రూపకల్పనపై ప్రత్యేక దృష్టి
- సచివాలయంలో అధికారులతో కీలక సమావేశం



3 లో

పజల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, పారిశ్రామిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సమగ్ర బడ్జెట్ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలంయలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు భూగర్భశాఖల ఉన్నతాధికారులతో ప్రీ-బడ్జెట్?పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో ఆయా శాఖల ప్రాధాన్యాలు, అమలులో ఉన్న కార్యక్రమాల పురోగతి, ఉపాధి అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, గనుల రంగ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించామన్నారు. ఈ సమావేశంలో మంత్రి గడ్డం వివేక్ తన సూచనలు తెలియజేశారు. ఆర్థిక శాఖతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు మరియు ప్రాధాన్య అంశాలను వివరించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భూముల రీ సర్వే కోసం ఆధునిక 'రోవర్ల' కొనుగోలు

- రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తున్నాం
- రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి



2 లో

రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పిస్తూ కీలక అంశాలను వెల్లడించారు.

## ప్రైవేటు ఆస్పత్రులపై మంత్రి దామోదర ఆగ్రహం

- అవయవ మార్పిడి చికిత్సలకు భారీగా పెరిగిన ధరలు
- ఆసుపత్రుల యాజమాన్యాలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- ధరల నియంత్రణ ఉండాలని మంత్రి స్పష్టీకరణ

ప్రైవేటు ఆసుపత్రులలో అవయవ మార్పిడి చికిత్సల ధరలపై మంత్రి దామోదర్ రాజనరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ ఆక్ట్ పాలసీ రూపకల్పనపై, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.



3 లో

## ప్రధాని మోడీతో ఆర్.కృష్ణయ్య భేటీ!



- కుటుంబ సభ్యులతో ప్రధాన మంత్రి 30 నిమిషాల చర్చ
- బీసీ విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లలో విస్తరణకు కేంద్రానికి డిమాండ్లు
- కేంద్ర బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు, పోస్ట్-మెట్రిక్స్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్
- దశలవారీగా అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు ప్రధాన మంత్రి హామీ


వివరాలు-2లో

## అంతా ఇంతే!




ఆఫీస్ నుంచి వచ్చేటప్పుడు ఓ బస్తా కట్టె పుల్లలు తీసుకురండీ

## యుద్ధ ప్రభావం



- దేశంలో ఎల్‌పీజీ సంక్షోభం !
- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో ఇంధన సరఫరా దెబ్బ
- దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్‌పీజీ కొరత
- హోటళ్లు, రెస్టారెంట్లు మూసివేత హెచ్చరిక
- మోడీ అత్యవసర సమావేశం
- ఇళ్ల గ్యాస్‌కు ప్రాధాన్యం ఇచ్చిన కేంద్రం
- పరిశ్రమలకు సరఫరా తగ్గింపు

వివరాలు లోపలి పేజీల్లో

## గోదావరి పుష్కరాలకు తేదీలు ఖరారు

- 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు పుష్కరాలు
- ఇప్పటి నుండే భక్తులకు పుష్కర ఘట్టాలపై దృష్టి
- కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

వచ్చే ఏడాది 2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుండి జూలై 7, 2027 వరకు జరగనున్నాయి. గురువు సింహరాశిలో ప్రవేశించినప్పుడు 12 సంవత్సరాలకు ఒకసారి ఈ పవిత్ర ఉత్సవం జరుగుతుంది.



## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



3 లో


- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## బీఆర్ఎస్ పార్టీకి మాజీలు దూరం

- గులాబీ శ్రేణుల్లో ఆందోళన
- 30కిపైగా మున్సిపాలిటీలు వశమవుతాయనుకుంటే 18కే పరిమితం
- దీంతో ముఖం చాటేస్తున్న మాజీ మంత్రులు
- ఎన్నికల బాధ్యతలను భుజాన వేసుకోవటమే తమ నేరమన్న భావన
- మాజీలు కనిపించక పోవటంపై రాజకీయ వర్గాల్లో చర్చ

వివరాలు-7లో






# ప్రధాని మోడీతో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య భేటీ

### బీసీల సమస్యలపై అరగంటపాటు చర్చ - మనవళ్లతో సరదాగా గడిపిన ప్రధాని



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాదాపు అరగంటపాటు ప్రధానమంత్రి తో బీసీల సమస్యలపై విస్తృతంగా చర్చించారు.భేటీ సమయంలో కృష్ణయ్య కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. కృష్ణయ్య మనవడు రిషి నందన్, రిత్విక్ నందన్ మరియు మనవరాళ్లు అక్షర, కృతికలతో ప్రధానమంత్రి సుమారు 20 నిమిషాల పాటు సరదాగా గడిపారు. పిల్లలతో మాట్లాడి, ఆదుకూ వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సందర్భంగా మనవడు గీసిన ప్రధానమంత్రి చిత్రాన్ని రిషి నందన్ ప్రధానికి బహూకరించింది, మనవరాలు అక్షర గీసిన చిత్రాలను కూడా ప్రధానమంత్రికి అందజేశారు.

**"50 సంవత్సరాలు పోరాడావు. బీసీ ఉద్యమాన్ని కుమారుడికి అప్పగించు"**
**-- ప్రధాని సూచన**

బీసీల సమస్యలపై చర్చ జరుగుతున్న సమయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ మాట్లాడుతుండగా ప్రధానమంత్రి మధ్యలో జోక్యం చేసుకుని కృష్ణయ్యను ఉద్దేశించి మాట్లాడారు.

"మీరు గత 50 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారు. మీరు అలసిపోలేదా? ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని మీ కుమారుడికి అప్పగించండి" అని ప్రధాని సూచించారు.కృష్ణయ్య కుమారుడు శక్తివంతుడని, తెలివైనవాడని, సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతిభావంతుడని, ఉద్యమాన్ని ముందుకు నడిపే ధైర్యం మరియు సామర్థ్యం అతనికి ఉందని ప్రధాని వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రికి బీసీల డిమాండ్ల వివరాలు ఈ సందర్భంగా కృష్ణయ్య ప్రధానమంత్రి దృష్టికి బీసీలకు సంబంధించిన పలు ముఖ్యమైన డిమాండ్లను తీసుకువచ్చారు.పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి.ప్రతి బీసీ కుటుంబానికి రూ.20 లక్షల వరకు 80% సబ్సిడీ రుణాలు ఇవ్వాలి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని విస్తరించి అర్హులందరికీ వర్తింపజేయాలి.బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి కేంద్ర విద్యా, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు 27% నుండి 56% కు పెంచాలి.విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఉన్న క్రీమీ లేయర్ విధానాన్ని తొలగించాలి బీసీల కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక బీసీ చట్టం తీసుకురావాలి ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి.సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి కేంద్ర బడ్జెట్లో బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి.బీసీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను సాచురేషన్ విధానంలో అమలు చేయాలి.రాష్ట్రాల బీసీ సంక్షేమ పథకాలకు 60% మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి జాతీయ బీసీ కార్పొరేషన్ ద్వారా కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు అందించాలి.కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు పీఎస్‌యూల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి బీసీలకు సమాన ప్రాతినిధ్యం అవసరం ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, సామాజిక వర్గాలకు వారి జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటివరకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో వాటా ఇచ్చి అభివృద్ధి చేసిన ఉదాహరణలు ఉన్నాయని, కానీ మన దేశంలో పీడిత వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో ఇంకా వెనుకబాటుతనమే కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

**బీసీ డిమాండ్లు న్యాయమైనవే -- ప్రధాని హామీ**

బీసీల డిమాండ్లపై స్పందించిన ప్రధానమంత్రి అవి న్యాయమైనవేనని పేర్కొన్నారు. దశలవారీగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, బీసీలకు పూర్తి స్థాయి న్యాయం జరిగేలా ఈ డిమాండ్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని తెలిపారు.పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి.ప్రతి బీసీ కుటుంబానికి రూ.20 లక్షల వరకు 80% సబ్సిడీ రుణాలు ఇవ్వాలి.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని విస్తరించి అర్హులందరికీ వర్తింపజేయాలి.బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.కేంద్ర విద్యా, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు 27% నుండి 56% కు పెంచాలి.విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఉన్న క్రీమీ లేయర్ విధానాన్ని తొలగించాలి.బీసీల కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక బీసీ చట్టం తీసుకురావాలి.ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి,సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి.కేంద్ర బడ్జెట్లో బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి అని కృష్ణయ్య పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ

### రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు ఈ మేరకు మంగళవారం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు.కేంద్రం నుంచి వచ్చే నిధులు కేంద్రం దయ కాదు.. తెలంగాణ హక్కు. తెలంగాణ ప్రజలు పనులు చెల్లిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదు..?పార్లమెంట్ లో జరుగుతున్న కేంద్ర బడ్జెట్ చర్చ లో తెలంగాణ కి సంబంధించిన రావాల్సిన నిధులు ,పెండింగ్ ప్రాజెక్ట్ లు పై కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డి లు చర్చించాలి. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతి బడ్జెట్లో భారీగా నిధులు కేటాయిస్తున్నారు మేము దానిని వ్యతిరేకించడం లేదు.. ఆ రాష్ట్రానికి కేటాయిస్తున్న బడ్జెట్ లో సగం నిధులైన కేంద్రం తెలంగాణకి ఇవ్వాలి. ఎన్నికలు, రాజకీయాలు వేరు రాష్ట్ర అభివృద్ధి పై వివక్ష వద్దు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి ,బండి సంజయ్ లు కేంద్రంతో కొట్లాడి రాష్ట్రానికి నిధులు సాధించాలి. తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లను ఇంకా విస్మరించడం తగదు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.

సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య స్ఫూర్తిని లక్ష్యాన్ని గౌరవిస్తూ రాష్ట్రాలకు పన్నుల వాటలో న్యాయం చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్రం తన వాటాను తగ్గించుకుంటుంది. తద్వారా రాష్ట్రాల మీద భారాలు మోపుతున్నారు . ఇది సరికాదు. కేంద్ర ప్రయోజత పథకాల్లో కేంద్ర వాటా 90% ఉండే విధంగా పునరుద్ధరించాలి.

కిసాన్ సమ్మాన్ నిధి, సామాజిక పెన్షన్లు గత పదిహేనులుగా నామమాత్రంగా ఇస్తున్నది కేంద్రం. ఆయా మొత్తాలను పెంచాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించాలి..12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు ఒక్క పెద్ద ప్రాజెక్ట్ కూడా ఇవ్వలేదు..

దేశంలో ఉన్న 29 రాష్ట్రం లో ఇపుడిపుడే పురుడుపోసుకున్న తెలంగాణ కు కేంద్రం చేయుతనందించాలి.

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--2 24,000 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది దీనికి కేంద్రం 50% నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందిమూసి నది పునరుద్ధరణ ప్రాజెక్ట్ అభివృద్ధి నది శుద్ధి, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం కేంద్ర సహాయం రాష్ట్ర ప్రభుత్వం కోరుతుంది..

రీజినల్ రింగ్ రోడ్ : హైదరాబాద్ చుట్టూ 330 కి.మీ భారీ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కొంత అనుమతి వచ్చినా, దక్షిణ భాగం ఇంకా పెండింగ్లో ఉంది..హైదరాబాద్ -- వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన కారిడార్ కేంద్ర పరిశ్రమల శాఖ నుంచి పూర్తి ఆమోదం అవసరం.బయ్యారం స్టీల్ ప్లాంట్ వద్ద ఉక్కు కర్మాగారం తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీఇప్పటికీ అమలు కాలేదుకాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణకు వాగ్దానం చేసిన కోచ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు.2013 లో ప్రతిపాదించిన ఐటిఐఆర్ ప్రాజెక్ట్ తెలంగాణ కు ప్రకటించాలి. ఇతర రాష్ట్రాలకు ఇచ్చినప్పుడు తెలంగాణ కు ఎందుకు ఇవ్వరు.కొత్త జాతీయ హైవేలుతెలంగాణలో అనేక రోడ్లు జాతీయ రహదారులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# విద్య అందరికీ అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది

- రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్‌లో మావోయిస్టు భావజాలపరులు ఉన్నారు
- కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అద్భుతంగా ఉంది
- దేశంలో ఎన్నో ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు ఏర్పడడం ఆనందకరం
- కేంద్ర ప్రభుత్వ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోరమ్ ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా విధానం – 2026" అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ లో అర్బన్ నక్సల్స్, మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు ఎక్కువగా ఉన్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. అలాంటి భావజాలం ఉన్నవారితో తెలంగాణ విద్యా విధానం–2026" పేరిట రిపోర్ట్ తయారు చేయించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థులపై వామపక్ష భావజాలాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉన్నాయని ఆయన అన్నారు. ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా విధానం -- 2026" అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యా రంగానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు విద్యావేత్తలు, నిపుణులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌లు ప్రొఫెసర్ టి. పాపిరెడ్డి, ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. తిరుపతి రావు, ఎన్సీఈఆర్టీ మాజీ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ పి. మురళి మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ ఇటీవల విద్యా కమిషన్ తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యా విధానం తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో.. విద్యా విధానం లక్ష్యం రాష్ట్రంలో అక్షరాస్యత పెంపు, విద్యార్థులను ఉన్నత విద్య వైపు దారి చూపేలా ఉండాలని సూచించారు. కాని తెలంగాణలో విద్యా వ్యవస్థ గత బీఆర్ఎస్ పాలనలోనే పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అర్హత కలిగిన బీఈడీ టీచర్లు ఉన్నప్పటికీ వారికి సరైన అవకాశాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. టీచర్లకు జీతాల చెల్లింపుల్లో ఆలస్యం, ప్రమోషన్లలో జాప్యం, విద్యా పరిపాలనలో డీఈవోలు, ఎంఈవోల స్థాయిలో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ--2020లో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని, రైట్ టు ఎడ్యుకేషన్ అమలుపై కూడా కేంద్ర విధానంలో స్పష్టమైన సూచనలు ఉన్నాయని రాంచందర్ రావు గుర్తు చేశారు. అయితే రాష్ట్ర విద్యా కమిషన్ సూచనలు వివాదాస్పదంగా మారాయని తెలిపారు. నూతన విద్యా విధానంలో మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, భారతీయ సంస్కృతి, విలువలను ప్రతిబింబించే విధంగా విద్యా విధానం ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టులో సంస్కృతాన్ని తొలగించాలని సూచించడం సరైంది కాదని, సంస్కృతం ప్రాచీన భాషగా దేశ సంస్కృతిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సంస్కృతాన్ని తొలగించే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. ట్రైబల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలను తొలగించాలనడం కూడా అభ్యంతరకరమని అన్నారు. ప్రభుత్వ టీచర్ల జీతాల్లో కోత విధించాలని కమిషన్ సూచించిందన్న ప్రచారం సరికాదని, టీచర్ల జీతాలు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచన తప్పుదారి పట్టించేదని విమర్శించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రభుత్వ పాఠశాలలో 10 మందికి తక్కువ లేదా జీరో విద్యార్థులు ఉన్న పరిస్థితి ఉందని తెలిపారు. 2024--




25లో రాష్ట్రంలో 5,021 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ప్రస్తుతం అవి 2,023కి తగ్గిపోయాయని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ విద్యా వ్యవస్థ తీవ్ర వైఫల్యాన్ని ఎదుర్కొంటోందని ఆయన విమర్శించారు. తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు తయారుచేసేటప్పుడు విద్యావంతులు, విద్యా నిపుణులతో సరైన సంప్రదింపులు జరపలేదని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ టి. తిరుపతి రావు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. విద్యాభివృద్ధికి తోడ్పడాల్సిన కమిషన్ సూచనలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేసేలా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో సుమారు 80 శాతం వరకు టీచర్ల ఖాళీలు ఉన్నాయి... వెంటనే నియామకాలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఒకవైపు యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లను రిక్రూట్ చేయాలని చెబుతూనే... మరోవైపు స్కూల్స్ లో టీచర్ల జీతాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పడం సరికాదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ--2020 వెనుక విస్తృత పరిశోధన, శ్రమ ఉంది. ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ నివేదికలో స్పష్టమైన లక్ష్యాలు కనిపించడం లేదు, అందులో పేర్కొన్న అనేక అంశాలను సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో అనేక ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఏర్పడటం సంతోషకరం,అయితే కొన్ని ప్రతిష్టాత్మక సంస్థల్లో సామాన్యులు, మార్జినల్ వర్గాలకు ప్రవేశం పెద్ద సవాలుగా మారిందన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చూడడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. యంగ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు విషయంలో స్పష్టత అవసరం ఉంది... అవి ప్రస్తుత పాఠశాలలను భర్తీ చేస్తాయా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలన్నారు. కేంద్రం రూపొందించిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకపోతే ప్రభుత్వ పీఠం కదులుతుంది

- ఫీజుల కోసం పోరు దీక్ష 15న
- కాంట్రాక్టర్లకు 70 వేల కోట్లు ఇచ్చి, ఫీజుల కోసం ఏడు వేల కోట్లు ఇవ్వరా?
- రెండు సంవత్సరాల ప్రభుత్వ నిధుల విడుదలపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- ఫీజు పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణలో జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల పరిపాలనలో ఎవరెవరికి ఎంత నిధులు ఖర్చు చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, ఈ బడ్జెట్ లో ఫీజులకు పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ తో ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ఫీజు పోరు దీక్ష వాల్ పోస్టర్ ను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రం గౌడ్ లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే ఫీజులకు బకాయిలను విడుదల చేస్తామని, బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని, ఐదు లక్షల రూపాయలతో ప్రతి విద్యార్థికి విద్యార్థి భరోసా కార్డులను అందజేస్తామని నమ్మ బలికిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని రాష్ట్రమంతా విద్యార్థులంతా ఉద్యమిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ ఉందని అబద్ధపు మాటలు చెబుతుందన్నారు, ఏడు వేల కోట్లు ఫీజుల బకాయిలు ఇవ్వలేని ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బడా కాంట్రాక్టర్లకు 70 వేల కోట్ల రూపాయలను ఎలా ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో 3 లక్షల కోట్ల అప్పు చేశారని, తెలంగాణలోని ప్రతి మనిషికి 1,76 వేల రూపాయలు అప్పు రుద్దారని, అప్పు బడుగులపై రుద్ది, సంపద మాత్రం బడా కాంట్రాక్టర్లకు పంచుతున్నారని ఆయన మండిపడ్డారు.

ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం ఇంకొక వైపు 5 వేల కోట్ల తో గాంధీ విగ్రహం పెడుతున్నారని, 22 లక్షల పేద విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఒకవైపు విద్యార్థి లోకమంతా డిమాండ్ చేస్తూ ఉంటే, కాలేజీ అమ్మాయిలకు ఈ స్కూటీ లను ఇస్తామని, కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పెడతామని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా దారుణం అన్నారు విద్యార్థులకు కావాల్సింది స్కూటీలు ఎంగిలి మెతుకులు కాదని, ఆత్మగౌరవంతో చదువుకోవడానికి ఫీజుల రియంబర్స్మెంట్ లు కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వలన ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, నాడు కాసోజు శ్రీకాంతాచారి నుండి మొదలుకొని సిరిపురం యాదయ్య వరకు విద్యార్థి అమరులు బలిదానం చేస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, వచ్చిన తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను హరిగోస పెడుతుందని, మళ్లీ విద్యార్థుల చావులకు కారణం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయాలని, వచ్చే రాష్ట్ర బడ్జెట్ లో పదివేల కోట్లు ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్చ్ ఈనెల 15వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఫీజు పోరు దీక్షలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి, ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి, గూడూరు భాస్కర్ మేరు, సత్యం గౌడ్, ఇంద్రమ్ రజక, అనంతుల పవన్ సాయి కుమార్, బండి గారి రాజు, అనంతొజు బ్రహ్మచారి, గోద రవీందర్ రేణుక, విజయలక్ష్మి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముందుకు విద్యుత్ సవరణ బిల్లు వద్దు

- విద్యుత్ సౌధ ముందు విద్యుత్ ఉద్యోగుల లంచ్ అవర్ డొమానిస్ట్రేషన్
- రాష్ట్ర వ్యాప్తంగా మెరుపు సమ్మెకు వెనకాడబోమని హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పార్లమెంట్ లో విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ప్రవేశ పెట్టొద్దని విద్యుత్ ఉద్యోగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెడితే దేశంలోని 27 లక్షల మంది ఉద్యోగులు నిరవధిక సమ్మెకు వెళ్లవలసిందని హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు నేషనల్ కో –ఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ (ఎన్‌సీసీఓఈఈఈ ) పిలుపు మేరకు లంచ్ అవర్ డీమాంస్ట్రేషన్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని విద్యుత్ సౌదా, వరంగల్, డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్ మరియు జనరేటింగ్ స్టేషన్లో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ జాయింట్ ఆక్షన్ కమిటీ (టీజీ పీఈ జేఏసీ ) సెక్రటరీ జనరల్ ఈ. శ్రీధర్, సదానందం, వెంకటేశ్వర్లు, తాజుద్దీన్ బాబా, వజీర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఈ బిల్లు రైతు వ్యతిరేక, వినియోగదారుల వ్యతిరేక మరియు ఉద్యోగ వ్యతిరేక చట్టంగా పేర్కొన్నారు. ప్రైవేటు రంగంలోకి విద్యుత్ విభాగం ఎంత మాత్రం మంచిది కాదని, వెంటనే ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ (సవరణ) బిల్లు 2025 ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించాలనుకుంటోందని వారు మండిపడ్డారు. దీని వల్ల విద్యుత్ ధరలు పెరిగి రైతులు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండవని తెలిపారు. ఈ బిల్లులోని సెక్షన్లు 14, 42, 43 ద్వారా ప్రైవేట్ కంపెనీలకు ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థల నెట్‌వర్క్‌ను ఉపయోగించే హక్కు కల్పించబడుతుందని, వీలింగ్ ఛార్జీలు నామమాత్రంగా ఉండటంతో ప్రభుత్వ సంస్థలు ఆర్థికంగా దెబ్బతింటాయని అన్నారు. ఈ సవరణ బిల్లులో ప్రైవేట్ కంపెనీలకు యూనివర్సల్ విద్యుత్ సరఫరా బాధ్యత ఉండదని చెప్పారు. దీని ప్రతికూల ప్రభావం ఏమిటంటే, ప్రైవేట్ కంపెనీలు లాభదాయకమైన పారిశ్రామిక మరియు వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వ సంస్థల నెట్‌వర్క్‌ను ఉపయోగిస్తాయి. అయితే రైతులకు మరియు గృహ వినియోగదారులకు విద్యుత్




సరఫరా చేసే బాధ్యత మాత్రం ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలదే అవుతుంది. ఫలితంగా, ఈ ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలు దివాళా తీయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్, మేడి రమేష్, గోవర్ధన్, మోసెస్, శివశంకర్, జె ఎల్ జనప్రియ, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ కుమార్, వెంకటేష్, సురేష్, శ్రీనివాస్, కిషోర్, కిరణ్, విద్యాసాగర్, రవికుమార్, రాజేశ్వర్, సత్యనారాయణ రాజు, జి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్ మరియు జనరేటింగ్ స్టేషన్లో లంచ్ అవర్ డొమాంస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో

# ప్రీ--బడ్జెట్ సమావేశం

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలపై విస్తృత చర్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ప్రీ--బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరై బడ్జెట్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో కోట్లాది ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖలు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు చిన్నారుల సంక్షేమం కోసం ఈ శాఖలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాల నిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సేవలు అందేలా అవసరమైన నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న అంశాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యంగా చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాల అమలుకు గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే మరింత ఎక్కువ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అనుబంధంగా కొత్త అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. చిన్నారుల విద్య, పోషణ, సంరక్షణ ఒకే వేదికపై అందేలా ఈ కేంద్రాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉండేలా రాష్ట్రం నుంచి అవసరమైన నిధులు కేటాయించి పథకం అమలు కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆయా శాఖలకు బడ్జెట్ కేటాంపులుంటాయని మంత్రులు తెలిపారు.

# కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి రాజీనామా?

- జగిత్యాల కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం
- పార్టీలో కొనసాగడంపై ఆలోచించే సమయం వచ్చిందన్న జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ వర్గపోరులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డికి, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కి మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు తారస్థాయికి చేరుకున్న క్రమంలో జీవన్ రెడ్డి మరోసారి తన అసమ్మతిని వెళ్లగక్కారు. పార్టీ మారవచ్చన్న ప్రచారానికి బలం చేకూరుస్తూ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీనవ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తన భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ పార్టీలో కాక రేపుతుంది. జీవన్ రెడ్డి తాజాగా చేసిన కామెంట్స్ తో కాంగ్రెస్ అధిష్ఠానానికి ఒక పరోక్ష హెచ్చరిక పంపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది అని, పార్టీ మార్పుపై కార్యకర్తలు, నాయకులతో చర్చించి వారి అభిప్రాయం తీసుకుంటాను అని మరోసారి పునరుద్ఘాటించారు. పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు జీవన్ రెడ్డి నేరుగా సమాధానమిచ్చారు. ఏదైనా నిర్ణయం తీసుకుంటే మీడియాకు తెలియకుండా జరగదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుండే నియోజకవర్గ పరిస్థితులపై తనకు అసంతృప్తి ఉందని గుర్తు చేశారు. ఆ రోజే భవిష్యత్తు కార్యాచరణపై సూచనప్రాయంగా మాట్లాడానని తెలిపారు. పార్టీలో కొనసాగాలా లేదా అనే అంశంపై తీవ్రమైన మథనం జరుగుతోందని చెప్పుకొచ్చారు. సమయం సందర్భం వచ్చినప్పుడు అందరికీ తెలిసేలా నిర్ణయం ప్రకటిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతానికి తాను ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఆయన వెల్లడించారు. 'చూద్దాం.. లెట్ ఇట్ సీ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

# ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో రగడ

- అభివృద్ధి పనులపై చర్చించాల్సిన కౌన్సిల్ రసాభాస
- కాంగ్రెస్‌పై కౌన్సిల్ వేదికగా చోటుచేసుకున్న పరిణామాలు
- ఇది స్థానిక రాజకీయాల్లో సంచలనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ వేదికగా మంగళవారం చోటుచేసుకున్న పరిణామాలు స్థానిక రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. అభివృద్ధి పనులపై చర్చించాల్సిన కౌన్సిల్ సమావేశం కాస్తా కాంగ్రెస్ భాజపా కౌన్సిలర్ల మధ్య యుద్ధ క్షేత్రంగా మారింది. పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ మొదలైన వాగ్వాదం తీవ్రరూపం దాల్చి, ఇరువర్గాల మధ్య బాహాబాహీకి దారితీసింది. కౌన్సిలర్లు ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకుని ఘర్షణకు దిగడంతో మున్సిపల్ కార్యాలయంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల తర్వాత ఏర్పడిన కొత్త కౌన్సిల్‌లో రాజకీయ విభేదాలు ఇంత త్వరగా రసాభాసకు దారితీయడం గమనార్హం. ఈ గందరగోళం మధ్యే మున్సిపల్ ఛైర్‌పర్సన్ బండారి అనూష తీసుకున్న నిర్ణయం నిప్పుకు ఆజ్యం పోసినట్లయింది. సభలో ఎలాంటి చర్చ జరగకుండానే, సభ్యుల నిరసనల మధ్య ఆమె 'అజెండా పాస్' అయినట్లు ప్రకటించి తన ఛాంబర్‌కు వెళ్లిపోయారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా, ఏకపక్షంగా అజెండాను ఆమోదించుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని భాజపా కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని వారు ఆరోపిస్తూ, ఛైర్‌పర్సన్ వైఖరికి నిరసనగా ఆమె ఛాంబర్ ముందే బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సుమారు మూడు గంటల పాటు మున్సిపల్ కార్యాలయం నిరసనలతో హోరెత్తింది. పోలీసులు రంగప్రవేశం చేసినప్పటికీ, కౌన్సిలర్లు వెనక్కి తగ్గకుండా నినాదాలు చేయడంతో పరిస్థితి నియంత్రణ తప్పింది. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్ మద్దతుతో ఛైర్‌పర్సన్ పీఠం దక్కించుకున్న అనూష పాలనపై ప్రతిపక్షాలు మొదటి నుంచీ గుర్రుగా ఉన్నాయి. తాజా సంఘటనతో ఆదిలాబాద్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ గొడవ వల్ల అసలు చర్చకు రావాల్సిన నగర అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు మరుగున పడిపోయాయని సామాన్య ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రీయం
తెలంగాణ

భూములు రీ సర్వే కోసం ఆధునిక

# 'రోవర్ల' కొనుగోలు

● రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తున్నాం ● రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ● రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పిస్తూ కీలక అంశాలను వెల్లడించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడానికి రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకొస్తున్నామన్నారు. దీని కోసం ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక 'రోవర్' పరికరాలతో భూముల సర్వే నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామన్నారు. వచ్చే బడ్జెట్‌లో మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో నక్షా (మ్యాప్) లేని 373 గ్రామాల్లో త్వరలోనే రీ-సర్వే చేపట్టబోతున్నామని, ఇందుకు సంబంధించి 2026-27 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం వీటికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రెవెన్యూ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖల వారీగా నిధుల అవసరాల గురించి చర్చించారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం భట్టి కసరత్తు

● ఆయా శాఖలపై ప్రీ-బడ్జెట్‌కు ఇప్పటి నుండే నజర్
● తెలంగాణ బడ్జెట్ రూపకల్పనపై ప్రత్యేక దృష్టి
● సచివాలయంలో అధికారులతో కీలక సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, పారిశ్రామిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సమగ్ర బడ్జెట్ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల భూగర్భశాఖల ఉన్నతాధికారులతో ప్రీ-బడ్జెట్‌పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో ఆయా శాఖల ప్రాధాన్యాలు, అమలులో ఉన్న కార్యక్రమాల పురోగతి, ఉపాధి అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, గనుల రంగ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించడమన్నారు. ఈ సమావేశంలో మంత్రి గడ్డం వివేక్ తన సూచనలు తెలియజేశారు. ఆర్థిక శాఖతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు మరియు ప్రాధాన్య అంశాలను వివరించారు.

**దుబారా వ్యయం తగ్గింపుపై ఫోకస్ :** కాగా, దుబారా వ్యయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గిస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయని , ఆ మేరకు బడ్జెట్ ప్రతిపాదనలు ఉంటాయని మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వాస్తవ రాబడులను అంచనా వేసి అందుకు అనుగుణంగానే పథకాలకు చిత్తశుద్ధితో కేటాయింపులు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం 1 కోటి 29 లక్షల దరఖాస్తులు అందాయన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమలు చేసిన అనంతరం ఆర్టీసీకి అవసరమైన నిధులు అదనంగా మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం వంటి హామీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ పథకాల అమలుకు బడ్జెట్‌లో గతంలో 53 వేల 196 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఈ కేటాయింపు ప్రాథమిక అంచనా అని అవసరమైన పూర్తి నిధులను తిరిగి కేటాయిస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. పారిశ్రామిక రంగానికి 2 వేల 543 కోట్ల రూపాయల అంచనా వ్యయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఐటీ సేవల రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను తగిన రీతిలో వినియోగించుకుంటామని చెబుతూ గతంలో 774 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

● ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి ● ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం
● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, విద్య, వైద్య ఆరోగ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పోలీస్, రవాణా తదితర శాఖల అధికారులతో మంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న పనుల పురోగతిపై అధికారులు వివరాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. పది ముఖ్య అంశాలతో రూపొందించిన ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో కాకతీయ మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుదిదశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంతమంది లబ్ధిదారులు ఇంకా మార్కింగ్ చేయించుకోలేదని, వారు వెంటనే మార్కింగ్ చేసుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచులు, గృహనిర్మాణ శాఖ ఏఈలు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఏప్రిల్‌లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అదేవిధంగా 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో విద్య ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని తేలిందని పేర్కొన్నారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. త్వరలో సర్పంచులు, ఉపసర్పంచులకు హెల్మెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు 99 రోజులపాటు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానాలను జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి వివరించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, డీఈ గాయత్రి, డీఈవో గిరిరాజ్ గౌడ్, డీఆర్డీఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, రవాణా శాఖ డిటిసి సురేష్ రెడ్డి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి తదితరులు, వివిధ గ్రామాల సర్పంచులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పాలక మండలి చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తిలో జెండర్ రిసోర్స్ భవనం ప్రారంభం**

అనంతరం ఎల్కతుర్తిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన జెండర్ రిసోర్స్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని అన్నారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే ఉద్దేశంతో మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆస్పత్రులపై మంత్రి దామోదర ఆగ్రహం

● అవయవ మార్పిడి చికిత్సలకు భారీగా పెరిగిన ధరలు
● ఆసుపత్రుల యాజమాన్యాలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం ● ధరల నియంత్రణ ఉండాలని స్పష్టీకరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రైవేటు ఆసుపత్రులలో అవయవ మార్పిడి చికిత్సల ధరలపై మంత్రి దామోదర్ రాజనరసింహా ఆగ్రహం వ్యక్తం చేశారు.
మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ ఆక్ట్ పాలసీ రూపకల్పనపై, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షలో అవయవ మార్పిడి చికిత్సలపై ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించారు. అవయవ దానాలను ప్రోత్సహించేందుకు విధివిధానాలను సరళీకృతం చేయాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అవయవ మార్పిడి చికిత్సలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా కార్యాచరణను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఆర్గాన్ డొనేషన్స్ యాక్ట్ సమర్థవంతంగా అమలు అయ్యేలా అవసరమైన సమగ్ర పాలసీ రూపకల్పనపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో చర్చించారు.

**ధరల నియంత్రణ ఉండాలి..**

ప్రైవేటు ఆసుపత్రులలో అవయవ మార్పిడి చికిత్సల ధరలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యులకు సైతం అవయవ మార్పిడి చికిత్సలకు అయ్యే ఖర్చును భరించే విధంగా ధరల నియంత్రణ ఉండాలని మంత్రి ప్రైవేట్ యాజమాన్యాలకు సూచించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన సూచనలకు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయి. దాతలు ఇచ్చిన అవయవాలు వృథా కాకుండా ఆస్పత్రులు ప్రత్యేక చర్యలను చేపట్టాలని మంత్రి అన్నారు. ఇతర దేశాల నుండి ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం వచ్చే రోగుల కోసం నూతన విధివిధానాలను రూపొందించాలని అధికారులను మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అవయవ మార్పిడి చికిత్సలకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో చెయ్యి మార్పిడి చికిత్స కోసం 4 ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేంద్ర కుమార్, జీవన్ దాన్ డైరెక్టర్ డా. భూషణ్ రాజ్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు తేదీలు ఖరారు

● 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు పుష్కరాలు ● ఇప్పటి నుండే భక్తులకు పుష్కర ఘట్టాలపై దృష్టి
● కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి ● రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్న కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వచ్చే ఏడాది 2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుండి జూలై 7, 2027 వరకు జరగనున్నాయి. గురువు సింహరాశిలో ప్రవేశించినప్పుడు 12 సంవత్సరాలకు ఒకసారి ఈ పవిత్ర ఉత్సవం జరుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పలు చోట్ల నుండి రాజమండ్రి వరకు పలు చో?ట్ల ప్రధాన ఘాట్ల వద్ద సుమారు 8 కోట్ల మంది భక్తులు వస్తారు. ఈ క్రమంలో వచ్చే ఏడాది రాబోయే గోదావరి పుష్కరాలను భక్తులకు సౌకర్యవంతంగా, భద్రంగా నిర్వహిస్తామని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే ఏర్పాట్లను పరిశీలిస్తామన్నారు. మంగళవారం నాడు తెలంగాణ సచివాలయంలో 2027 సంవత్సర గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యంగా గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారి సౌకర్యాలు, తాగునీరు, పారిశుధ్యం, రవాణా మరియు ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై ఆయా శాఖల సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని శ్రీధర్ బాబు ప్రస్తావించారు.

**తెలంగాణలో కందకుర్తిలో మొదలై భద్రాచలం వరకు.. :** ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించి గోదావరి నది ప్రాంతానికి చెందిన సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా మంత్రులు సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీ వేశారని, ఈ పుష్కర ఏర్పాట్లలో రోడ్లు భవనాల శాఖ కీలక భూమిక పోషించనుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మికతకు, టెంపుల్ టూరిజానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. గోదావరి నది మహారాష్ట్రలో పుట్టినా.. నది పరివాహకం ఎక్కువ తెలంగాణ రాష్ట్రంలోనే ఉంటుందని గోదావరి ఆది పుష్కరాలు 2027 జూన్ 26 న మొదలై జులై 7 వరకు కొనసాగుతాయన్నారు. కావున అన్ని విభాగాలు ఇప్పటి నుండే అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. గోదావరి నది తెలంగాణలో నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో మొదలై భద్రాచలం వరకు ప్రవహిస్తుందని, ఈ వందల కిలోమీటర్ల ప్రాంతంలో ఎన్నో ఆధ్యాత్మిక కేంద్రాలు(బాసరా, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, భద్రాచలం) ఎంతో చరిత్ర కలిగిన గుడులు ఉన్నాయని ఇవన్నీ భక్తుల రాకతో ప్రాధాన్యతను సంతరించుకునేవేనన్నారు.

**పుష్కర ఘాట్లు నిర్మాణం.. :** కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే పవిత్రనది గోదావరి అని, ఈ నదిని తెలంగాణ గంగా నదిగానూ పిలుచుకుంటామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కావున రానున్న పుష్కరాలు అంతే స్థాయిలో నిర్వహించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ అన్ని విధాల ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, రహదారుల పరంగా హ్యామ్ మోడల్ రోడ్ల కనెక్టివిటీతో పాటు, అవసరమైన కాంక్రీట్ రోడ్లు, పుష్కర ఘాట్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు ఉండాలి. అవసరమైన పుష్కర ఘాట్లు, ఘాట్లకు వెళ్ళే రహదారులు, మౌలిక సదుపాయాలు పై దృష్టి సారించాలని, ప్రధానంగా వాహనాల రాకపోకలు, ట్రాఫిక్, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అందుకు సంబంధించి అన్ని విభాగాల అధికారులు, పోలీసు యంత్రాగం సమన్వయంతో వచ్చే మీటింగ్ నాటికి ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని దేవాదాయ, రోడ్లు భవనాలు తదితర శాఖలకు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ మరియు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం ● అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన ● యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
● వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష




హైదరాబాద్, మార్చి 10 : వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు.

భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.
భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.
అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు.
2బిహెచ్‌కే కాలనీల్లో కరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి ● ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
● పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు ● స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి
● రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి ● పర్యాటక కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి
● పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, మార్చి 10: తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి తెలంగాణను ఆకర్షణీయమైన టూరిజం గమ్యస్థానంగా తీర్చిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు.
రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేయాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాడాలి. ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై... ఇంకా టెండర్ల దశలో ఉన్న, పనులు ప్రారంభం కాని వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి,


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్, ఎల్.బి.నగర్ సర్కిల్-13, ఎస్ఎల్‌పి జోన్:GHMC
సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.38/EEC-13/LBNR/MMC/2025-26, తేది: 10-03-2026
పని పేరు: మెయింటెనెన్స్ పనుల సంఖ్య 01. అంచనా వ్యయం: రూ. 208545/- బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 11-03-2026 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 12-03-2026 మ॥ 3.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి. కార్తిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్ - 13, MMC సెల్: 9701365519. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-13, MMC
DIPR.RO.No.16718-PP/CL/Advt/1/2025-26 , Dt: 10-03-2026



తెలంగాణ ప్రభుత్వం
మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. 08/EE/ Ghatkesar Circle-06/MMC/Tenders/2025-26, తేది: 10-03-2026 1 పనికి "బ్రూక్‌బాండ్ భావి నుండి ఘట్‌కేసర్ సర్కిల్ నెం.06, ఉప్పల్ జోన్, MMC లోని ఘట్‌కేసర్ వార్డ్-06 వద్ద మార్కెట్ సంప్‌కు HDPE నీటి పైప్‌లైన్ వేయడం. https://tender.telangana.gov.in/login.html వద్ద లాగిన్ అవ్వడం ద్వారా వివరాలను చూడవచ్చు. ఈవెంట్‌ల వివరాలు క్రింద వివరించబడ్డాయి: పనుల సంఖ్య: 1. ఈవెంట్స్ వరుసగా: డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 11-03-2026 మ॥ 3.00 గం॥లకు. డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 23-03-2026 మ॥ 3.00 గం॥లకు. డాక్యుమెంట్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 23-03-2026 మ॥ 3.00 గం॥లకు. డాక్యుమెంట్ ప్రైస్ బిడ్ తెరచు తేది: 23-03-2026 మ॥ 3.30 గం॥లకు. సంబంధిత అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఘట్‌కేసర్ సర్కిల్ -06, MMC హైదరాబాద్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in/login.html వద్ద చూడవచ్చును.
సం/- జిల్లా ఆర్&బి ఆఫీసర్, ఘట్‌కేసర్ సర్కిల్ - 06, MMC
DIPR.RO.No.16782-PP/CL/Advt/1/2025-26 , Dt: 10-03-2026

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## కొత్త నాయకత్వంలో ఇరాన్ భవిష్యత్తు

ఇరాన్ రాజకీయ చరిత్రలో ఒక కొత్త శకం మొదలైంది. దశాబ్దాల పాటు ఆ దేశాన్ని నడిపించిన అలీ ఖమేనీ మరణానంతరం ఆయన కుమారుడు మోజ్తబా ఖమేనీ కొత్త సర్వోన్నత నాయకుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఎంపిక ఇరాన్ విప్లవ చరిత్రలో తొలిసారిగా అధికార మార్పిడి వారసత్వంగా మారడాన్ని సూచిస్తోంది. 56 ఏళ్ల మోజ్తబా ఇప్పటివరకు తెర వెనుక ఉంటూనే సైనిక , రాజకీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన తన తండ్రి అడుగుజాడల్లో నడిచే కఠినమైన సంప్రదాయవాదిగా పేరు తెచ్చుకున్నారు , ముఖ్యంగా ఇరాన్ విప్లవ రక్షక దళంతో ఆయనకు ఉన్న విడదీ-యలేని సంబంధాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. మోజ్తబా ఆధునిక సంస్కరణల వైపు మొగ్గు చూపుతారా లేక పాత పద్ధతులనే అనుసరిస్తారా అన్న చర్చ జరుగుతున్నా , ప్రస్తుత యుద్ధ వాతావరణం మరియు ఇజ్రాయెల్ , అమెరికా దాడుల నేపథ్యంలో ఆయన మరింత కఠినమైన వైఖరినే అవలంబించే అవకాశం ఉంది.అమెరికాతో ఇరాన్ సంబంధాలు మోజ్తబా నాయకత్వంలో మరింత క్లిష్టంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోజ్తబా నియామకాన్ని అంగీకరించబోమని బహిరంగంగా ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు మరియు సైనిక ఒత్తిడి కొనసాగుతున్న తరుణంలో , కొత్త నాయకుడు అమెరికాతో చర్చలకు సిద్ధపడటం కంటే ప్రతిఘటనకే ప్రాధాన్యత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా తన తండ్రితో పాటు భార్య , సంతానాన్ని కూడా యుద్ధంలో కోల్పోయిన మోజ్త బా , అమెరికా పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యక్తిగత నష్టం మరియు రాజకీయ భావజాలం కలిసి అమెరికా-ఇరాన్ సంబంధాలను మునుపెన్నడూ లేని విధంగా ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉంది.

ఈ అంతర్జాతీయ సంక్షోభంలో రష్యా పాత్ర కీలకం కానుంది. రష్యా ఇప్పటికే ఇరాన్‌కు బలమైన మద్దతుదారుగా నిలుస్తూ , అమెరికా ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి ఇరాన్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తోంది. రష్యా ప్రత్యక్షంగా మధ్యవర్తిత్వం వహించడం కంటే , ఇరాన్ కొత్త నాయకత్వానికి సైనిక మరియు దౌత్యపరమైన అండగా నిలవడానికే మొగ్గు చూపుతుంది. మోజ్తబా ఖమేనీ కూడా రష్యా , చైనాలతో సంబంధాలను బలపరుచు కోవడం ద్వారా పశ్చిమ దేశాల ఒత్తిడిని అధిగమించాలని ఆశిస్తున్నారు. రష్యా మద్దతు మోజ్తబాను మరింత శక్తివంతమైన నాయకుడిగా నిలబెట్టవచ్చు , ఇది మధ్యప్రాచ్యంలో రష్యా ప్రభావాన్ని పెంచడానికి దోహదపడుతుంది. మొత్తానికి , ఇరాన్ కొత్త నాయ కత్వం మారుతున్న ప్రపంచ సమీకరణాల్లో ఒక సవాలుగా మారబోతోంది.

అమెరికాతో సంబంధాల విషయంలో మోజ్తబా నాయకత్వం ఎన్నడూ లేనంత ఉద్రిక్తంగా మారబోతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే మోజ్తబా నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ , ఆయనను తమ ఆమోదం లేని నాయకుడిగా అభివర్ణించారు. ఇరాన్ కొత్త నాయకత్వం తమ నిబంధనలకు లొంగకపోతే అది ఎక్కువ కాలం నిలబడదని ట్రంప్ చేసిన హెచ్చరికలు యుద్ధం మరింత ముదిరే సూచనలను ఇస్తున్నాయి. మోజ్తబా కూడా బాధ్యతలు చేపట్టిన వెంటనే అమెరికా స్థావరాలపై దాడులు పెంచడం ద్వారా తన మొండితనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఈ నేపథ్యంలో అమెరికా , ఇరాన్ మధ్య దౌత్యపరమైన చర్చలకు తావు లేకుండా పోయిందని , రాబోయే రోజుల్లో నేరుగా సైనిక ఘర్షణలే ప్రధానం కాబోతున్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్లిష్ట సమయంలో రష్యా పాత్ర ఇరాన్‌కు ఒక ఆశాదీపంలా మారింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇప్పటికే మోజ్తబాకు అభినందనలు తెలియజేస్తూ , ఇరాన్‌కు రష్యా అచంచలమైన మద్దతు ఉంటుందని ప్రకటించారు. అమెరికా వ్యూహాలను అడ్డుకోవడానికి రష్యా ఇరాన్‌కు అత్యంత ఆధునికమైన గూఢచార సమాచారాన్ని మరియు సైనిక సహకారాన్ని అందిస్తోందనే వార్తలు వస్తున్నాయి. రష్యా కేవలం మధ్యవర్తిగా కాకుండా , ఇరాన్ కొత్త నాయకత్వానికి ఒక రక్షణ కవచంలా నిలబడాలని నిశ్చయించుకుంది. మోజ్తబా నాయకత్వంలోని ఇరాన్ , రష్యా సహాయంతో పాశ్చాత్య దేశాల ఆంక్షలను ఎదుర్కోవడానికి మరియు యుద్ధ క్షేత్రంలో నిలబడటానికి సిద్ధమవుతోంది. మొత్తానికి , మోజ్తబా ఖమేనీ నాయకత్వంలో ఇరాన్ ఒక కఠినమైన మార్గంలో ప్రయాణించబోతోంది , ఇది మధ్యప్రాచ్య రాజకీయ చిత్రపటాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉంది.మోజ్తబా తన తండ్రి కంటే పది రెట్లు కఠినమైన వైఖరిని అవలంబిస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ఆయన కేవలం తన తండ్రి వారసుడు మాత్రమే కాదు , యుద్ధ భూమిలో స్వయంగా అనుభవం ఉన్న వ్యక్తి , అంతేకాకుండా ప్రస్తుత దాడులలో తన కుటుంబ సభ్యులను కోల్పోవడం వల్ల ఆయనలో అమెరికా , ఇజ్రాయెల్ పట్ల తీవ్రమైన ప్రతీకారేచ్ఛ రగులుతోంది. మోజ్తబాకు ఇరాన్ విప్లవ రక్షక దళంతో ఉన్న లోతైన సంబంధాలు ఆయనను మరింత శక్తివంతమైన , మొండి నాయకుడిగా నిలబెడుతున్నాయి. దీనివల్ల ఇరాన్ భవిష్యత్తులో మరింత సాంప్రదాయబద్ధంగా , పశ్చిమ దేశాల ప్రభావానికి వ్యతిరేకంగా సాగే అవకాశం ఉంది. అమెరికాతో సంబంధాల విషయంలో శాంతి వచనాలు వినిపించే అవకాశం ఎక్కడా కనిపించడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే మోజ్తబాను ఆమోదయోగ్యం కాని నాయకుడు అని ప్రకటించడమే కాకుండా , తన ఆమోదం లేని ఏ నాయకత్వమూ ఇరాన్‌లో ఎక్కువ కాలం నిలబడదని హెచ్చరించారు. దీనికి ప్రతిస్పందనగా మోజ్తబా నాయకత్వంలోని ఇరాన్ , అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులను ముమ్మరం చేయడం ద్వారా తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టమైన సంకేతాలు పంపింది. అగ్రరాజ్యం తనను గుర్తించకపోవడాన్ని సవాలుగా తీసుకున్న మోజ్తబా , ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతోంది. ఈ సంక్షోభంలో రష్యా కేవలం ఒక మిత్రుడిగానే కాకుండా , ఇరాన్‌కు వెన్నెముకగా నిలుస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మోజ్తబాకు పూర్తి స్థాయి మద్దతును ప్రకటిస్తూ , ఇరాన్ సార్వభౌమాధికారాన్ని కాపాడటంలో రష్యా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అమెరికా యుద్ధ నౌకలు , విమానాల కదలికలకు సంబంధించిన సమాచారాన్ని రష్యా ఇప్పటికే ఇరాన్‌కు అందిస్తోందనే వార్తలు వస్తున్నాయి. రష్యా మధ్యవర్తిత్వం కంటే , ఇరాన్‌ను అమెరికాకు వ్యతిరేకంగా ఒక బలమైన ఆయుధంగా వాడుకోవడానికే మొగ్గు చూపుతోంది. మోజ్తబా ఖమేనీ నాయకత్వంలో ఇరాన్-రష్యా సంబంధాలు ఒక కొత్త శిఖరానికి చేరుకోవడం వల్ల , మధ్యప్రాచ్యంలో అమెరికా ఆధిపత్యం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

మోజ్తబా ఖమేనీ కేవలం ఒక ప్రాంతీయ నాయకుడిగానే కాకుండా , పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని సవాలు చేసే ప్రపంచ స్థాయి ప్రతిఘటన నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. ఆయన హయాంలో హమాస్ , హిజ్బుల్లా , హూతీ వంటి గ్రూపులకు అందుతున్న సైనిక మరియు ఆర్థిక సహాయం మునుపెన్నడూ లేని విధంగా పెరగవచ్చు. ఇది మధ్యప్రాచ్యాన్ని ఒక సుదీర్ఘమైన యుద్ధంలోకి నెట్టడమే కాకుండా , ప్రపంచ దేశాల మధ్య ధృవాల విభజనకు దారితీస్తుంది. ఒకవైపు అమెరికా కూటమి , మరోవైపు రష్యా-చైనా-ఇరాన్ కూటమి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రరూపం దాల్చవచ్చు. మోజ్తబా అనుసరించబోయే ఈ దూకుడు స్వభావం ఇరాన్‌ను ప్రపంచంలో ఒంటరి దేశంగా మారుస్తుందా లేక ఒక కొత్త శక్తిగా నిలబెడుతుందా అన్నది కాలమే నిర్ణయించాలి.

ఇరాన్ సర్వోన్నత నాయకుడిగా మోజ్తబా ఖమేనీ బాధ్యతలు చేపట్టడం అనేది ఒక వ్యక్తిగత వారసత్వ మార్పిడి మాత్రమే కాదు , అది ఆ దేశ భవిష్యత్ గమనాన్ని మార్చే ఒక చారిత్రక పరిణామం. తన తండ్రి మరణం , కుటుంబ సభ్యుల నష్టం వంటి వ్యక్తిగత గాయాలతో బాధ్యతలు చేపట్టిన మోజ్తబా , పాశ్చాత్య దేశాల పట్ల ప్రతీకారేచ్ఛతో ఉన్నారని స్పష్టమవుతోంది. అమెరికా ఆంక్షలు , ఇజ్రాయెల్ దాడుల మధ్య ఆయన నాయకత్వం ఒక పరీక్షా కాలం లాంటిది. రష్యా వంటి మిత్రదేశాల అండతో ఆయన అమెరికాకు సవాలు విసిరినా , అంతిమంగా అది ఇరాన్ ప్రజల జీవన ప్రమాణాలను , ప్రపంచ శాంతిని ఏ మేరకు ప్రభావితం చేస్తుందనేది ఆందోళన కలిగించే అంశం. మోజ్తబా నాయకత్వంలో ఇరాన్ ఒక కఠినమైన , అనిశ్చితమైన మార్గంలో ప్రయాణించబోతోంది , ఇది మధ్యప్రాచ్యంలో ఒక కొత్త తరహా సంఘర్షణకు నాంది కావచ్చు.

# పార్లమెంట్ ..పార్లమెంట్ ... పార్లమెంట్ ....



- వివాదాలకు కేంద్రబిందువుగా మారుతున్న సమావేశాలు
- ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాల్సిన వేదికలలో దూషణభూషణలు
- కీలకమైన అంశాలపై కనిపించని సరైన చర్చలు
- ఎక్కడా జరగని , ముఖ్యమైన చట్టాలను ఎలాంటి లోతైన విశ్లేషణలు
- రసనలు, నినాదాలతో సభ స్తంభించిపోవడం పరిపాటిగా మారుతున్న వైనాలు

తేజస్విని
హైదరాబాద్

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు గుండె లాంటి పార్లమెంట్‌లో ఇటీవలి సమావేశాలు అనేక చర్చలు, వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. సభలో ప్రజా సమస్యలపై జరగాల్సిన ఆరోగ్యకరమైన చర్చల స్థానంలో గందరగోళం, నిరసనలు, వాయిదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. చట్టసభలు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాల్సిన వేదికలు అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో సభ్యుల మధ్య సమన్వయ లోపం, రాజకీయ పంతాల కారణంగా పార్లమెంట్ విలువైన సమయం వృథా అవుతోంది.ప్రధానంగా బడ్జెట్ వంటి అత్యంత కీలకమైన అంశాలపై సరైన చర్చ జరగకపోవడం, ముఖ్యమైన చట్టాలను ఎలాంటి లోతైన విశ్లేషణ లేకుండానే ఆమోదించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకపక్క మహిళా రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందినా దాని అమలు నిలిచిపోవడం, ఓబీసీ కోటా డిమాండ్లు అపరిష్కృతంగా మిగిలిపోవడం సమాజంలో అసంతృప్తికి దారితీస్తున్నాయి. సాధారణ జనాభా గణన చేపట్టడానికి సన్నాహాలు జరుగుతున్నా దేశవ్యాప్త కుల గణన డిమాండ్‌ను పక్కనపెట్టడం సామాజిక న్యాయానికి ఆటంకంగా మారింది.

**సభా సమయం దుర్వినియోగం :**

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే నిరసనలు, నినాదాలతో సభ స్తంభించిపోవడం పరిపాటిగా మారింది. అధికార, ప్రతిపక్షాల మధ్య సమన్వయ లోపం వల్ల విలువైన సమయం వృథా అవుతోంది. ఒక్కో నిమిషం పార్లమెంట్ నిర్వహణకు లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చవుతున్నా, ఆశించిన స్థాయిలో ఉత్పాదకత ఉండటం లేదు. సభలో గందరగోళం నెలకొన్నప్పుడు స్పీకర్ లేదా చైర్మన్ సభను వాయిదా వేయడం వల్ల చర్చలు జరగాల్సిన అంశాలు పక్కకు వెళ్తున్నాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సభను అడ్డుకోవడం వల్ల సామాన్య ప్రజల సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సడలిస్తోంది.సభ సజావుగా సాగేందుకు నో వర్క్ నో పే (పని లేకపోతే వేతనం లేదు) వంటి కఠిన నిబంధనలు తీసుకురావాలి. సభా సమయాన్ని వృథా చేసే సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలకు తమ ఆందోళనలు వ్యక్తం చేయడానికి వారంలో ఒక రోజును ప్రత్యేకంగా కేటాయించడం ద్వారా మిగిలిన రోజుల్లో చర్చలు నిరంతరాయంగా జరిగేలా చూడవచ్చు.

**చర్చల్లో లోపాలు, గిలెటిన్ విధానం:**

దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే వార్షిక బడ్జెట్‌పై లోతైన చర్చ జరగకపోవడం పెద్ద లోపం. అనేక ప్రభుత్వ శాఖల నిధుల కేటాయింపులపై కనీసం చ గిలెటిన్ పద్ధతిలో (చర్చ లేకుండా ఓటింగ్‌కు వెళ్లడం) ఆమోదించడం ఆందోళనకరం. దీనివల్ల ప్రజల సొమ్ము ఏ విధంగా ఖర్చు అవుతుందో తెలుసుకునే అవకాశం ప్రజలకు, ప్రతినిధులకు ఉండటం లేదు.ఆర్థిక బిల్లులపై చర్చ కేవలం అంకెల గారడీగా మారిపోతోంది తప్ప, క్షేత్రస్థాయిలో ఆ నిధులు ప్రజలకు ఎలా ఉపయోగపడతాయనే విశ్లేషణ జరగడం లేదు. ప్రతిపక్షాలు కూడా బడ్జెట్‌లోని లోపాలను ఎత్తిచూపడం కంటే రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇది దేశ ఆర్థిక పారదర్శకతను దెబ్బతీస్తోంది.బడ్జెట్ కేటాయింపులపై ప్రతి శాఖ వారీగా చర్చించడానికి కనీసం ఇరవై నుండి ముప్పై రోజుల సమయాన్ని చట్టబద్ధం చేయాలి. గిలెటిన్ విధానాన్ని అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే వాడాలి. నిధుల వినియోగంపై పార్లమెంటరీ కమిటీలు నిరంతరం పర్యవేక్షించేలా అధికారాలను పెంచాలి.

**నామమాత్ర పార్లమెంటరీ కమిటీల పాత్ర :**

గతంలో ప్రతి ముఖ్యమైన బిల్లును లోతైన పరిశీలన కోసం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు పంపేవారు. కానీ ఇటీవల కాలంలో అత్యంత కీలకమైన చట్టాల ను కూడా కమిటీల పరిశీలన లేకుండానే హడావుడిగా ఆమోదిస్తున్నారు. దీనివల్ల చట్టాల్లోని సాంకేతిక లోపాలు, భవిష్యత్తులో తలెత్తే [illegible] కమిటీల నివేదికలు కేవలం [illegible] కమిటీకి పంపేలా నిబంధనలను సవరించాలి. కమిటీల సమావేశాల్లో వివిధ రంగాల నిపుణుల అభిప్రాయాలను సేకరించాలి. కమిటీ ఇచ్చే సూచనలను ప్రభుత్వం ఎందుకు తిరస్కరిస్తుందో సభలో వివరణ ఇచ్చేలా జవాబుదారీతనాన్ని పెంచాలి.

**మహిళా రిజర్వేషన్ బిల్లు జాప్యం:**

చట్టసభల్లో మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం ఆమోదం పొందినా, దాని అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయనే షరతు వల్ల మహిళలకు అందాల్సిన సామాజిక న్యాయం ఆలస్యమవుతోంది. ఇది మహిళా సాధికారతకు ఆటంకంగా మారింది.

రాజకీయ పార్టీలు టిక్కెట్ల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. చట్టం చేసినా అమలు చేయకపోవడం వల్ల అది కేవలం ఒక కాగితానికే పరిమితం అవుతోంది. సామాజిక మార్పు కోసం చేసిన ఈ చట్టాన్ని రాజకీయ కారణాలతో కాలయాపన చేయడం సరికాదు.జనాభా లెక్కలు, పునర్విభజనతో సంబంధం లేకుండా రాబోయే ఎన్నికల నుండే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి. ఒకవేళ సాంకేతిక ఇబ్బందులు ఉంటే, మధ్యంతర మార్గంగా పార్టీలే స్వచ్ఛందంగా మహిళలకు నిర్ణీత శాతం సీట్లు కేటాయించేలా చట్టం చేయాలి. మహిళా ప్రతినిధులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలి.

**ఓబీసీ బిల్లు :**

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించే అంశం దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉంది. మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీ మహిళలకు ప్రత్యేక ఉప కోటా ఉండాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం లేదు. దీనివల్ల వెనుకబడిన వర్గాల్లో అసంతృప్తి పెరుగుతోంది. కేవలం ఉద్యోగ, విద్యా రంగాల్లోనే కాకుండా చట్టాల తయారీలో కూడా ఓబీసీల భాగస్వామ్యం అవసరం. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఆర్థికంగా బలంగా ఉన్నవారు మాత్రమే ఎన్నికల్లో గెలవగలుగుతున్నారు, దీనివల్ల సామాన్య ఓబీసీ వర్గాలకు అవకాశం దక్కడం లేదు.మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు తగిన వాటా కల్పిస్తూ సవరణ చేయాలి. రాజకీయాల్లో ఓబీసీల వాటాను పెంచేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి, వారి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలి. సామాజిక న్యాయం అంటే అందరికీ సమాన అవకాశాలు కల్పించడమేనని గుర్తించాలి.

**కుల గణన - పారదర్శక సమాచారం**

దేశంలో జనాభా గణన ప్రతి పదేళ్లకు జరుగుతుంది, కానీ కులాల వారీగా లెక్కలు సేకరించడం లేదు. ఏ కులం వారు సామాజికంగా, ఆర్థికంగా ఏ స్థితిలో ఉన్నారో తెలియకపోతే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యం కాదు. శాస్త్రీయమైన సమాచారం లేకపోవడం వల్ల రిజర్వేషన్ల కల్పనలో కూడా న్యాయపరమైన చిక్కులు వస్తున్నాయి.కుల గణన వల్ల సమాజంలో చీలికలు వస్తాయనే వాదన సరికాదు. వాస్తవానికి ఎవరు వెనుకబడి ఉన్నారో తెలిస్తేనే వారికి తగిన సహాయం అందించవచ్చు. ప్రస్తుత పథకాలు నిజమైన అవసరార్థులకు చేరుతున్నాయో లేదో తెలుసుకోవడానికి ఈ డేటా ఎంతో అవసరం. రాబోయే జనాభా గణనలోనే కుల గణనను ఒక భాగంగా చేర్చాలి. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతూనే, కేవలం పాలసీల రూపకల్పన కోసం వినియోగించాలి. కులాల వారీగా ఆర్థిక స్థితిగతులను విశ్లేషించి, అత్యంత వెనుకబడిన వారికి ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించాలి

**ప్రిసైడింగ్ అధికారుల తటస్థత:**

లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ చైర్మన్ పాత్ర సభను తటస్థంగా నడపడం. కానీ కొన్నిసార్లు వారు తాము వచ్చిన రాజకీయ పార్టీల పట్ల మొగ్గు చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద సభ్యులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడం దీనికి ఒక ఉదాహరణ. సభాపతి నిర్ణయాలు ఏకపక్షంగా ఉన్నాయని ప్రతిపక్షాలు భావించినప్పుడు సభలో ఘర్షణ వాతావరణం ఏర్పడుతోంది. సభాపతి పదవి అనేది రాజ్యాంగ బద్ధమైనది, రాజకీయాలకు అతీతమైనది అనే గౌరవాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.స్పీకర్ పదవిని చేపట్టిన వ్యక్తి వెంటనే తన రాజకీయ పార్టీకి రాజీనామా [illegible] దెబ్బతీవర్ణించాలి. పార్లమెంట్ సమావేశాలకు ప్రజాప్రతినిధులు గైర్హాజరు [illegible] కూడా సభలో సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ప్రజల సమస్యలను సభలో వినిపించాల్సిన బాధ్యతను మర్చిపోయి వ్యక్తిగత, రాజకీయ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రజాప్రతినిధులు సభలో తమ నియోజకవర్గ సమస్యలను ఎంతవరకు ప్రస్తావిస్తున్నారో ప్రజలకు తెలియడం లేదు. ప్రశ్నోత్తరాల సమయంలో అడిగే ప్రశ్నలు కూడా కొన్నిసార్లు నామమాత్రంగానే ఉంటున్నాయి. ఇది ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని దెబ్బతీస్తోంది.ప్రతి సభ్యుని హాజరు శాతాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కనీస హాజరు లేని సభ్యులపై జరిమానాలు లేదా ఇతర క్రమశిక్షణ చర్యలు ఉండాలి. ప్రతి సభ్యుడు ఏడాదికి ఎన్ని గంటలు సభలో మాట్లాడారు, ఎన్ని ప్రశ్నలు అడిగారు అనే నివేదికను ప్రజల ముందుకు ఉంచాలి.ప్రస్తుతం చట్టాలను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే వరకు వాటి వివరాలు సామాన్య ప్రజలకు తెలియడం లేదు. చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత దానివల్ల కలిగే ఇబ్బంది లపై ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు (ఉదాహరణకు రైతు చట్టాలు). ముందుగా ప్రజల అభిప్రాయాలను తీసుకోకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో చట్టాల అమలు కష్టమవుతోంది. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడమే కాదు, చట్టాల తయారీలో కూడా భాగస్వామ్యం ఉండాలి. నిపుణులు, సామాన్య ప్రజల నుండి సలహాలు స్వీకరించే వ్యవస్థ మన దేశంలో ఇంకా బలపడలేదు.ప్రతి బిల్లు ముసాయిదాను కనీసం అరవై రోజుల పాటు ప్రజల ముందు ఉంచాలి (పబ్లిక్ డొమైన్). వెబ్‌సైట్ల ద్వారా ప్రజలు తమ సూచనలను పంపేలా సులభతరమైన వ్యవస్థను రూపొందించాలి. ఆ సూచనలలో ముఖ్యమైన వాటిని పార్లమెంట్‌లో చర్చించాలి. దీనివల్ల ప్రజలకు చట్టాలపై అవగాహన పెరుగుతుంది మరియు వ్యతిరేకత తగ్గుతుంది. పార్లమెంట్‌లో చర్చను నివారించడానికి ప్రభుత్వం తరచుగా ఆర్డినెన్స్‌లను (అత్యవసర ఉత్తర్వులు) జారీ చేస్తోంది. ఇది రాజ్యాంగం కల్పించిన అత్యవసర అధికారాన్ని దుర్వినియోగం చేయడమే. అత్యవసరం కాకపోయినా చర్చను తప్పించుకోవడానికి ఈ మార్గాన్ని ఎంచుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.అలాగే రాష్ట్రాల అధికారాల్లో జోక్యం చేసుకునేలా కేంద్రం చట్టాలు చేయడం వల్ల ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతింటోంది. పార్లమెంట్ చర్చలు కేవలం అంకెలు, రాజకీయాలకే పరిమితం కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడేలా ఉండాలి.ఆర్డినెన్స్‌లను కేవలం జాతీయ అత్యవసర స్థితిలో మాత్రమే జారీ చేయాలి. ఒకసారి ఆర్డినెన్స్ జారీ చేస్తే, తదుపరి సభ సమావేశమైన వారం రోజుల్లోనే దానిపై చర్చించి చట్టం చేయాలి లేదా రద్దు చేయాలి. సమాఖ్య వ్యవస్థను గౌరవిస్తూ, రాష్ట్రాల జాబితాలోని అంశాలపై చట్టాలు చేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో పార్లమెంట్ కార్యకలాపాలు కూడా ఆధునీకరించ బడాలి. కాగిత రహిత సభ (ఈ-పార్లమెంట్) దిశగా అడుగులు పడుతున్నా, పూర్తిస్థాయిలో సాంకేతికతను వినియోగించుకోవడంలో ఇంకా వెనుకబడే ఉన్నాం. సభలో జరిగే ఓటింగ్ ప్రక్రియ నుండి, సభ్యులకు సమాచారా న్ని చేరవేయడం వరకు అంతా వేగవంతం కావాలి.అదే సమయంలో పార్లమెంట్ డేటా భద్రత కూడా ముఖ్యం. కీలకమైన చర్చలు, డేటా హ్యాకింగ్‌కు గురికాకుండా చూడాలి. సాంకేతిక పరిజ్ఞానం పెరిగితే చర్చలకు సమయం ఆదా అవుతుంది, పారదర్శకత పెరుగుతుంది. ప్రతి సభ్యునికి ప్రత్యేక డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేసి, అందులో బిల్లుల వివరాలు, ప్రశ్నలు, సమాధానాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలి. సభా కార్యకలాపాలను ప్రజలు ప్రత్యక్షంగా చూసేలా మరియు తమ అభిప్రాయాలను నమోదు చేసేలా సాంకేతిక వేదికలను బలోపేతం చేయాలి. సైబర్ భద్రతపై సభ్యులకు కనీస అవగాహన కల్పించాలి.

భారత పార్లమెంట్ కేవలం ఒక భవనం కాదు, అది కోట్ల మంది భారతీయుల ఆశల నిలయం. ప్రజాస్వామ్య విలువలు కాపాడబడాలన్నా, దేశం అభివృద్ధి పథంలో పయనించాలన్నా పార్లమెంట్ పనితీరు అత్యంత కీలకం. చర్చలు లేకుండా చట్టాలు చేయడం, నిరసనల పేరుతో సమయాన్ని వృథా చేయడం, సామాజిక న్యాయం అందించే కుల గణన లేదా మహిళా రిజర్వేషన్ వంటి అంశాలను వాయిదా వేయడం వంటివి ప్రజాస్వామ్యానికి శుభసూచకం కాదు. చట్టసభల్లో హుందాతనం పెరగాలి. ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను రాజకీయాల కంటే ఎక్కువగా భావించాలి. బడ్జెట్ చర్చలు, పార్లమెంటరీ కమిటీల పరిశీలన, పారదర్శకమైన జనాభా లెక్కలు వంటి సంస్కరణలు [illegible] ప్రాంతీయ ఘర్షణ నుండి పెద్ద

# పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాలు- ప్రభావాలు



- సైనిక స్థావరాలు, ఆయుధ నిల్వ కేంద్రాలు, చమురు నిల్వ కేంద్రాలే లక్ష్యం
- ఇరుదేశాలలో సైనిక నష్టం, ఆర్థిక నష్టం, మానవ ప్రాణనష్టం బోలెడు
- ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థ తో క్షిపణులను గాల్లోనే అడ్డుకుంటున్న ఇజ్రెయిల్
- అయినా టెల్ అవివ్, హైఫా తదితర నగరాలపై సాగుతున్న ఇరాన్ దాడులు

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

సమాధానం ఇవ్వాలంటే సైనిక నష్టం, ఆర్థిక నష్టం, మానవ ప్రాణనష్టం, వ్యూహాత్మక ప్రభావం అనే నాలుగు కోణాల్లో పరిశీలించాల్సి ఉంటుంది.మొదట మానవ ప్రాణనష్టం పరంగా చూస్తే, అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం ఈ ఘర్షణలో అత్యధిక మానవ నష్టం ఇరాన్ వైపే జరిగింది. అమెరి కా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్ల ఇరాన్‌లోని కొన్ని సైనిక స్థావరాలు, ఆయుధ నిల్వ కేంద్రాలు, చమురు నిల్వ కేంద్రాలు లక్ష్యంగా మారాయి. కొన్ని విశ్లేషణల ప్రకారం ఇరాన్‌లో సైనికులు మరియు పౌరులు కలిపి వందల నుం డి వెయ్యికి పైగా మరణాలు జరిగి ఉండవచ్చని అంచనాలు ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్‌లో కూడా క్షిపణి దాడుల వల్ల పౌరులు మరణించినప్పటికీ సంఖ్య పరంగా అది తక్కువగా ఉందని అనేక అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది ఎందుకు జరిగిందంటే ప్రధాన కారణం ఇజ్రాయెల్ యొక్క రక్షణ వ్యవస్థ. ఇజ్రాయెల్ దగ్గర ఉన్న ప్రసిద్ధ రక్షణ వ్యవస్థ ఐరన్ డోమ్ అనేది క్షిపణులను గాల్లోనే అడ్డుకుంటుంది. ఇరాన్ నుండి ప్రయోగించిన అనేక బ్యాలిస్టిక్ చాలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించే దేశం. డ్రోన్లు, సైబర్ యుద్ధం, గూఢచారి వ్యవస్థలతో కూడిన సమగ్ర యుద్ధ వ్యూహాన్ని అది ఉపయోగిస్తుంది. ఈ కారణంగా ఇరాన్‌లోని కొన్ని కీలక సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా క్షిపణి నిల్వ కేంద్రాలు, రాడార్ వ్యవస్థలు, ఆయుధ తయారీ కేంద్రాలు లక్ష్యంగా మారాయి. మరోవైపు ఇరాన్ కూడా ప్రతీకారంగా భారీ క్షిపణి దాడులు చేసింది. అయితే ఇజ్రాయెల్ సైనిక మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నట్లు ఆధారాలు తక్కువగా ఉన్నాయి.

**ఆర్థిక నష్టం గురించి చూస్తే:** ఇరాన్ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. ఇరాన్ ఇప్పటికే అంతర్జాతీయ ఆంక్షలతో బాధపడుతున్న దేశం. అమెరికా మరియు పాశ్చాత్య దేశాల ఆర్థిక ఆంక్షలు కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ చాలా కాలంగా ఒత్తిడిలో ఉంది. యుద్ధం వల్ల చమురు నిల్వ కేంద్రాలు, పరిశ్రమలు దెబ్బతింటే ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది. మరోవైపు ఇజ్రాయెల్ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ యుద్ధ పరిస్థితుల వల్ల పెట్టుబడులు తగ్గడం, పర్యాటకం నిలిచిపోవడం వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయి.

**వ్యూహాత్మక నష్టం అనే కోణంలో చూస్తే:** రెండు దేశాలకు కూడా ప్రమాదంలో ఉన్నాయి. ఇరాన్ ప్రధానంగా మధ్యప్రాచ్యంలో తన ప్రభావాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ఈ యుద్ధం దీర్ఘకాలంగా కొనసాగితే ఇరాన్ మద్దతు గల మిలీషియా బలగాలు లెబనాన్, సిరియా, ఇరాక్ ప్రాంతాల్లో మరింత చురుకుగా మారే అవకాశం ఉంది. అదే సమయంలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.

**మానసిక మరియు సామాజిక ప్రభావం:**యుద్ధంలో ఈ ఎత్తుగడ కూడా పెద్ద అంశమే. ఇజ్రాయెల్ నగరాల్లో ప్రజలు నిరంతరం బంకర్లలోకి వెళ్లాల్సి వస్తోంది. పిల్లలు, వృద్ధులు భయంతో జీవిస్తున్నారు. మరోవైపు ఇరాన్‌లో కూడా వైమానిక దాడుల భయం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. యుద్ధం అంటే కేవలం సైనికుల మధ్య పోరు కాదు; సాధారణ ప్రజల జీవితాలపై పడే భారమూ చాలా ఎక్కువ.అన్ని అంశాలను కలిపి స్థూలంగా పరిశీలిస్తే ప్రస్తుతం ఈ యుద్ధంలో తక్షణ మానవ నష్టం మరియు మౌలిక వసతుల నష్టం పరంగా ఇరాన్ వైపు ఎక్కువ ప్రభావం కనిపిస్తోంది. అయితే భద్రతా ఒత్తిడి మరియు నిరంతర క్షిపణి భయం పరంగా ఇజ్రాయెల్ కూడా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది.

దీర్ఘకాలంగా యుద్ధం కొనసాగితే రెండు దేశాలకూ భారీ ఆర్థిక, సామాజిక నష్టం తప్పదు. అందుకే అనేక అంతర్జాతీయ విశ్లేషకులు ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతున్నారు: యుద్ధంలో నిజంగా గెలిచేవారు ఎవరూ ఉండరు. చివరికి ఓడిపోయేది సాధారణ ప్రజలే. మధ్యప్రాచ్యంలో ఇప్పటికే ఎన్నో యుద్ధాలు జరిగినప్పటికీ శాంతి **స్థిరపడకపోవడానికి ఇదే కారణం.** చివరిగా... ఈ ఘర్షణలో తక్షణంగా ఎక్కువ నష్టం ఇరాన్‌కు జరిగినట్లు కనిపిస్తున్నప్పటికీ, యుద్ధం కొనసాగితే ఇరాన్-ఇజ్రాయెల్ రెండూ భారీ ధర చెల్లించాల్సిందే. మధ్యప్రాచ్యంలో శాంతి సాధించకపోతే ఈ ప్రాంతం మరింత పెద్ద యుద్ధ వేదికగా మారే ప్రమాదం ఉంది.

# చరిత్ర ఎప్పుడూ పోరాడే వాళ్ల పక్షమే!

అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖుమేనీ వీరమరణం పొందారు. అయితే ఘర్షణలు తీవ్రమైన సమయంలోనే ఇరాన్‌ను విడిచిపెట్టి రష్యాకు రావాలని అక్కడి పాలకులు ఆహ్వానించినా.. ఆయన తిరస్కరించినట్టు కొన్ని నివేదికలు చెప్తున్నాయి. బంకర్ లో తలదాచుకోవాలని చెప్పినా.. ససేమీరా అన్నట్లు వార్తలు వస్తున్నాయి. రణక్షేత్రాన్ని విడిచి పారిపోయేది లేదని, తలవంచేది లేదని ఆయన తెగేసి చెప్పినట్లు సన్నిహితులు చెప్తున్నారు. అయితే ఈ పరిణామం మరోసారి ఒక చారిత్ర సత్యాన్ని ప్రపంచానికి గుర్తు చేస్తున్నది. 'జీ హుజూర్' అని బానిసలా బతకడం కంటే.. నమ్ముకున్న సిద్ధాంతం కోసం, దేశం కోసం పోరాడి వీరమరణం పొందిన వారినే చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.

**విజయం కాదు ముఖ్యం.. ధిక్కారమే ఆదర్శం :** చరిత్ర ఎప్పుడూ సింహాసనాల మీద కూర్చున్న వాళ్లను గుర్తుంచుకోలేదు. ఆ సింహాసనాలను ఎదిరించి ప్రాణాలు త్యాగం చేసిన వాళ్లనే ఆరాధించింది. ఇందుకు ఇస్లాం హిస్టరీలో కర్బలా మైదానమే ఒక పెద్ద ఉదాహరణ. ఆనాడు వేలాది మంది యజీద్ సైన్యం ముందు హజ్రత్ హుస్సేన్ తన చిన్నపాటి అనుచరగణంతో కలిసి పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆ క్షణంలో అది ప్రత్యర్థి విజయంగా కనిపించి ఉండొచ్చు. కానీ శతాబ్దాలు గడిచినా ప్రపంచం నేటికీ కన్నీటితో స్మరించుకుంటున్నది, ధర్మానికి ఆదర్శంగా తీసుకుంటున్నది హజ్రత్ హుస్సేన్ త్యాగాన్నే. అధికార మదంతో అణచివేయాలని చూసే వారి ముందు మోకరిల్లడం కంటే ధర్మం కోసం, న్యాయం కోసం ప్రాణాలివ్వడమే నిజమైన గెలుపు అని ఆ ఘట్టం నిరూపించింది.

**సామ్రాజ్యవాదంపై సమరం :** ఆధునిక ప్రపంచంలోనూ అగ్రరాజ్యాల ఆధిపత్యాన్ని ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన నాయకులు అనేకం ఉన్నారు. అమెరికా ఆధిపత్యాన్ని ఎదిరించి చమురు దిగ్బంధనంతో పాశ్చాత్యదేశాలను గడగడలాడించిన సౌదీ పాలకుడు షా ఫైజల్ సైతం తన ధిక్కార స్వరానికే ప్రాణాలను మూల్యంగా చెల్లించుకున్నారు. సామ్రాజ్యవాదుల కుట్రలకు బలైనా.. ఆయన పోరాట స్ఫూర్తి అరబ్ ప్రపంచంలో నేటికీ ఒక చెరగని ఆదర్శంగా నిలిచిపోయింది. ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ అమెరికా దళాలలో ఆఖరి వరకు పోరాడి, శత్రువు చేతికి చిక్కి ఉరికంబం ఎక్కారు. లిబియా నేత గడాఫీ సైతం పశ్చిమ దేశాల దాడులను ఎదిరించి, దారుణ హత్యకు గురయ్యారు. వారి రాజకీయ విధానాల్లో తప్పొప్పులు ఎలా ఉన్నా.. అగ్రరాజ్యాల ముందు మోకరిల్లడానికి బదులు వారు పోరాట మార్గాన్నే ఎంచుకున్నారు. వారి ధిక్కార స్వరాన్ని వారి మద్దతుదారులు ఎప్పటికీ మరిచిపోలేరు. క్యూబా విప్లవవీరుడు చేగువేరా సైతం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తుదిశ్వాస వరకు పోరాడి.. బొలీవియా అడవుల్లో నెత్తుటి నేలపై ఒరిగారు. ఈనాటికీ ప్రపంచవ్యాప్తంగా యువత యువత గుండెలపై ఆయన బొమ్మే స్ఫూర్తిగా నిలవడానికి కారణం ఆ పోరాట పటిమే.

**భారత గడ్డపై ఇలా..**మన దేశ చరిత్రలోనూ ఇలాంటి పోరాటయోధులకు కొదవలేదు. గొర్రెల్లా వందేళ్లు బతకడం కన్నా.. సింహంలా ఒక్క రోజు బతకడం మేలు అని చాటిచెప్పిన మైసూర్ పులి టిప్పు సుల్తాన్.. బ్రిటిష్ సైన్యంతో యుద్ధభూమిలో పోరాడుతూ ప్రాణాలు వదిలారు. దేశ స్వాతంత్ర్యం, ప్రజల స్వేచ్ఛ కోసం భగత్ సింగ్ కేవలం ఇరవై మూడేళ్ల వయసులోనే ఉరికంబం ఎక్కారు. మన్యం వీరు అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటీష్ తుపాకులకు ఎదురొడ్డి ప్రాణాలు వదిలారు. సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు విదేశీగడ్డపై సైన్యాన్ని సమీకరించి, పోరాడి అదృశ్యమయ్యారు. వీరంతా తమ ప్రాణాలను పణంగా పెట్టారు కాబట్టే నేటికీ మన గుండెల్లో చిరంజీవులుగా నిలిచిపోయారు. విజయం సాధించినట్టు కనిపించిన వారంతా చరిత్రపుటల్లో నిలిచిపోరు. కానీ ఒక ఆదర్శం కోసం, తమ దేశ ప్రజల కోసం, స్వాతంత్ర్యం కోసం, బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం ఆఖరి రక్తపు బొట్టు వరకు పోరాడిన వారు మాత్రం మరణం లేని మహనీయులవుతారు. పోరాటంలో ఓటమి ఎదురైనా.. ప్రాణాలు కోల్పోయినా సరే.. రాబోయే తరాలకు వారు ఒక చెరగని స్ఫూర్తిగా మిగిలిపోతారు. ప్రాణభయంతో ఆధిపత్యశక్తులకు 'జీ హుజూర్' అన్న వారు కాలగర్భంలో కలిసిపోతారు.

- మహమ్మద్ ఆరిఫ్, 7013147990

# బిజినెస్

## చమురు ధరలు తగ్గడంతో ఉత్సాహంలో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ భారీ లాభం

దేశీయ స్టాక్ మార్కెట్లు రెండు రోజుల వరుస నష్టాల తరువాత మళ్లీ లాభాల బాట పట్టాయి. డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో జరుగుతున్న ఉద్రిక్తతలకు త్వరలో ముగింపు వచ్చే అవకాశముందని చెప్పడం మదుపర్లకు ఊరటనిచ్చింది. అలాగే చమురు సరఫరాకు అంతరాయం కలగకుండా ఆంక్షలను సడలిస్తామని ఆయన పేర్కొనడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లలో కూడా కొనుగోళ్లు పెరిగాయి. గతంలో 100 డాలర్లకు పైగా ట్రేడైన ముడి చమురు ధరలు తగ్గి 90 డాలర్ల దిగువకు చేరుకోవడం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా మారింది.




ముంబయి మార్కెట్లో బిఎస్ఇ సెన్సెక్స్ ఉదయం 78,375.73 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. రోజంతా మార్కెట్ సానుకూల ధోరణిలోనే కొనసాగింది. ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్ల వరకు పెరిగి 78,526.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 639.82 పాయింట్ల లాభంతో 78,205.98 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 233.55 పాయింట్లు పెరిగి 24,261.60 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 91.83 వద్ద కొనసాగుతోంది.

సెన్సెక్స్‌లోని కంపెనీలలో మహీంద్రా ఓ మహీంద్రా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంక్ మరియు ఆసియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతి ఎయిర్‌టెల్ మరియు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 91.36 డాలర్ల వద్ద ఉండగా, బంగారం ఔన్సు ధర 5,176.72 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యాక్సిస్ బ్యాంక్ నివేదికలో మహిళల ఉద్యోగ ప్రాధాన్యం




యాక్సిస్ బ్యాంక్ విడుదల చేసిన "మిస్సింగ్ హాఫ్: ఉమెన్ అండ్ ఇండియాస్ గ్రోత్ ఛాలెంజ్" అనే అధ్యయనం ప్రకారం భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మహిళల ఉద్యోగాలలో పాల్గొనడం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం మహిళల ఉద్యోగ భాగస్వామ్యం తక్కువగా ఉండటంతో పాటు చాలా మంది మహిళలు వ్యవసాయం లేదా అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారు. భద్రత, ప్రయాణ సౌకర్యాల లోపం, కుటుంబ బాధ్యతలు మరియు పిల్లల సంరక్షణ వంటి కారణాలు మహిళల ఉద్యోగ ప్రవేశానికి ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయని నివేదిక తెలిపింది. మహిళలకు అనుకూలమైన ఉద్యోగాలు, సౌకర్యవంతమైన పనివేళలు, పిల్లల సంరక్షణ సదు-పాయాలు మరియు భద్రతా వాతావరణం కల్పిస్తే దేశ ఆర్థిక వృద్ధి వేగంగా పెరుగుతుందని ఈ అధ్యయనం సూచించింది.

## బీవైఎస్‌టి-ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్యంతో యువ పారిశ్రామికోత్సాహం




భారతీయ యువ శక్తి ట్రస్ట్ బీవైఎస్‌టి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి యువతలో వ్యాపారోత్సాహాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. సిస్కో ఇండియా సామాజిక బాధ్యత మద్దతుతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా విశాఖపట్నం, విజయవాడ, అమరావతి, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో ఐదు వేల యువ వ్యాపార ఆలోచనలను గుర్తించి ప్రోత్సహించనున్నారు. ఎంపికైన యువతకు శిక్షణ, మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం మరియు వ్యాపారం ప్రారంభించేందుకు అవసరమైన సహకారం అందించబడుతుంది. తద్వారా మూడు సంవత్సరాల్లో పదిహేను వేల మార్గదర్శకుల నెట్‌వర్క్ నిర్మించడం, రెండు వేల మందికి పైగా యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది.

## మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ భద్రతపై ఫినోమ్ అవగాహన కార్యక్రమం




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఫినోమ్ సంస్థ హైదరాబాద్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. గ్లోబల్ థీమ్ "లాభం కోసం ఇవ్వండి" ను అనుసరిస్తూ మహిళల డిజిటల్ భద్రత, సైబర్ అప్రమత్తత మరియు కార్యాలయాల్లో సమగ్ర నాయకత్వం అవసరాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రాముఖ్యతగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిఖా గోయెల్ హాజరయ్యాగా, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మలా దేవి కూడా పాల్గొన్నారు. మహిళల సంక్షేమం, భద్రత మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ఉద్యోగులతో జరిగిన ఇంటరాక్టివ్ ఫైర్‌సైడ్ చాట్‌లో శిఖా గోయెల్ డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా వ్యవహరించడం ఎంత ముఖ్యమో వివరించారు. సురక్షితమైన ఆన్‌లైన్ అలవాట్లు పాటించడం, వ్యక్తిగత సమాచారాన్ని పరిరక్షించడం, సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలపై ఆమె పలు సూచనలు ఇచ్చారు. అలాగే కార్యాలయాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో పురుషులు మిత్రులుగా వ్యవహరించడం అవసరమని ఆమె తెలిపారు. డిజిటల్ ఫుట్‌ప్రింట్‌పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సైబర్ ముప్పులను తగ్గించుకోవచ్చని కూడా ఆమె సూచించారు.

ఈ కార్యక్రమం సాయి సేవా సంఘ్ కు చెందిన బాలికల మల్లఖంబ్ ప్రదర్శనతో ప్రారంభమైంది. శక్తి, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిన ఈ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం "ఫినామినల్ ఫిమేల్స్" అవార్డులను శిఖా గోయెల్ ప్రదానం చేయగా, మహిళల బ్యాడ్మింటన్ పోటీ విజేతలను నిర్మలా దేవి సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ అవగాహన, సంభాషణలు మరియు సమగ్ర చర్యల ద్వారా మహిళలు భద్రంగా మరియు ఆత్మవిశ్వాసంతో ఎదగగల కార్యాలయ వాతావరణాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## బుడాపెస్ట్ సాంకేతిక విశ్వవిద్యాలయం భారత విద్యార్థులపై దృష్టి



బుడాపెస్ట్ సాంకేతిక మరియు ఆర్థిక విశ్వవిద్యాలయం భారత విద్యార్థులకు ఇంజినీరింగ్ మరియు సాంకేతిక విద్యావకాశాలను విస్తరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించింది. రెండు వందల నలభై సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ యూరోపియన్ విశ్వవిద్యాలయం సివిల్, కంప్యూటర్, విద్యుత్, యాంత్రిక మరియు రసాయన ఇంజినీరింగ్ వంటి విభాగాల్లో ఆంగ్ల మాధ్యమంలో డిగ్రీలు అందిస్తోంది. తక్కువ ఖర్చుతో ఉన్న ఉన్నత విద్య, భద్రమైన విద్యార్థి వాతావరణం మరియు అంతర్జాతీయ అనుభవం కారణంగా బుడాపెస్ట్ నగరం విదేశీ విద్యార్థులకు ఆకర్షణీయ కేంద్రంగా మారుతోంది. భారత విద్యార్థులకు యూరోపియన్ స్థాయి విద్యను అందించేందుకు విద్యా సలహాదారులు మరియు భాగస్వామ్య సంస్థలతో కలిసి సహకారాన్ని పెంచాలని విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకుంది.

## కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ నిర్వహించిన లైన్మెన్ దినోత్సవం



న్యూఢిల్లీలో కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆరో లైన్మెన్ దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను నిరంతరంగా కొనసాగించేందుకు కష్టపడుతున్న లైన్మెన్ల సేవలను గౌరవించారు. వివిధ విద్యుత్ ఉత్పత్తి, ప్రసరణ మరియు పంపిణీ సంస్థల నుండి వచ్చిన సుమారు రెండువందల యాభై మంది లైన్మెన్లు మరియు పర్యవేక్షకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భద్రతా ప్రమాణాల ప్రాముఖ్యత, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం మరియు కార్మికుల రక్షణపై చర్చించారు. అలాగే అత్యుత్తమంగా పనిచేసిన సంస్థలు మరియు లైన్మెన్లకు పురస్కారాలు ప్రదానం చేసి, భద్రతా పుస్తికా విడుదల చేసి, విద్యుత్ రంగంలోని ముందువరుస కార్మికుల సేవలను ప్రశంసించారు.

## మహిళల కలలకు ఉపాధి దారి చూపిన 'డేర్ టు డ్రీమ్'




హైదరాబాద్‌లో మహిళల సాధికారత మరియు స్థిరమైన జీవ-నోపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు షీ అండ్ వి ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫౌండేషన్ మరియు అమెజాన్ ఇండియా కలిసి 'డేర్ టు డ్రీమ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా పారిశ్రామికవేత్తలు, సమాజ నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు ధైర్యంగా కలలు కనడమే కాకుండా వాటిని స్థిరమైన జీవనోపాధిగా ఎలా మార్చుకోవచ్చో తమ అనుభవాలను పంచుకున్నారు. మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలు మరియు సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

అమెజాన్ ఇండియా సామాజిక అనుసంధాన కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు మద్దతు అందిస్తోంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మహిళల ఆరోగ్యం, జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం పలు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, పరిశుభ్రత చర్యల ద్వారా పన్నెండు గ్రామపంచాయతీల్లోని మహిళలు మరియు బాలికల వరకు ఈ కార్యక్రమం విస్తరించింది. ఈ సామాజిక వ్యాపార నమూనా ద్వారా స్థానిక మహిళల ఆధ్వర్యంలో బయోడీగ్రేడబుల్ శానిటరీ న్యాప్కిన్ల తయారీ యూనిట్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ద్వారా 200కు పైగా మార్పు దూతలు ముందుకు వచ్చి రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంచగా, 150కుపైగా మహిళలు స్వయం ఉపాధి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కృతి పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తున్నదని తెలిపారు. సరైన మార్గదర్శనం, శిక్షణ మరియు మెంటారింగ్ లభిస్తే ప్రతి మహిళ కూడా విజయవంతమైన పారిశ్రామికవేత్తగా ఎదగగలదని ఆమె పేర్కొన్నారు. అలాగే సలీం రఫీక్ మెమన్ మాట్లాడుతూ మహిళల జీవితం మరియు జీవనోపాధిలో మార్పు తీసుకురావడం అమెజాన్ లక్ష్యాలలో ముఖ్యమని చెప్పారు. శంషాబాద్ మండలంలో ప్రారంభమైన శానిటరీ న్యాప్కిన్ తయారీ యూనిట్ విజయంతో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి యూనిట్లు ప్రారంభించేందుకు ప్రేరణ లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ కలలను వాస్తవంగా మార్చుకునే దిశగా ముందుకు సాగుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఏకత్రా రిటైల్ వెంచర్స్ కొత్త వజ్రాభరణాలు



ఏకత్రా రిటైల్ వెంచర్స్ సంస్థ ప్రయోగశాలలో తయారైన వజ్రాలతో కొత్త ఆభరణాల బ్రాండ్‌ను ప్రారంభిస్తూ "శ్రిష్టి రత్న" అనే ప్రత్యేక వజ్రాన్ని పరిచయం చేసింది. నూట ఎనిమిది ముఖాలతో రూపొందించిన ఈ వజ్రం ప్రకాశం, లోతు మరియు అందాన్ని మరింత పెంచేలా ఆధునిక సాంకేతికతతో తయారైంది. పవిత్రా గాంధీ, సన్నీ సకారియా, వసుకి పుంజ్, చిరయు యార్డి కలిసి స్థాపించిన ఈ సంస్థలో సుస్సాన్ ఖాన్ సృజనాత్మక దర్శకురాలిగా పనిచేస్తున్నారు. మహిళల ఆధ్వర్యంలో సులభంగా అందుబాటులో ఉండే విలాసవంతమైన ఆభరణాలను అందించాలనే లక్ష్యంతో ఈ బ్రాండ్ ముందుకు సాగుతోంది. మార్చి ఎనిమిదిన సంస్థ అధికారిక జాలతలం ప్రారంభమై వినియోగదారులకు కొత్త ఆభరణాల సేకరణలను పరిచయం చేయనుంది.

## ఎంఐసి ఎలక్ట్రానిక్స్ ప్రోత్సహించిన దీర్ఘదూర సైక్లింగ్ యాత్ర




ఎంఐసి ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రోత్సాహంతో నిర్వహించబడుతున్న దీర్ఘదూర సైక్లింగ్ కార్యక్రమం ద్వారా అంతర్గత ఆరోగ్యం, మానసిక ధైర్యం మరియు శారీరక దృఢత్వం గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ యాత్ర ప్రారంభించబడింది. సహన క్రీడాకారుడు కాంతి దత్ నాయకత్వంలో హైదరాబాద్ నుండి ముంబై వరకు సుమారు ఏడు వందల యాభై కిలోమీటర్ల ప్రయాణం మార్చి 7న ప్రారంభమై మార్చి 14న ముగియనుంది. క్రీడా ప్రోత్సాహక సంస్థలు, ఆరోగ్య నిపుణులు, సైక్లింగ్ సమాజ సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యకర జీవన విధానంపై చైతన్యం పెంపొందించడం మరియు దీర్ఘదూర క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం ప్రధాన ఉద్దేశ్యం.

## మేక్‌మైట్రిప్‌లో వాయిస్ సెర్చ్ పెరుగుతోంది

మేక్‌మైట్రిప్ సంస్థ రూపొందించిన జనరేటివ్-ఏఐ ట్రిప్ ప్లానింగ్ సహాయకుడు "మైరా" ద్వారా వచ్చిన డేటా ప్రకారం, భారతీయులు తమకు తెలిసిన భాషలో వాయిస్ ద్వారా ట్రావెల్ సమాచారం వెతకడం పెరుగుతోంది. రోజుకు 50,000 కంటే ఎక్కువ సంభాషణలతో మైరా పనిచేస్తుండగా, వాయిస్ సెర్చ్‌లు సాధారణ టెక్స్ట్ సెర్చ్‌ల కంటే ఎక్కువ వివరాలతో ఉంటున్నాయి. ముఖ్యంగా తేదీలు, ప్రయాణ వివరాలు, బడ్జెట్, హోటల్ సౌకర్యాలు వంటి అంశాలను ఒకే వాయిస్ ప్రశ్నలో వినియోగదారులు చెప్పడం కనిపిస్తోంది. ఇంగ్లీష్ కంటే తమిళం, తెలుగు, మలయాళం వంటి స్థానిక భాషల్లో వాయిస్ సెర్చ్ ఎక్కువగా జరుగుతుండటం గమనార్హం. టియర్-2 నగరాల వినియోగదారులు కూడా ఈ విధానాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీంతో వాయిస్ సెర్చ్ భారతదేశంలో ప్రయాణ ప్రణాళికను మరింత సులభం మరియు అందరికీ చేరువ చేసే అవకాశముందని సంస్థ తెలిపింది.

## కృత్రిమ మేధతో స్తన క్యాన్సర్ గుర్తింపు పరికరం అభివృద్ధి




ముంబయిలోని లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్ టెక్నాలజీ కలిసి స్తన క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించేందుకు కృత్రిమ మేధ ఆధారిత ధరించే పరికరాన్ని అభివృద్ధి చేయడానికి సాంకేతిక బదిలీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ పరికరం వికిరణం లేకుండా పనిచేసే ప్రత్యేకతతో రూపొందించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో స్తన క్యాన్సర్ ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో భారతదేశంలో కూడా ఈ వ్యాధి మహిళల్లో కనిపించే క్యాన్సర్లలో సుమారు 26 శాతం వాటా కలిగి ఉంది. ఈ నేపథ్యంలో ముందస్తు గుర్తింపు కోసం సులభమైన, సురక్షితమైన పరికరాల అవసరం పెరుగుతోంది.

ఈ ధరించే పరికరంలో అధిక నాణ్యత గల తాప సెన్సర్లు మరియు కృత్రిమ మేధ ఆధారిత ఉష్ణోగ్రత విశ్లేషణ వ్యవస్థను ఉపయోగిస్తారు. శరీరంలో తాప మార్పులను గుర్తించి వ్యాధి ప్రారంభ దశలలో ఉండే అసాధారణ మార్పులను సూచించే విధంగా ఇది పనిచేస్తుంది. ఆసుపత్రులు, క్లినిక్‌లు, కమ్యూనిటీ కేంద్రాలు లేదా ఇంటి వద్ద కూడా సులభంగా ఉపయోగించుకునేలా దీనిని రూపొందిస్తున్నారు. వికిరణం లేకపోవడం, నొప్పి లేకుండా పరీక్ష చేయగలగడం, వ్యక్తిగత గోప్యతను కాపాడే రూపకల్పన వంటి లక్షణాలు ఈ పరికరానికి ప్రత్యేకతను ఇస్తున్నాయి. అలాగే తేలికగా తీసుకెళ్లే వీలుతో గ్రామీణ ప్రాంతాలు సహా విస్తృతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

ఈ భాగస్వామ్యంపై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సచ్చిదానంద ఉపాధ్యాయ మాట్లాడుతూ స్వదేశీ సాంకేతికతతో ప్రపంచ స్థాయి ఆరోగ్య పరిష్కారాలను అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని తెలిపారు. మహిళలు సురక్షితంగా, తక్కువ ఖర్చుతో ముందస్తు పరీక్షలు చేయించుకునే అవకాశాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని చెప్పారు. ఈ పరికరాన్ని ఈ సంవత్సరం చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం నుంచి ప్రపంచానికి అందించే సాంకేతిక పరిష్కారంగా దీనిని తీర్చిదిద్దాలని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఐసీఐసీఐ ప్రుడెన్షియల్-ఎస్‌కే ఫైనాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం



ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ మరియు ఎస్‌కే ఫైనాన్స్ లిమిటెడ్ కలిసి క్రెడిట్ లైఫ్ బీమా సేవలను అందించేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యంతో ఎస్‌కే ఫైనాన్స్‌కు చెందిన 9.3 లక్షలకు పైగా కస్టమర్లకు గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్షన్ బీమా సౌకర్యం లభించనుంది. ముఖ్యంగా గ్రామీణ మరియు అర్ధ పట్టణ ప్రాంతాల్లో రుణాలు తీసుకున్న కస్టమర్లు అనుకోని పరిస్థితుల్లో తమ కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు ఈ బీమా ఉపయోగపడుతుంది. ఈ చర్య ద్వారా బాధ్యతాయుత రుణాల సంస్కృతిని ప్రోత్సహించడంతో పాటు ప్రజలకు సులభంగా జీవిత బీమా అందించాలనే లక్ష్యాన్ని రెండు సంస్థలు ముందుకు తీసుకెళ్తున్నాయి.

## ఓబెన్ ఎలక్ట్రిక్ తిరుపతిలో కొత్త ప్రదర్శనశాల ప్రారంభం



భారతదేశంలో విద్యుత్ ద్విచక్ర వాహనాలను తయారు చేసే సంస్థ అయిన ఓబెన్ ఎలక్ట్రిక్ ఆంధ్రప్రదేశ్‌లో తన విస్తరణను కొనసాగిస్తూ తిరుపతిలో కొత్త ప్రదర్శనశాలను ప్రారంభించింది. ఈ ప్రదర్శనశాల ప్రారంభంతో రాష్ట్రంలో సంస్థకు నాలుగు కేంద్రాలు ఏర్పడ్డాయి. వినియోగదారులకు సేవలను మె-రుగుపరచేందుకు ప్రత్యేక సేవా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించి విద్యుత్ ద్విచక్ర వాహనమైన రోర్ ఇజెడ్ సిగ్మా పై ధరలో రాయితీలు మరియు అదనపు హామీ ప్రయోజనాలను అందిస్తున్నారు. ఈ వాహనం అధిక శక్తి సామర్థ్యం, మెరుగైన భద్రతా సాంకేతికత మరియు ఎక్కువ దూరం ప్రయాణించే సామర్థ్యంతో రూపొందించబడింది. సంస్థ దేశవ్యాప్తంగా మరిన్ని ప్రదర్శనశాలలు ప్రారంభిస్తూ విద్యుత్ రవాణా వినియోగాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది.

## జీ డ్రైవ్ బ్రాండ్ కింద నిల్వ ఉత్పత్తుల ఏకీకరణ




ప్రపంచ ప్రఖ్యాత డేటా నిల్వ పరిష్కారాల సంస్థ వెస్టర్న్ డిజిటల్ తన కంటెంట్ సృష్టికర్తల కోసం రూపొందించిన బాహ్య నిల్వ ఉత్పత్తులన్నింటిని ఒకే బ్రాండ్ కిందకు తీసుకువస్తూ జి-డ్రైవ్ పేరుతో మళ్లీ ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు శాన్‌డిస్క్ ప్రొఫెషనల్ పేరుతో ఉన్న ఉత్పత్తులను కూడా క్రమంగా జీ డ్రైవ్ బ్రాండ్‌లోకి మార్చనుంది. ఫోటోగ్రఫీ, వీడియో నిర్మాణం, గ్రాఫిక్ రూపకల్పన, సంగీత నిర్మాణం వంటి సృజనాత్మక రంగాల్లో పనిచేసే నిపుణులకు అధిక సామర్థ్యం, వేగవంతమైన పనితీరుతో కూడిన నిల్వ పరిష్కారాలను అందించడం ఈ మార్పు ప్రధాన లక్ష్యంగా సంస్థ పేర్కొంది.

జీ డ్రైవ్ బ్రాండ్ కింద పోర్టబుల్ డ్రైవ్‌లు, డెస్క్‌టాప్ నిల్వ పరికరాలు, బహుళ బే రైడ్ వ్యవస్థలు వంటి పలు ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. వీటిలో బలమైన నిర్మాణంతో కూడిన పోర్టబుల్ డ్రైవ్‌లు, అధిక నిల్వ సామర్థ్యం కలిగిన డెస్క్‌టాప్ డ్రైవ్‌లు, వేగవంతమైన డేటా బదిలీకి అనువైన రైడ్ వ్యవస్థలు ఉన్నాయి. చిత్రీకరణ సమయంలో డేటా నిల్వ, తక్షణ ఎడిటింగ్, బ్యాకప్ మరియు తర్వాతి దశల పనుల వరకు సృజనాత్మక ప్రక్రియలో ప్రతి దశకు ఈ పరిష్కారాలు ఉపయోగపడేలా రూపొందించబడ్డాయి. అధిక సామర్థ్యంతో కూడిన సంస్థ స్థాయి హార్డ్‌డిస్క్‌లను ఉపయోగించడం వల్ల పెద్ద పరిమాణంలో డేటాను భద్రపరచడం సులభమవుతుంది.


ఈ మార్పుతో సృజనాత్మక రంగానికి అవసరమైన విశ్వసనీయ నిల్వ పరికరాలను మరింత సమగ్రంగా అందించగలమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాన్‌డిస్క్ ప్రొఫెషనల్ ఉత్పత్తులకు పూర్తి సేవలు మరియు వారంటీ కొనసాగుతుందని కూడా వెల్లడించారు. కొత్త జీ డ్రైవ్ బ్రాండ్‌తో ఉన్న పరికరాల సరఫరా ఇప్పటికే ప్రారంభమైందని, భవిష్యత్తులో కూడా సృజనాత్మక నిపుణుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిల్వ పరిష్కారాలను అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## ఆట్రియా సమూహం ప్రాజెక్ట్ చిత్తూరు రైతుల ఆదాయం పెంపు



ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో అట్రియా గ్రూప్ ఆధ్వర్యంలో "ప్రాజెక్ట్ చిత్తూరు" అనే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైంది. సుమారు 600 ఎకరాల్లో అమలు చేయబడుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతుల సంవత్సరానికి ఎకరాకు వచ్చే ఆదాయాన్ని సుమారు ముప్పై వేల రూపాయల నుంచి ఒక లక్ష రూపాయలకుపైగా పెంచే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. పునరుత్పత్తి వ్యవసాయం, సౌర విద్యుత్ ఉత్పత్తి, పశుపోషణ, ఆహార పదార్థాల ప్రాసెసింగ్ మరియు గ్రామీణ పర్యాటకం వంటి పలు ఆదాయ వనరులను కలిపి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. అదనంగా సౌర శక్తి వ్యవస్థలు, పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులు, డిజిటల్ విద్యా సదు-పాయాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచి యువత తిరిగి గ్రామాలకు వచ్చేలా చేయడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.

## స్విగ్గీ-హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొత్త క్రెడిట్ కార్డులు




స్విగ్గీ మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కలిసి వినియోగదారులకు రోజువారీ ఖర్చులు మరియు ప్రయాణానికి ఎక్కువ ప్రయోజనాలు అందించేలా రెండు కొత్త సహబ్రాండెడ్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టాయి. స్విగ్గీ బ్లాక్ మరియు ఆరెంజ్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డుల ద్వారా ఆహార డెలివరీ, వేగవంతమైన కొనుగోళ్లు, జీవనశైలి షాపింగ్ మరియు ప్రయాణ ఖర్చులపై ఎక్కువ క్యాష్‌బ్యాక్, ప్రత్యేక రాయితీలు లభిస్తాయి. క్లియర్‌ట్రిప్, నైకా వంటి వేదికలపై అదనపు రాయితీలు అందుబాటులో ఉంటాయి. ఈ కార్డుల ద్వారా వినియోగదారులు సంవత్సరానికి గరిష్టంగా నలభై ఎనిమిది వేల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ కార్డులు స్విగ్గీ అప్లికేషన్ లేదా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిజిటల్ వేదికల ద్వారా దశలవారీగా అందుబాటులోకి రానున్నాయి.

## లక్స్యూబ్ హీటర్‌కు జర్మన్ డిజైన్ అవార్డు గెలుచుకున్న వి-గార్డ్





భారతదేశ ప్రముఖ వినియోగదారుల విద్యుత్ ఉత్పత్తుల సంస్థ వి-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూపొందించిన లగ్జక్యూబ్ వాటర్ హీటర్ కు ప్రతిష్ఠాత్మకమైన జర్మన్ డిజైన్ అవార్డు 2026 లభించింది. జర్మన్ డిజైన్ కౌన్సిల్ అందజేసే ఈ అవార్డు ఉత్పత్తి రూపకల్పనలో ఉన్నత ప్రమాణాలను గుర్తిస్తుంది. ఈ అవార్డు కార్యక్రమం ఫ్రాంక్‌ఫర్ట్ లో నిర్వహించబడగా, ప్రపంచంలోని అనేక దేశాల నుండి ప్రముఖ రూపకర్తలు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

ఈ సంవత్సరం పోటీలో 57 దేశాల నుంచి 3,900కుపైగా ప్రతిపాదనలు వచ్చాయి. అలాంటి తీవ్ర పోటీలో వి-గార్డ్ ఉత్పత్తి విజేతగా నిలవడం సంస్థ రూపకల్పన నైపుణ్యాన్ని మ-రోసారి ప్రపంచానికి తెలియజేసింది. గత ఏడాది కూడా వి-గార్డ్ రూపొందించినఇన్స్టైట్-జి బిఎల్‌డిసి అభిమానులు కు ఇదే అవార్డు లభించింది. దీంతో వరుసగా రెండో ఏడాది ఈ గౌరవం దక్కడం సంస్థకు మరో మైలురాయిగా నిలిచింది.

లక్స్యూబ్ వాటర్ హీటర్ ఆధునిక గృహ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడింది. ఇందులో అధునాతన థర్మోక్లైన్ సాంకేతికత ద్వారా ఎక్కువ వేడి నీరు అందేలా రూపొందించగా, టిటానియం మిశ్రమంతో పూతపూసిన ట్యాంక్ దీర్ఘకాలిక మన్నికను కల్పిస్తుంది. అలాగే ఇన్కలోయ్ 800 హీటింగ్ ఎలిమెంట్ అధిక ఒత్తిడి మరియు గట్టి నీటి పరిస్థితులను తట్టుకునేలా రూపొందించారు. ఈ హీటర్ 10, 15 మరియు 25 లీటర్ల సామర్థ్యాలతో అందుబాటులో ఉండి శక్తి సామర్థ్యాన్ని సూచించే ఐదు నక్షత్ర రేటింగ్‌ను కలిగి ఉంది. ఈ అవార్డు ద్వారా భారతీయ రూపకల్పన ప్రతిభను ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు సంస్థ చేస్తున్న కృషి మరింత బలపడిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## సన్‌బర్న్ హోలీ వీకెండ్ ముగింపు హైదరాబాద్ సంగీత వేడుక



భారతదేశంలో ప్రసిద్ధ సంగీత ఉత్సవమైన సన్‌బర్న్ ఫెస్టివల్ నిర్వహించిన హోలీ వీకెండ్ పర్యటన హైదరాబాద్‌లో ఘనంగా ముగిసింది. ప్రపంచప్రసిద్ధ సంగీత కళాకారుడు కె.ఎస్.హెచ్.ఎం.ఆర్. తన ఉత్సాహభరితమైన ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. హైదరాబాద్లో జరిగిన ఈ చివరి కార్యక్రమానికి ముందుగా ముంబై, బెంగళూరు మరియు భువనేశ్వర్ నగరాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. సంగీతం, రంగుల పండుగ ఉత్సాహం కలిసి ప్రేక్షకులకు విశేష అనుభూతిని కలిగించగా, భారత జెండాను ప్రదర్శిస్తూ కళాకారుడు ప్రేక్షకులతో కలిసి ఉత్సవాన్ని మరింత ఉత్సాహంగా మార్చాడు.కె.ఎస్.హెచ్.ఎం.ఆర్. యొక్క బహుళ-నగర సన్‌బర్న్ హోలీ వారాంతపు పర్యటనకు హైదరాబాద్ ప్రదర్శన తగిన ముగింపుగా నిలిచింది, భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ పండుగలలో ఒకటైన ఎలక్ట్రానిక్ సంగీతాన్ని మిళితం చేసిన దేశవ్యాప్త వేడుకను ముగించింది.సన్‌బర్న్ కోసం, ఇలాంటి క్షణాలు దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ప్రపంచ స్థాయి ఎలక్ట్రానిక్ సంగీత అనుభవాలను అందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి. అతను మరాఠీ-టెక్నో అభిమానమైన తాష్డి చమ్డిని కూడా పోషించాడు, ఆ క్షణానికి బలమైన భారతీయ పండుగ రుచిని ఇచ్చాడు. గులాల్, రంగు ఫిరంగులు మరియు అధిక-ప్రభావ నిర్మాణంతో, ప్రదర్శన ఉత్సాహభరితంగా, వేడుకగా ముగిసింది.

## వెల్త్ కంపెనీ కొత్త స్మాల్ క్యాప్ ఫండ్

The Wealth Company
MUTUAL FUND

వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ సంస్థ చిన్న మార్కెట్ మూలధన సంస్థల్లో అధిక వృద్ధి అవకాశాలను గుర్తించి పెట్టుబడులు పెట్టేందుకు స్మాల్ క్యాప్ ఫండ్ అనే కొత్త నిధిని ప్రారంభించింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం ప్రధానంగా చిన్న స్థాయి కంపెనీలలో కనీసం అరవై ఐదు శాతం పెట్టుబడులు పెట్టే విధంగా రూపొందించబడింది. అనుభవజ్ఞురాలైన ఈక్విటీ పెట్టుబడి నిపుణురాలు అపర్ణ శంకర్ నిర్వహణలో ఈ నిధి శాస్త్రీయ పరిశోధన, క్రమశిక్షణాత్మక పెట్టుబడి విధానం, ప్రమాద నియంత్రణతో పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక మూలధన వృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. మార్చి ఐదు నుంచి మార్చి పదెనిమిది వరకు కొత్త నిధి ఆఫర్ అందుబాటులో ఉండగా, పెట్టుబడిదారులు దీని ద్వారా భవిష్యత్‌లో ఎదిగే సంస్థల్లో భాగస్వామ్యం కావచ్చు.

## హ్యుందాయ్ వెన్యూ 1 లక్ష బుకింగ్ మైలురాయిని దాటింది




హ్యుందాయ్ మోటార్ ఇండియా ప్రకటించిన ప్రకారం, హ్యుందాయ్ యొక్క ఆధునిక మరియు ట్రెండ్‌సెటింగ్ కాంపాక్ట్ ఎస్ యు వి, హ్యుందాయ్ వెన్యూ, 1 లక్ష బుకింగ్‌ల మైలురాయిని దాటింది. ఈ ఘటనా సందర్భంలో, కొత్త హెచ్ఎక్స్8 డీజిల్ ఆటోమేటిక్ (ఏటి) వేరియంట్‌ను రూ. 13,69,900 ధరలో మార్కెట్లో ప్రవేశపెట్టారు. 1.5 లీటర్ యు2సిఆర్డిఐ డీజిల్ ఇంజిన్ మరియు 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ తో కూడిన ఈ వేరియంట్ అధునాతన సౌకర్యాలు, సురక్షా ఫీచర్లు మరియు ఫీచర్-రిచ్ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

కొత్త హెచ్ఎక్స్8 డీజిల్ ఏటి వేరియంట్‌లో ఫ్రంట్ వెంట్‌సిలేటెడ్ సీట్స్, డ్యూయల్ టోన్ లెదరెట్ సీట్స్, ఇలక్ట్రిక్ 4-వే డ్రైవర్ సీటు అడ్జస్ట్మెంట్, ఓటీఏ అప్‌డేట్స్,హ్యుందాయ్ బ్లూలింక్ కనెక్టివిటీ, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్, పరిసర లైటింగ్, డ్రైవ్ మోడ్ సెలెక్ట్ (ఎకో, నార్మల్, స్పోర్ట్) మరియు ట్రాక్షన్ కంట్రోల్ మోడ్‌లు (ఇసుక, బురద, మంచు) వంటి సౌకర్యాలు ఉన్నాయి. దీనితో హ్యుందాయ్ వెన్యూ కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో మరింత ఆకర్షణీయంగా మారింది.


హ్యుందాయ్ ఎండీ ఓ సీఈఓ, తరుణ్ గార్గ్ పేర్కొన్నారు: "1 లక్ష బుకింగ్‌ల మైలురాయిని దాటినందుకు మేము సంతోషిస్తున్నాము. హెచ్ఎక్స్8 డీజిల్ ఆటోమేటిక్ వేరియంట్ పరిచయం, డీజిల్ సామర్థ్యం, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ మరియు సౌకర్యాన్ని కలిపి వినియోగదారులకు సమర్థమైన ఎంపికను అందిస్తుంది.

హ్యుందాయ్ భారతీయ వినియోగదారుల అభిరుచులకు తగ్గిన, భవిష్యత్తు-సిద్ధమైన ఉత్పత్తులను అందించడంలో కట్టుబడి ఉంది."

## శామ్‌సంగ్ 20 ఏళ్లుగా టీవీ ఆధిపత్యం





శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ 2006 నుండి వరుసగా 20 ఏళ్ళుగా ప్రపంచంలో టీవీ మార్కెట్‌లో నంబర్ వన్ స్థానాన్ని కొనసాగించిందని ప్రకటించింది. గ్లోబల్ మార్కెట్‌లో 29.1 శాతం వాటాతో, శామ్‌సంగ్ అధునాతన నిఖార్సయిన చిత్ర గుణాత్మకత, స్మార్ట్ ఫంక్షనాలిటీ, డిజైన్ ఆధారిత మరియు నూతన తెర సాంకేతికతల ద్వారా ప్రసిద్ధి పొందింది. నియో క్యూఎల్ఇడీ, ఓఎల్ఈడీ, మైక్రో ఎల్ఈడీ, ఆర్ట్ టీవీ మరియు పెద్ద స్క్రీన్ నమూనాలను పరిచయం చేస్తూ, కంపెనీ ప్రీమియం విభాగంలో కూడా ఆధిపత్యాన్ని నిలుపుతోంది. 20 ఏళ్ల స్థిరమైన నాయకత్వం, వినియోగదారుల విశ్వాసంతో కలిపి శామ్‌సంగ్ ప్రపంచంలో అత్యంత నమ్మకమైన టీవీ బ్రాండ్‌గా నిలిచింది.




# ఇంటింటికీ తాగునీరు..

● జల్ జీవన్ మిషన్ గడువును 2028 డిసెంబర్ వరకు పొడిగింపు ● రూ.8.8 లక్షల కోట్ల భారీ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం ● రైల్వే నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ● రహదారి కనెక్టివిటీ, విమానాశ్రయ అభివృద్ధికి ప్రాధాన్యం ● కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీః దేశాభివృద్ధికి సంబంధించి కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**జల జీవన్‌మిషన్‌2.0.. ఇంటింటికీ గంగమ్మ**

ఈ కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

**మధురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా**

తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

**రైల్వే నెట్‌వర్క్ విస్తరణ, ఆధునీకరణ**

దేశవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది.

**రహదారి కనెక్టివిటీకి పెద్దపీట**

రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని భావిస్తున్నారు.

## రేపు రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు



ఢిల్లీ: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ ( ) నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేలు చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. ఈ దఫా మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

## కంద్ర మాజీ మంత్రి బిరేన్ సింగ్ ఎంగ్టి కన్నుమూత



న్యూఢిల్లీ : అసోం రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి బిరేన్ సింగ్ ఎంగ్టి (81) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, అసోం రాజధాని గువహటిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో అసోం రాజకీయ వర్గాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

**ఆరుసార్లు ఎంపీగా రికార్డు :** బిరేన్ సింగ్ ఎంగ్టి సామాన్య నాయకుడు కాదు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమైన నేత. కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలోని దిపు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఆయన ఏకంగా ఆరుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1971, 1977, 1984లో వరుస విజయాలు సాధించారు. సుదీర్ఘ విరామం తర్వాత 2004, 2009, 2014లో వరుసగా మూడుసార్లు ఎంపీగా గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.

**కేంద్ర మంత్రిగా, కౌన్సిల్ బాధ్యుడిగా..:** కేవలం ఎంపీగానే కాకుండా, దేశ రాజకీయాల్లోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలో ఆయన కేంద్ర మంత్రిగా సేవలు అందించారు. అలాగే స్థానికంగా కర్బి ఆంగ్లాంగ్ అటానమస్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బాధ్యతలు నిర్వహించి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. బిరేన్ సింగ్ మృతిపై రాజకీయాలకు అతీతంగా పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. హిమంత బిశ్వశర్మ (అసోం సీఎం): బిరేన్ సింగ్ మరణం అసోంకు తీరని లోటు. దిపు ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గౌరవ్ గొగోయ్ (కాంగ్రెస్ సీనియర్ నేత): ఆయన మరణం ఈ ప్రాంత రాజకీయాలకు పెద్ద లోటు. నా చిన్నతనం అంతా బిరేన్ సింగ్ కుటుంబంతోనే గడిచింది. ఆయనతో మా కుటుంబానికి ఉన్న అనుబంధం మరువలేనిది. ఇటీవల తన నివాసంలో అనారోగ్యానికి గురైన బిరేన్ సింగ్‌ను మెరుగైన చికిత్స కోసం గువహటి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం ఆయన భౌతికకాయాన్ని అభిమానులు, అనుచరుల సందర్శనార్థం సొంత నియోజకవర్గమైన దిపుకు తరలించారు. ఈ అరుదైన నాయకుడికి నివాళులర్పించేందుకు వేలాదిగా ప్రజలు తరలివస్తున్నారు.

# చైనా ఎఫ్‌డీఐలకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్!



ఢిల్లీ: భారత్‌తో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చైనా సహా మిగిలిన అన్ని దేశాల ఎఫ్‌డీఐల విషయంలో ఉన్ననిబంధనలను సరళతరం చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. ఈ మేరకు ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి.

**ఎఫ్‌డీఐల నిబంధనలు కఠినతరం ఎందుకు?**

గల్వాన్ లోయలో 2020లో భారత్- చైనా సైనికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కారణంగా ఆ దేశంతో సంబంధాలు క్షీణించాయి. దీంతో టిక్ టాక్, వియ్‌చాట్ వంటి 200 యాప్‌లను భారత్ నిషేధించింది. ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలనూ భారత్ తిరస్కరించింది. ఆ దేశం నుంచి వచ్చే ఎఫ్‌డీఐల నిబంధనలనూ కఠినతరం చేసింది. ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని 2020లో ప్రెస్ నోట్ 3ని ప్రభుత్వం జారీ చేసింది. భారత్‌తో సరిహద్దులను పంచుకునే దేశాలన్నింటికీ ఈ ప్రెస్ నోట్ 3 వర్తిస్తుందని తెలిపింది. చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, అఫ్గానిస్థాన్ లాంటి దేశాలు ఇందులో ఉన్నాయి.

**రెండేళ్ల క్రితమే ప్రస్తావన**

ఎన్డీయే మూడోసారి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే చైనా ఎఫ్‌డీఐల అంశం ప్రస్తావనకు వచ్చింది. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల గురించి ప్రస్తావన ఉంది. చైనా ఎఫ్‌డీఐలతో దేశీయంగా తయారీని పెంచవచ్చని, తద్వారా ఇక్కడి నుంచి విదేశాలకు వస్తువులను ఎగుమతి చేయొచ్చని పేర్కొంది. అమెరికా, యూరప్‌లు చైనాకు ప్రత్యామ్నాయాన్ని చూస్తున్న వేళ.. ఆ ప్రయోజనాన్ని పొందొచ్చని పేర్కొంది. చైనా పెట్టుబడులను ఆహ్వానించి ఆ ఉత్పత్తులను ఎగుమతి చేయడం మెరుగైన ఆలోచనగా సర్వే అభిప్రాయపడింది. కాబట్టి చైనా ఎఫ్‌డీఐలను ప్రోత్సహించాలని పేర్కొంది. నిబంధనలు కఠినం కావడంతో చైనా నుంచి వచ్చే ఎఫ్‌డీఐలు తగ్గాయి. 2000 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ మధ్య చైనా నుంచి కేవలం 2.51 బిలియన్ డాలర్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. దేశంలోకి వచ్చే మొత్తం ఎఫ్‌డీఐల్లో చైనా 23వ స్థానంలో ఉంది.

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు త్వరలోనే పూర్తి

● కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన ● ఈ ఏడాదిలోపే నివేదిక అందుతుందన్న మంత్రి ● పశ్చిమ ఆసియాలో భారత ప్రయాణికుల భద్రతపై చర్యలు తీసుకుంటున్న వెల్లడి

న్యూఢిల్లీ : అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై విచారణ వేగంగా కొనసాగుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) జరుపుతున్న దర్యాప్తు ప్రమాదం జరిగిన ఏడాది లోపే పూర్తిస్థాయి విచారణ నివేదిక అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో శివసేన సభ్యుడు మిలింద్ దేవరా అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ప్రమాద దర్యాప్తుతో పాటు పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల వేళ భారత ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా కేంద్రమంత్రి వివరణ ఇచ్చారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతల దృష్ట్యా భారతీయ ప్రయాణికుల భద్రతపై సభలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, విమానయాన శాఖ పరిస్థితులను నిశితంగా గమనిస్తోందని చెప్పారు. గడిచిన వారంలోనే సుమారు 90,000 మంది భారతీయులు గల్ఫ్ దేశాల నుంచి సురక్షితంగా ప్రయాణించినట్లు మంత్రి తెలిపారు. విమానయాన సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రయాణికుల ప్రాణాలే తమకు ముఖ్యమని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఇప్పటికే విమానయాన సంస్థలకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 100 శాతం భద్రత ఉన్నప్పుడే విమానాలను నడపాలని, యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో విమాన మార్గాలను మార్చుకోవాలని సూచించింది. మార్చి 7వ తేదీ నాటికి భారత విమాన సంస్థలు ఆ ప్రాంతం నుంచి 51 విమానాలను నడిపి 8,175 మంది ప్రయాణికులను స్వదేశానికి చేసినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తున్నామని చెప్పారు. గతేడాది జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. ఈ ప్రమాదంలో విమానంలోని 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది దుర్మరణం చెందారు. విమానం కూలే సమయంలో ఒక హాస్టల్‌కు తాకడంతో అందులో మరో 19 మంది కూడా ప్రాణాలు కోల్పోవడంతో మొత్తం మృతుల సంఖ్య 260 కి చేరింది.

బోయింగ్ 787-8 రకం విమానంలో తలెత్తిన లోపాలపై బ్లాక్ బాక్స్ డేటాను విశ్లేషిస్తున్నామని, అంతర్జాతీయ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. దర్యాప్తులో ఎలాంటి జాప్యం జరగకుండా ఉండేందుకు కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రత్యేక నిధులు, అత్యాధునిక ల్యాబ్ సదుపాయాలను ఏఏఐబీకి అందిస్తోంది. సాధారణంగా ఇలాంటి భారీ ప్రమాదాల దర్యాప్తుకు ఏళ్ల సమయం పడుతుంది, కానీ ఈ కేసు ఏడాది లోపే నివేదిక ఇస్తామని మంత్రి చెప్పడం గమనార్హం.

విమాన ప్రమాద దర్యాప్తు వేగంగా జరుగుతోంది. విచారణకు సంబంధించి కి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్నాం. ప్రమాదం జరిగి ఏడాది పూర్తయ్యేలోపు నివేదిక అందుతుందని ఆశిస్తున్నాం. పశ్చిమ ఆసియాకు విమానాలను నడిపేటప్పుడు 100 శాతం భద్రత ఉందని నిర్ధారించుకున్న తర్వాతే కార్యకలాపాలు సాగించాలని



డీజీసీఏ ఇప్పటికే స్పష్టం చేసింది. విమానయాన సంస్థలతో సంప్రదింపులు జరిపి వారికి సర్క్యులర్లు జారీ చేసింది. సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి, ప్రజలు భారతదేశంలోని గమ్యస్థానాలకు చేరుకోవడానికి విమానయాన సంస్థల పాటు మేము కూడా చేయగలిగినదంతా చేస్తున్నాం. గత వారంలోనే గల్ఫ్ దేశాల దాదాపు 90,000 మంది ప్రయాణించారు. పరిస్థితులు మెరుగుపడతాయని ఆశిస్తున్నాం - కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు.

## స్పీకర్‌పై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ

### నేడు కూడా కొనసాగే అవకాశం - అనంతరం ఓటింగ్ కు ఛాన్స్



ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ మంగళవారం సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఇందుకోసం 10 గంటల సమయం కేటాయించడంతో సాయంత్రం వరకు చర్చ కొనసాగింది. ఈ తీర్మానంపై చర్చ వేళ సభను నడిపేం దుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు కోరాయి. ఇందుకు అంగీకరించిన కేంద్రం.. సీనియర్ ఎంపీ, ఛైర్‌పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ కొనసాగినా నేటికి వాయిదా నడటంతో ఈ రోజు సభ ప్రారంభం కాగానే ఈ చర్చను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చాయి. ఇందుకోసం 118 మంది ఎంపీల సంతకాలు సేకరించినట్లు తెలుస్తోంది. చర్చ అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ తీర్మానం ఆమోదం పొందాలంటే సాధారణ మెజార్టీ అయిన 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం లోక్‌సభలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయేకు 293 సంఖ్యాబలం ఉంది. ప్రతిపక్షాలకు 238 మంది ఎంపీలు ఉన్నారు. దీంతో విపక్షాలు ఈ తీర్మానం నెగ్గే అవకాశాలు దాదాపు కన్పించట్లేదు.

# బంగ్లాదేశ్‌కు భారత్ భరోసా..

● పైప్‌లైన్ ద్వారా 5,000 టన్నుల డీజిల్ సప్లై




న్యూఢిల్లీః పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభాన్ని తీర్చేందుకు భారత్ కీలక ముందడుగు వేసింది. ఇరు దేశాల మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా మంగళవారం పర్బతిపూర్ సరిహద్దు పైప్‌లైన్ ద్వారా 5,000 టన్నుల డీజిల్‌ను భారత్ సరఫరా చేసింది. భారతదేశం నుండి ఏటా 1.8 లక్షల (1,80,000) టన్నుల డీజిల్‌ను పైప్‌లైన్ ద్వారా దిగుమతి చేసుకునేందుకు బంగ్లాదేశ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ప్రతి ఆరు నెలలకు కనీసం 90,000 టన్నుల ఇంధనాన్ని బంగ్లాదేశ్ తీసుకోవాల్సి ఉంటుంది. బంగ్లాదేశ్ పెట్రోలియం కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ రెజానూర్ రెహమాన్ మాట్లాడుతూ.. ప్రస్తుత రవాణా ఈ ఒప్పందంలో భాగమేనని స్పష్టం చేశారు. రాబోయే రెండు నెలల్లో, ఆరు నెలలకు సరిపడా మొత్తం డీజిల్‌ను దిగుమతి చేసుకోవాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ నిల్వల విషయంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది వ్యాపారులు ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేస్తూ, మార్కెట్లో కృత్రిమ కొరతను సృష్టిస్తున్నట్లు నివేదికలు అందుతున్నాయి. దీనివల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రభుత్వ చర్యలు:సప్లై లిమిట్స్:** అక్రమ నిల్వలను అడ్డుకోవడానికి ఇంధన మంత్రిత్వ శాఖ వాహన వర్గాల ఆధారంగా సరఫరాపై పరిమితులు విధించింది.

**మొబైల్ కోర్టు దాడులు:** నిబంధనలు ఉల్లంఘించే పెట్రోల్ పంపులపై చర్యలు తీసుకోవడానికి మొబైల్ కోర్టు ప్రచారాన్ని ప్రారంభించారు.

**మెజిస్ట్రేట్ తనిఖీలు:** ఢాకాలోని వివిధ ప్రాంతాల్లో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని స్టేషన్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. భారత్ నుండి అందుతున్న ఈ ఇంధన సరఫరా బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు, రవాణా రంగానికి ఊపిరి పోయనుంది. ముఖ్యంగా సరిహద్దుల ద్వారా పైప్‌లైన్ మార్గంలో ఇంధనాన్ని పంపడంతో రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, సప్లైకు ఆటంకాలు ఉండవు. అక్రమ నిల్వలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భారత్ నుండి అందుతున్న సప్లైతో దేశంలో ఇంధన కొరత తీరుతుంది. అని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ద్వైపాక్షిక సహకారం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఇంధన భద్రతను నిర్ధారిస్తుంది.

# 260 వందేభారత్ స్లీపర్ రైళ్లు వచ్చేసాయ్ !

● రైళ్లు వేగం, భద్రతలోనూ రాజధాని రైళ్లను అధిగమించేలా వందేభారత్ ● ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కోచ్‌ల తయారీ ● గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం ● గణనీయంగా తగ్గనున్న ప్రయాణ సమ యం



న్యూఢిల్లీ : దూర ప్రయాణికుల కోసం భారతీయ రైల్వే ఒక పెద్ద అడుగు వేసింది. దేశవ్యాప్తంగా 260 వందే భారత్ స్లీపర్ రైళ్లను నడపడానికి ఇప్పుడు సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ రైళ్లను రాత్రిపూట ప్రయాణం కోసం ప్రత్యేకంగా రూపొందించారు. ప్రయాణికుల సమయాన్ని ఆదా చేయడం, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని నిర్ధారిస్తారు. బిఈఎంఎల్ , చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ సంయుక్తంగా ఈ రైళ్లను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే ఈ మొత్తం రైళ్లను ఎప్పటి వరకు అందుబాటులోకి వస్తాయన్నది ఇంకా క్లారిటీ లేదు. అయితే దశల వారిగా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

**ఛార్జీలు, టికెట్ బుకింగ్ నియమాలు ఏమిటి?**

ఈ కొత్త రైళ్లకు సంబంధించి రైల్వేలు ఇప్పటికే ఉన్న నియమాలను గణనీయంగా సవరించాయి. సామాన్యులను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు మెరుగుపర్చారు. కానీ బుకింగ్ ప్రక్రియ కొద్దిగా భిన్నంగా ఉంటుంది. రైల్వే బోర్డు ప్రకారం.. దూరం ఆధారంగా ఛార్జీలు నిర్ణయిచారు.

**ఇక వెయిటింగ్ అవసరం లేదు:**


ఇక వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఆర్ ఏసీ అనేది లేకుండా రైల్వే చర్యలు చేపడుతోంది. ప్రయాణికులకు కన్ఫర్మ్ సీట్లు మాత్రమే ఉంటాయి. డిజిటల్ బుకింగ్: టిక్కెట్లను ఆన్‌లైన్‌లో లేదా డిజిటల్‌గా మాత్రమే బుక్ చేసుకోవచ్చు. ఛార్జీ: కనీసం 400 కిలోమీటర్ల ప్రయాణ ఛార్జీ వర్తిస్తుంది. 400 కిలోమీటర్ల ప్రయాణానికి 3 ఛార్జీ సుమారు రూ.960 ఉంటుంది. మీరు ప్రయాణించే దూరం బట్టి ఛార్జీలు ఉంటాయని గుర్తించుకోండి.

వృద్ధులకు ఉపశమనం: ఈ వ్యవస్థ 60 ఏళ్లు పైబడిన పురుషులకు, 45 ఏళ్లు పైబడిన మహిళలకు దిగువ బెర్తులకు ప్రాధాన్యత ఇస్తుంది.

**ఎంత వేగం?**

వందే భారత్ స్లీపర్ రైళ్లు వేగం, భద్రతలోనూ రాజధాని రైళ్లను అధిగమిస్తాయి. ప్రయాణికుల భద్రత కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. భద్రత కోసం ఇందులో 'కవచ్' వ్యవస్థ, అగ్ని నివారణ కోసం ప్రత్యేక అగ్ని నిరోధక డోర్స్ ఉపయోగించారు. కోచ్ లోపల గాలిని శుభ్రంగా ఉంచడానికి, క్రిములను తొలగించడానికి యువి-సి దీపాలను ఉపయోగించారు. వికలాంగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు అందించారు. అలాగే ఎగువ బెర్తులను యాక్సెస్ చేయడానికి సౌకర్యవంతమైన మెట్లను నిర్మించారు.

## ఇరాన్ నౌకలను ముంచేస్తున్నాం: ట్రంప్



ఇరాన్‌తో యుద్ధం ప్రారంభం అనంతరం ఇప్పటివరకు 5వేల లక్ష్యాలను ఛేదిం చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. తమ దాడులతో ఇరాన్ () క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్నారు. మూడున్నర రోజుల్లో ఆ దేశానికి చెందిన 46 అగ్రశ్రేణి నౌకలను యూఎస్ మిలిటరీ ముంచేసిందంటూ వెల్లడించారు. ఈ సందర్భంగా సైనిక అధికారులతో జరిగిన సంభాషణను ప్రస్తావిం చారు."ఇరాన్ డ్రోన్, క్షిపణి సామర్థ్యం పూర్తిగా ధ్వంసమవుతోంది. 46 నౌకలను ముంచేశామంటే నమ్మగలరా..? ఈ విషయంలో మన సైన్యంతీరు నాకు అంతగా నచ్చలేదు. దాంతో వెంటనే సైనికాధికారులతో మాట్లాడాను. ఆ నౌకలు ఎలాంటివని అడిగాను. అవి అగ్రశ్రేణి నౌకలని చెప్పారు. 'మరి అలాంటప్పుడు స్వాధీనం చేసుకొని మనం వాడుకోవచ్చు కదా..! ఎందుకు ముంచేశారు..?' అని ప్రశ్నించాను. వాటిని ముంచడం సరదాగా ఉందని, అలా చేయడమే సురక్షితమని సమాధానం ఇచ్చారు. నాక్కూడా అది నిజమేనని అనిపించింది. ఇక మన సైన్యం ఇప్పుడు పశ్చిమాసియాకు విహారయాత్రకు వెళ్లింది. కొంత చెడును వదిలిస్తోంది. ఆ యాత్ర కొద్దికాలమే ఉంటుంది. అది మీరు కూడా చూస్తారు. శత్రువును పూర్తిగా ఓడించేవరకు మన మిలిటరీ వెనకడుగు వేయదు" అనిపేర్కొన్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల్లో రష్యానే 'విజేత'!

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో పశ్చిమాసియా దేశాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటువంటి సమయంలో యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు ఈ యుద్ధంలో గెలిచిందెవరైనా ఉన్నారంటే.. అది రష్యా ఒక్కటేనని అన్నారు. యుద్ధం కారణంగా ఇంధన ధరలు పెరగడం రష్యాకు అనుకూలిస్తోందన్నారు. బ్రసెల్స్‌లో నిర్వహించిన ఈయూ రాయబారుల సమావేశంలో కోస్టా ఈ విధంగా మాట్లాడారు."ఇంధన ధరలు పెరగడం ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించడానికి రష్యాకు కొత్త ఆర్థిక వనరుగా మారింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపైనే ప్రధాన దృష్టి ఉండడంతో ఉక్రెయిన్‌పై కొంత శ్రద్ధ తగ్గింది. దీంతో అక్కడి పోరుకు కావాల్సిన వనరులపై వ్యయం తగ్గింది. తద్వారా రష్యా ప్రయోజనం పొందుతోంది" అని ఈయూ కౌన్సిల్ అధ్యక్షుడు పేర్కొన్నారు. అంతర్జాతీయ చట్టాలను అమెరికా సవాల్ చేస్తోందని, వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఈయూపై ఉందన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు పశ్చిమాసియాలో భాగస్వామ్య పక్షాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సి ఉందన్నారు. బాంబుల ద్వారా స్వేచ్ఛా, మానవ హక్కులు సాధించలేమని.. అంతర్జాతీయ చట్టాల ద్వారానే ఇది సాధ్యమన్నారు.

# బ్లాక్‌మార్కెట్ చేస్తే కఠినచర్యలు

● దేశంలో పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్రం కసరత్తు ● పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో ప్రధాని సమీక్షసమావేశం



న్యూఢిల్లీః ఇరాన్ యుద్ధం కారణంగా భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటికే చమురు, గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్రం కసరత్తు ముమ్మరం చేసింది.

ముఖ్యంగా ఎల్‌పిజి సరఫరాను సమీక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో సమావేశం నిర్వహించారు. భారతదేశంలో సరైన ఎల్‌పిజి సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.


దేశంలోని పలు ప్రధాన నగరాల్లో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరత పెను సమస్యగా మారింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఒక నిర్ణయం తీసుకుంది. దేశీయ ఇంధన మార్కెట్‌ను రక్షించడానికి ప్రభుత్వం నేడు నిత్యావసర వస్తువుల చట్టాన్ని అమలులోకి తెచ్చింది. గ్యాస్ కొరతతో వ్యాపారాలు, హోటళ్లు, రెస్టారెంట్లు ప్రభావితమవుతున్న నేపథ్యంలో ఎమర్జెన్సీ సప్లై మేనేజ్‌మెంట్ ఆథారిటీ యాక్టును అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా దేశంలోని శుద్ధి కర్మాగారాలు, పెట్రోకెమికల్ యూనిట్లు ఎల్‌పిజి ఉత్పత్తిని పెంచాలని, ఎల్‌పిజి నిల్వకు హైడ్రోకార్బన్‌లను జోడించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

యాక్ట్ ప్రకారం, దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరా సమస్యలను సమీక్షించి, అత్యవసరంగా అవసరమయిన ప్రాంతాలకు ప్రాధాన్యతా క్రమంలో సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రధానంగా హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు వంటి సేవా కేంద్రాలు గ్యాస్ సరఫరా కోల్పోకుండా ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుంటుంది.




# బీఆర్ఎస్ పార్టీకి మాజీలు దూరం

● గులాబీ శ్రేణుల్లో ఆందోళన ● 30కి పైగా మున్సిపాలిటీలు వశమవుతాయనుకుంటే 18కే పరిమితం
● దీంతోముఖం చాటేస్తున్న మాజీ మంత్రులు ● ఎన్నికల బాధ్యతలను భుజాన వేసుకోవటమే తమ నేరమన్న భావన
● మాజీలు కనిపించక పోవటంపై రాజకీయ వర్గాల్లో చర్చ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని కనీసం 30కి పైగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. అయితే గులాబీ పార్టీ కేవలం 18 స్థానాలకే పరిమితం కావడం ఆ పార్టీకి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. ఈ ఓటమితో పార్టీ అధిష్టానం తీవ్ర నిరాశలో ఉండగా, ఎన్నికల బాధ్యతలను భుజాన వేసుకున్న మాజీ మంత్రులు ఇప్పుడు ముఖం చాటేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మీడియా ముందు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసే ఉద్దండులైన మాజీ మంత్రులు మున్సిపోల్స్ ముగిసి దాదాపు నెల కావొస్తున్నా తెలంగాణ భవన్ వైపు కన్నెత్తి చూడకపోవడం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. గెలుపు గుర్రాలుగా భావించిన చోట కూడా పార్టీ ఓటమి పాలు కావడంతో, అందుకు బాధ్యులెవరన్న దానిపై పార్టీ లోపల అంతర్గత కుమ్ములాటలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ గట్టి పోటీ ఇస్తుందని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సాగునీటి కష్టాలు, యూరియా కొరత, నెరవేరని హామీలను అస్త్రాలుగా చేసుకుని ప్రజల్లోకి వెళ్లినా ఫలితం మాత్రం నిరాశాజనకంగానే ఉంది. 116 మున్సిపాల్టీలు, 2582 వార్డులకు బీఆర్ఎస్ 18 మున్సిపాల్టీలు, 718 వార్డులను గెలుచుకున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 మున్సిపాల్టీలు, ఉమ్మడి వరంగల్ జిల్లా 11 మున్సిపాల్టీలు, ఉమ్మడి నిజామాబాద్ లో 7 మున్సిపాల్టీలు ఉండగా ఆయా జిల్లాల్లో ఒక్క మున్సిపాల్టీ కూడా బీఆర్ఎస్ గెలవలేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 మున్సిపాల్టీలకు గాను 3, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 మున్సిపాల్టీలకు గాను రెండు వాయిదా పడగా మిగతా వాట్లో కేవలం ఒక్క మున్సిపాల్టీతోనే బీఆర్ఎస్ సరిపెట్టుకున్నది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 మున్సిపాల్టీలు ఉండగా ఒక్క మున్సిపాల్టీనే బీఆర్ఎస్ గెలుచుకున్నది. ఉమ్మడి మహబూబ్ నగరలో 19 మున్సిపాల్టీలుండగా రెండు మున్సిపాల్టీల్లోనే బీఆర్ఎస్ గెలిచింది. అయితే 30కి పైగా మున్సిపల్ పీఠాలను దక్కించుకుంటామని పార్టీ అధినేత కేసీఆర్‌కు రిపోర్టులు ఇచ్చిన మాజీ మంత్రులు, ఇప్పుడు ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఆత్మరక్షణలో పడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ వెనుకబాటుపై గులాబీ దళపతి కేసీఆర్ సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఎక్కడ లోపం జరిగింది? గెలుస్తామనుకున్న చోట ఓటమికి గల కారణాలేంటి? అనే అంశాలపై ఉమ్మడి జిల్లాల వారీగా ఆయన నివేదికలు తెప్పించుకుంటున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రుల సొంత నియోజకవర్గాల్లోనే పార్టీ ఆశించిన స్థాయిలో మున్సిపాల్టీలు గెలవకపోవటంపై ఆరా తీస్తున్నట్టు తెలుస్తున్నది. మున్సిపోల్స్ వైఫల్యానికి మాజీ మంత్రులదే బాధ్యత అనే ప్రచారం పార్టీలో మొదలవ్వడంతో సదరు మాజీ మంత్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలత ఉండటం సహజమని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కేవలం తమనే తప్పు పట్టడం ఏంటని వారు తమ సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పువ్వాడ అజయ్ కుమార్, ఉమ్మడి ఆదిలాబాద్ కు చెందిన మాజీ మంత్రి జోగు రామన్న, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు




చెందిన మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్. తెలంగాణ భవన్ వైపు రావడమే మానేశారు. ఇంతకు ముందు ప్రభుత్వ విధానాలు, ఏదో ఒక సమస్యపై ప్రతిరోజూ మీడియా సమావేశం నిర్వహించే మాజీ మంత్రులు మున్సిపల్ ఎన్నికలు ముగిసి దాదాపు నెల కావొస్తున్నా పార్టీ కార్యాలయం వైపు చూడటమే మానేయటంపై పార్టీల్లో చర్చ జరుగుతుంది. తెలంగాణ భవన్ కు మాజీ మంత్రులు రాకపోవటంతో క్షేత్రస్థాయిలో ఉన్న గులాబీ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికల సమయంలో హడావుడి చేసిన నేతలు, ఫలితాలు రాగానే మౌనంగా ఉండటం కేడర్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా ఎక్స్ మినిస్టర్స్ మౌనం వీడితేనే పార్టీలో మళ్లీ ఉత్సాహం వస్తుందని కార్యకర్తలు భావిస్తున్నారు. అయితే మున్సిపల్ సెగ బీఆర్ఎస్ పార్టీలో రాబోయే రోజుల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో నిరుద్యోగ భృతి, మహిళలకు 2500 రూపాయలు, పింఛన్ల పెంపు వంటి అంశాల్లో అసంతృప్తి ఉన్న మాట వాస్తవమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే, ఈ వ్యతిరేకతను ఓట్లుగా మార్చుకోవడంలో బీఆర్ఎస్ నాయకులు విఫలమయ్యారనే ప్రచారం జరుగుతున్నది. ప్రజల సమస్యలను ఎండగట్టడంలో మాజీ మంత్రులు సరైన వ్యూహాన్ని అమలు చేయలేకపోయారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే సమయంలో అధికార పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయనే అభిప్రాయాలు సైతం వ్యక్తం అయితున్నాయి. అంతేగాక ఎమ్మెల్సీల ఎమ్మెల్యేల సమావేశానికి కొందరు హాజరు కాకపోగా కొందరు మాజీలు హాజరయ్యారు. ఇటీవల హైదరాబాద్ పై సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు డైలమాలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ కార్యక్రమాలకు హాజరు కాకపోగా రాబోయే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలతో పాటు జిహెచ్ఎంసి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఫలితాలు ఏ విధంగా ఉంటాయో ఆందోళనలో ఉన్నారు. బిఆర్ఎస్ మాజీలు పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా ఎదుర్కొంటారో వేచి చూడాల్సిందే.

## గ్యాస్‌ను పొదుపుగా వాడుకోండి


● రాష్ట్ర ప్రజలకు డిస్ట్రిబ్యూటర్ల అలర్ట్
● గ్యాస్ కొరతపై ప్రజలకు తెలంగాణ డిస్ట్రిబ్యూటర్ల విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్యాస్ కొరతపై తెలంగాణ డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి మంగళవారం స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడే గ్యాస్ కొరత వచ్చే అవకాశం లేదని ఒక ప్రకటన లో స్పష్టం చేశారు. కానీ ఇరాన్ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. మరోవైపు ఇప్పటికే గ్యాస్ ఇబ్బందులు పెరగకుండా కేంద్రం అప్రమత్తమైందని చెప్పారు. గృహ వినియోగదారులకు కొరత రాకుండా కేంద్రం ముందస్తు చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటికే వ్యాపార, హోటల్స్‌కు నిలిపివేస్తూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. హాస్టళ్లు, ఆస్పత్రులు వంటి అత్యవసర విభాగాలకు మినహాయింపు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కమిటీ సిఫారసుల మేరకు ఆయిల్ కంపెనీలకు గ్యాస్ కొనసాగనుందని వెల్లడించారు. అంతిమంగా గృహ వినియోగదారులు గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచనలు చేశారు. మరోవైపు పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్ర చమురు, సహజ వాయువు మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ నిల్వలను పెంచాలని చమురు సంస్థలను ఆదేశించింది. అంతేకాకుండా ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతం ఉన్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వ శాఖ ఓ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఆస్పత్రులు మరియు విద్యా సంస్థలకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## ఏప్రిల్ 4న రాజేంద్రనగర్‌లో భారీ హిందూ సమ్మేళనం

హరిహర క్షేత్రం మైదానంలో నిర్వహణకు కమిటీ ఏర్పాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాజేంద్రనగర్‌లోని హరిహర క్షేత్రం మైదానంలో వచ్చే ఏప్రిల్ 4న భారీ హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా పెండ్యాల రామకృష్ణను ఎన్నుకోగా, కార్యనిర్వహక అధ్యక్షుడిగా బాలరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా డా. అమరేందర్, కోశాధికారిగా చిన్మయను నియమించినట్లు వెల్లడించారు.
హిందూ సమ్మేళనం నిర్వహణ కోసం ఏర్పాటైన కమిటీపై మాజీ సర్పంచ్ పెండ్యాల పాండు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు, సాంప్రదాయ విలువలను బలపరచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రచార కమిటీ తరఫున వేముల రామకృష్ణ మీడియాకు తెలిపారు. రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారని ఆయన చెప్పారు.
హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించగా, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చిన్న పత్రికలను చిదిమేయకండి

● ప్రభుత్వ ప్రకటనల బిల్లులు వెంటనే చెల్లించాలి
● ఐఅండ్ పీఆర్ కమీషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని చిన్న,మధ్యతరహా పత్రికలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఈ ధోరణి సరైంది కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా చిన్న, మధ్య తరహా పత్రికలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఇచ్చిన ప్రకటనలకు సంబంధించిన బిల్లుల బకాయిలను ఇంతవరకు చెల్లించకుండా జాప్యం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు అడ్వర్టైజ్మెంట్లు సక్రమంగా ఇవ్వకుండా, మరోవైపు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్లకు బిల్లులు ఇవ్వకుండా జర్నలిస్టులను, పత్రికల నిర్వహకులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ అణిచివేత ధోరణి వల్ల పత్రికల ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికల ప్రకటనల కోసం బడ్జెట్ ఉన్నప్పటికీ పిరియాడికల్స్,చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తుందని, అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కేవలం కొన్ని పెద్ద పత్రికలకు, యాడ్ ఏజెన్సీలకు మాత్రమే పెద్ద పీట వేసి సకాలంలో వాటికి బిల్లులు చెల్లిస్తూ, చిన్న మధ్య తరహా పత్రికలకు పెండింగ్ పెడుతున్నారని ఆరోపించారు. పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ నుండి రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

## సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: క్రాంతి జ్యోతి సావిత్రి బాయ్ పూలే వర్ధంతి సభను లకిడికాపూల్ లోని మీడియా సెంటర్లో లో బీషసీ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమం లో అల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ జె పూర్ణ చంద్ర రావు నివాళులు అర్పించి మాట్లాడుతూ దేశం లో బహుజన మహిళా లకు విద్యా అవసరం అనీ గుర్తించి వారి కోసం విద్యా ను నేర్పించింది సావిత్రి బాయ్ పూలె మహాత్మా జ్యోతి బా పూలె అనాడే బీసీ ఎస్ ర్ మహిళా లతో పాటు బ్రాహ్మణ మహిళకు కూడా విద్యా ను అందించాలన్న లక్ష్యంతో ముందు తన సతీమణి అయిన సావిత్రి బాయ్ పూలె కు చదువు నేర్పించి బహుజన మహిళా లకు ఆమె ద్వారా విద్యా ను అందిచడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని సావిత్రి బాయ్ పూలె జయంతి రోజున నిర్వహించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. బీసీ సమాజ్ అధ్యక్షుడు ప్రముఖ జర్నలిస్ట్ సంగెం సూర్యారావు మాట్లాడుతూ ఆనాడు క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే అనుసరించిన విధానాల వల్లనే అనేక సంస్కరణలు రావడానికి కారణాలయాయని అన్నారు.... వారు సమాజానికి అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. ఈ సమావేశంలో రజక సంఘం అధ్యక్షులు గోపి, బహుజన నాయకులు రజక నారాయణ.. బీఎస్పీ నాయకులు లక్ష్మణ్.. ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ నాయి, బీసీ సమాజ్ నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, నాయి సంతోష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# యాదగిరిగుట్ట హుండీ కాసుల గలగల

● రూ.కోటి 86 లక్షల నగదు.. ● లక్ష్మీనరసింహ స్వామి కి డాలర్ల పంట
● కిటకిటలాడిన విదేశీ కరెన్సీ ● గతంతో పోలిస్తే రికార్డు స్థాయిలో ఆదాయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ తిరుపతిగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రసిద్ధి . హైదరాబాద్ నగరానికి అతి దగ్గరలో తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రంగా ఉన్న ఈ ఆలయాన్ని ప్రతి నిత్యం వేల సంఖ్యలో భక్తులు సందర్శిస్తుంటారు. ఆలయ పునర్నిర్మాణం తర్వాత భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. అందుకు తగ్గట్లుగానే దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సాధారణ రోజుల్లోనూ రికార్డు స్థాయిలోనే...**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆదాయం రికార్డు స్థాయిలో సమకూరింది. గత 28 రోజులకు సంబంధించి భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్న కానుకలను మంగళవారం దేవస్థాన అధికారులు లెక్కించారు. ఈ లెక్కింపులో స్వామివారికి భారీగా నగదుతో పాటు బంగారం, వెండి విరాళాలు అందినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భవాని శంకర్ ప్రకటనలో తెలిపారు.

**రూ.కోటి 86 లక్షల నగదు..**

గత 28 రోజుల కాలానికి గాను హుండీ ద్వారా మొత్తం రూ. 1,86,44,511 (ఒక కోటి ఎనభై ఆరు లక్షల నలభై నాలుగు వేల ఐదువందల పదకొండు రూపాయలు) నగదు ఆదాయం లభించింది. స్వామి వారి బ్రహ్మోత్సవాలు కావడంతో భక్తుల రద్దీ పెరగడంతో ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. స్వామివారికి 57.500 గ్రాముల మిశ్రమ బంగారం, 2 కిలోల 750 గ్రాముల మిశ్రమ వెండిని సమర్పించారు. కొండపై ఉన్న హుండీ లెక్కింపు హాల్‌లో సిబ్బంది, బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ లెక్కింపు ప్రక్రియ జరిగింది. కాగా, గత కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో యాదగిరి నర్సన్నను దర్శించుకున్నారు. దీంతో రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరింది. అన్ని రకాల ఆదాయ మార్గాల ద్వారా ఆలయానికి రూ. 18.03 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో తెలిపారు.



**కిటకిటలాడిన విదేశీ కరెన్సీ..**

యాదగిరి నరసింహుడికి విదేశీ భక్తుల తాకిడి కూడా పెరిగినట్లు హుండీ ఆదాయం స్పష్టం చేస్తోంది. అమెరికా: 329 డాలర్లు, వియత్నాం: 3,01,000 డోంగ్స్, హాంకాంగ్: 510 డాలర్లు, కెనడా: 160 డాలర్లు, ఇంగ్లాండ్ (40 పౌండ్స్), ఇండోనేసియా (1000), సౌత్ ఆఫ్రికా (50), ఆస్ట్రేలియా, యూరోప్, మలేషియా వంటి పలు దేశాల కరెన్సీ నోట్లు హుండీలో లభించినట్లు అధికారులు వెల్లడించారు.

# ఇప్పపూల సారాతో తెలంగాణ బ్రాండ్‌ను క్రియేట్ చేయాలి

● తద్వారా ప్రభుత్వానికి, ఆదివాసీలకు లక్షల కోట్ల ఆదాయం వస్తుంది
● ఇప్పటికీ దీనికి ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ ఉంది ● జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని, అడవుల్లో సహజంగా దొరికే ఇప్పపూలతో తయారు చేసే సారాను ప్రమోట్ చేయాలని మాత్రమే కోరుతున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పపూలతో తయారు చేసే సారాతో తెలంగాణ బ్రాండ్ ను క్రియేట్ చేయాలని, తద్వారా అటు ప్రభుత్వానికీ ఇటు ఆదివాసీ, గిరిజనులకు కూడా భారీ ఎత్తున ఆదాయం వచ్చేలా చూడాలని తాను ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. ఇప్పపూల సారా అనేది తన వ్యక్తిగత ఆలోచన అని, కేవలం తాను గిరిజనుల కోసమే దీని గురించి అసెంబ్లీలో మాట్లాడాలని నిర్ణయించుకున్నానని వివరించారు.
115 ఏళ్ల నుంచి సారా తయారీ ఉంది. జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో మంగళవారం అనిరుధ్ రెడ్డి విలేఖరులతో మాట్లాడారు. తాను సారాపై చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. ఇప్పపూలతో సారా తయారు చేయడం అనేది 5వేల ఏళ్ల క్రితం నుంచే మన దేశంలో ఉందని, అయితే బ్రిటీష్ వాళ్లు మన దేశానికి వచ్చిన తర్వాత వారు తయారు చేసే మద్యాన్ని అమ్ముకోవడానికి ఇప్పసారా తయారీని బంద్ చేయించారని చెప్పారు. గతంలో ఇప్పసారా తాగిన వాళ్లు 115 ఏళ్ల వరకూ బతికే వారని, అయితే ఇప్పుడు తాగుతున్న మద్యం కారణంగా 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం గురించి తాను ఎంతో పరిశోధన చేసిన తర్వాతనే ఈ విషయాలపై మాట్లాడుతున్నానని తెలిపారు. విదేశాల్లో మన ఇప్పపూల తరహాలోనే తయారు చేసి టకీలా అనే సారా తయారు చేసే దేశం లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోందని, అలాగే చైనా, జపాన్ లు కూడా తమ సాంప్రదాయపు మద్యాన్ని తయారు చేసి ప్రపంచ వ్యాప్తంగా అమ్ముతున్నాయని అన్నారు. అదే విధంగా సాంప్రదాయకమైన ఇప్పసారాను కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రమోట్ చేయడం ద్వారా మన రాష్ట్రానికి కూడా లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదించి పెట్టాలని, దాని ద్వారా ఆదివాసీ, గిరిజనులు కూడా ప్రతి యేటా లక్షల రూపాయల ఆదాయాన్ని సంపాదించుకోవాలన్నదే తన లక్ష్యమని వివరించారు.

**ఇప్పసారికు ప్రపంచ వ్యాప్తంగా ఒక గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్**

ఇప్పసారాకు ప్రపంచ వ్యాప్తంగా ఒక గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావాలన్నదే తన ఆలోచన అని అనిరుధ్ రెడ్డి చెప్పారు. బెల్టుషాపులను అరికట్టడంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. తాను ఇప్పసారా గురించి మాత్రమే మాట్లాడితే కొన్ని మీడియా సంస్థలు వాటికి మసాలాలు జోడించి తాను సారా ప్రభుత్వమే అమ్మాలని, సారా దుకాణాలు మళ్లీ తెరవాలని చెప్పినట్లుగా ప్రచారం చేశాయని వాటిలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఆయన వెంట జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బద్మి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, మినాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల ప్రభుత్వాస్పత్రి స్థాయి వంద పడకలకు పెంపు**

జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో పడకల సంఖ్యను 50 నుంచి 100 కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గతంలో జడ్చర్ల ఆస్పత్రిలోని పడకల సంఖ్యను 50 కు తగ్గిస్తూ గత ఏడాదిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అయితే పడకల సంఖ్యను తగ్గించిన కారణంగా ఆమేరకు ఆస్పత్రికి కేటాయించే సిబ్బంది, సౌకర్యాలు కూడా తగ్గిపోతాయని ప్రజల్లో ఆందోళన వ్యక్తమైన నేపథ్యంలో ఈ విషయాన్ని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. దీంతో ప్రభుత్వం జడ్చర్ల (బాదేపల్లి) ఆస్పత్రిలో పడకల సంఖ్యను 50 నుంచి 100 కు పెంచుతూ వైద్యవిధాన పరిషత్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. బాలానగర్ సీహెచ్ సీ లో పడకల సంఖ్యను గతంలో 30 నుంచి 23 కు తగ్గించగా దీన్ని కూడా మళ్లీ 30 పడకలకు పెంచుతూ ప్రభుత్వం వైద్యవిధాన పరిషత్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

**ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..!**

తాను హామీ ఇచ్చిన విధంగానే ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇచ్చే పరిహారాన్ని పెంచామని ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ఎవరైనా అడ్డుకుంటే తాను ఊరుకోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. అవార్డు పాసైన తర్వాత పరిహారాన్ని పెంచిన దాఖలాలు ఎక్కడా లేవని కానీ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రత్యేకంగా ఉదండాపూర్ నిర్వాసితులకే పరిహారాన్ని పెంచారని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడాను చూపించి, సింగిల్ ఫ్యామిలీకి రూ.6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ.16 లక్షలు పరిహారంగా నిర్ణయించారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల విషయంలో ఇలాంటి తేడాలుచూపించలేదన్నారు.
ప్రస్తుతం తమ ప్రభుత్వం సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడా లేకుండా అందరికీ ఒకే పరిహారంగా రూ.18 లక్షలు ప్రకటించిందని తెలిపారు. దీంతో నిర్వాసితులకు రూ. 2 నుంచి రూ.12 లక్షల దాకా అదనపు పరిహారం లభిస్తుందన్నారు. ఇదివరకే పరిహారం మొత్తాలను అందుకున్న వల్లూరు, వల్లూరు తాండాలకు కూడా పెంచిన అదనపు పరిహారాన్ని ప్రభుత్వం అందించనుందని చెప్పారు. పెంచిన పరిహారం కోసం అదనంగా రూ.146 కోట్లతో కలిపి మొత్తం రూ.374 కోట్ల మొత్తాన్ని రెండు నెలల్లోపుగా నిర్వాసితులకు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదనపు పరిహారం కోసం విడుదల చేసిన జీవో నెంబర్.1 కేవలం ఉదండాపూర్ నిర్వాసితులకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని వెల్లడించారు. ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంపు సమస్య పరిష్కారమైన నేపథ్యంలో పనులు సాఫీగా కొనసాగించడానికి అందరూ సహకరించాలని కోరారు.

# హైడ్రా పనితీరుతో చెరువులకు మహర్దశ

● సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై హర్షాతి రేకాలు
● నల్ల చెరువు సుందరీకరణతో శభాష్ అంటున్న ప్రజలు
● సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టీపీసీసీ సభ్యులు అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ (హైడ్రా) చర్యలతో ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది. జననివాసాలకు దగ్గరగా ఉండడంతో కొంతమంది కబ్జాదారులు ప్లాట్ల పేరుతో చెరువు స్థలాన్ని కబ్జా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలను తొలగిస్తూ చెరువుల పునరుద్ధరణ కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రతిష్టాత్మక నల్లచెరువులో పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా చెరువును అందంగా హైడ్రా తీర్చిదిద్దింది. దీంతో స్థానిక ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది. చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుందని చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆక్రమణలు తొలగించి, కాలుష్యం నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు – పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందించారు. అంతేగాక స్థానిక సమస్యలపై వినతి పత్రాలు కూడా సమర్పించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్‌పల్లి హైదరాబాద్‌లోని అత్యంత శక్తివంతమైన నియోజకవర్గాలలో ఒకటి మరియు విద్యార్థులు మరియు ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రధాన విద్యా కేంద్రం నివాస కేంద్రంగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిందని. అదనంగా, వేలాది మంది ప్రయాణికులు కూకట్‌పల్లి నుండి ఐటీ కారిడార్‌కు, ముఖ్యంగా హైటెక్ సిటీకి ప్రతిరోజూ ప్రయాణిస్తారు, ఇది మెరుగైన పౌర మౌలిక సదుపాయాలు మరియు కనెక్టివిటీ అవసరమయ్యే ముఖ్యమైన పట్టణ జోన్‌గా మారుతుంది అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత నివసిస్తున్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్‌నెస్ మౌలిక సదుపాయాలతో కూడిన చక్కటి సముచిత క్రీడా సముదాయాన్నిఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తుందన్నారు. భారీ వర్షాలు మరియు వర్షాకాలంలో కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాలలోని అనేక నాలాలు పొంగిపొర్లుతాయి, ఇది సమీప నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టిస్తుందని వరదల ప్రమాదాలను కలిగిస్తుందన్నారు. కంచె మరియు చెత్త నివారణ వ్యవస్థలతో పాటు శాశ్వత =జజ రిటైనింగ్ గోడల నిర్మాణం వ్యర్థాలను డంపింగ్ చేయకుండా నిరోధించడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి మరియు చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సహాయపడుతుంది అన్నారు. హుస్సేన్ సాగర్ కు దారితీసే దిగువ కనెక్టివిటీ వరకు నాలా డ్రైనేజీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని మరియు సరిగ్గా అభివృద్ధి చేయాలని, ఇది భారీ వర్షాలు మరియు వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహాన్ని మరియు సమర్థవంతమైన విపత్తు నిర్వహణను నిర్ధారిస్తుంది అన్నారు. కూకట్‌పల్లి మరియు హైటెక్ సిటీ మధ్య ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారు. సిగ్నల్ రహిత కారిడార్‌లను అభివృద్ధి చేయడం, రోడ్డు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రధాన జంక్షన్‌లను మెరుగుపరచడం మరియు ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను విస్తరించడం వలన ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. వేలాది మంది ఉద్యోగులు, ప్రయాణికులకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడానికి ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడానికి, పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలు కూకట్‌పల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం వలన నివాసితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత మరియు




సీనియర్ సిటిజన్లకు చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో గతంలో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కేటాయించి, ఆ తర్వాత ఆ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్న ఉడాసిన్ ముట్‌కు చెందిన భూమిని స్థానిక సమాజ ప్రయోజనం కోసం ఒక పెద్ద పబ్లిక్ ఎకో పార్క్ మరియు వినోద గ్రీన్ స్పేస్ అభివృద్ధి కోసం పరిగణించాలని అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల జనాభాను పరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతికతలు, ఉపాధి ఆధారిత శిక్షణ మరియు వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు సాధికారత కల్పిస్తుంది మరియు ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి మరియు అభివృద్ధిలో కూకట్‌పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించింది. మీ దార్శనిక నాయకత్వంతో ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తాయి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయి మరియు కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సైతం కృషి చేస్తున్నారు. నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వస్తే ప్రజలు పేదరికం నుండి దూరమవుతారన్నది ఆ పార్టీ శ్రేణుల అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



# కలర్స్

LIFE IS A RAINBOW

# పది పరీక్షలకు వేళాయె

## సెల్ ఫోన్ - సామాజిక మాధ్యమాలకు దూరం ఉంటేనే ఫలితం

## పరీక్షా కేంద్రంలోనూ ప్రశాంత మనసు ప్రధానం

## లక్ష్య నిర్దేశనంతో ఆత్మవిశ్వాసంతో జవాబులు రాయటం ముఖ్యం



**పరీక్షలంటే కాస్త ఆందోళన, ఒత్తిడి సహజం. ఒక స్థాయిలో ఒత్తిడి ఉండటం అవసరం కూడా, అదే చోదకశక్తిగా పనిచేసి పరీక్షలకు సన్నద్ధం చేస్తుంది. పరిధి దాటినప్పుడే సమస్య గా మారుతుంది. ఒత్తిడి అధిగమించడానికి ఏకాగ్రత అవసరం, నేటి విద్యార్థులలో అది పుష్కలంగా ఉంది,అయితే దానిని పూర్తిగా చదువు మీద కేంద్రీకరించాలి. మీరు గమనించండి, ఏ పరీక్ష అయిన భయపడిన దానికంటే సులువుగానే ఉంటుంది. పరీక్షల ఒత్తిడి అధిగమించి విజేతలవడం ఎలాగో చూద్దాం..**

పరీక్షలకు ముందు రోజుల నుంచి పూర్తిగా పరీక్షలపైనే దృష్టి నిలపాలి. టి.వీ ,క్రికెట్, ఫోన్, సోషల్ మీడియా,అనవసర బాతాఖానిలకు దూరంగా ఉండాలి. పరీక్షలకు చదివేటప్పుడు పరిసరాలు ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. విద్యార్థులు చరవాణిని అధికంగా చూస్తే ఏకాగ్రత, మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారు. చదివినవి గుర్తుండాలంటే పరీక్షల సమయంలో ఫోన్‌కు దూరంగా ఉండటం ఉత్తమం. వారి ముందు రీల్స్ చూడటం, గేమ్స్ ఆడటం చేయరాదు.మొబైల్‌కు కేటాయించే సమయాన్ని చదువుకునేందుకు ఉపయోగిస్తే పరీక్షలు సులభంగా రాయొచ్చు. స్క్రీన్ ఎక్కువగా చూడటంతో కళ్లు అలసిపోయి, చురుకుదనం తగ్గి ఏకాగ్రత కోల్పోతారు. పుస్తకాలు చదవడం, కొంత సమయం ధ్యానం చేయడం మంచిది.సందేహాల నివృత్తి, కొత్త విషయాలు నేర్చుకోవడం, తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే చరవాణి ఉపయోగించాలి.

### తగినంత నిద్ర వున్నపుడే

ఏకబిగిన గంటల తరబడి కదలకుండా చదవనక్ఖర లేదు. గంట,రెండు గంటలు చదివిన తర్వాత పది నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి,ఇది చదివిన అంశాల స్థిరీకరణకు దోహదపడుతుంది. పరీక్షల సమయంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు తో కూడిన సమతుల ,పోషకఆహారం తీసుకోవాలి.జంక్ ఫుడ్స్,వేపుళ్ళు,మసాలా అధికంగా ఉండే మాంసాహారానికి దూరంగా ఉండాలి.మంచినీరు,పండ్లు బాగా తీసుకోవాలి.ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి. కనీసం ఆరు గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. రాత్రంతా చదవడానికి ప్రయత్నం చేయరాదు. దానివలన ఫలితం ఉండదు. తగినంత నిద్ర వున్నపుడే చదివిన అంశాలు మెదడులో స్థిరపడతాయి.

### ఒక్కో పరీక్షకు 3-5 రోజుల విరామం..

విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఉండేందుకు సీబీఎస్ఈ తరహాలో పరీక్షలకు మధ్య విరామాన్ని పెంచారు. పరీక్షల మధ్య మూడు నుంచి అయిదు రోజుల సమయం ఉంది. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా మరోసారి సాధన చేసుకునేందుకు అవకాశం ఉంది. కష్టం అనుకున్న అంశాలు మరోసారి గుర్తు చేసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పరీక్షలంటే భయం సహజం. ఫలితంగా పిల్లల్లో ఒత్తిడి పెరుగుతుంది. ప్రణాళికతో చదివితే విజయం సొంతమవుతుంది.

### లక్ష్యం నిర్దేశించుకోండి:

మీరు సాధించాలనుకున్న లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకోండి. ప్రతి రోజూ కనీసం 550 పదాలు అభ్యసించే మార్గాలను రూపొందించుకొని చదువుకు ప్రాధాన్యం ఇవ్వండి. విద్యార్థులు పరీక్ష ముందు రోజు మరింత ప్రశాంతంగా ఉండి సాధ్యమైనంత వరకు చదివాను,ఇవన్నీ చక్కగా వ్రాయగలను అని ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం కావాలి. చదివిన అంశాలలో ముఖ్యమైన విషయాలను ,కష్ట మనిపించిన అంశాలను, సూత్రాలను, పటం భాగాలను మరోసారి మననం చేసుకొని ప్రశాంతంగా రాత్రి పది గంటల కల్లా నిద్రపోవాలి. పరీక్షరోజు తెల్లవారు జామున లేచి మరోసారి ముఖ్యమైన అంశాలను రివిజన్ చేసుకోవాలి.



### పరీక్షా సమయంలో...


పరీక్ష కేంద్రములో వినయంగా, మర్యాదగా వ్యవహరించాలి. నిశ్శబ్దంగా ఉండాలి. ఇన్విజిలేటర్ సూచనలను విని,పాటించాలి,ఓ.ఎం.ఆర్ షీట్ పై మీ వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఓ.ఎం.ఆర్ పై మెయిన్ ఆన్సర్ బుక్ నెంబర్ రెండు చోట్ల గుండ్రంగా, సుస్పష్టం గా వ్రాయాలి.నిర్దేశించిన స్థలంలో విద్యార్థి సంతకం చేయాలి.ఇన్విజిలేటర్ కూడా సంతకం చేసేటట్లు చూసుకోవాలి. ప్రశ్నపత్రం ఇచ్చిన తర్వాత మొత్తం ప్రశాంతంగా ,రెండుసార్లు చదవాలి,రెండవసారి చదివేటప్పుడు బాగా వచ్చిన అంశాలను గుర్తించాలి. బాగా వచ్చిన ప్రశ్నలు సెక్షన్ నెంబర్, ప్రశ్న నెంబర్ స్పష్టంగా రాస్తూ జవాబులను వ్రాయాలి. ప్రశ్న పత్రంలోని సూచనలకు అనుగుణంగా ,ఏ సెక్షన్ లో ఎన్ని జవాబులను వ్రాయాలో చూసుకొని వాటికి అనుగుణంగా సమయ విభజన చేసుకొని జవాబులను వ్రాయాలి. పరీక్ష రాస్తున్నపుడు ప్రక్కవారు ఏమి చేస్తు న్నారో ,ఎదుటివారు ఏమి చేస్తున్నారో అని చూడటం మాని పరీక్ష హాల్ లో మీరొక్కరే ఉన్నారనుకొని భావిస్తూ ఏకాగ్రత తో పరీక్షలు వ్రాయాలి. అంతా వ్రాసిన తరువాత మరోసారి జవాబులను సరిచూసుకోవాలి, అదనపు జవాబుపత్రాలను,గ్రాఫ్ లను వరుస క్రమంగా కట్టాలి.ఇంకా సమయం ఉంటే ఛాయిస్ లోని ప్రశ్నలను వ్రాయాలి.¬ ౦౦డింటిలో వేనికి ఎక్కువ మార్కులు వస్తే అవి పరిగణనలోకి తీసుకొంటారు. చివరి బెల్ కొట్టిన తర్వాత పేపర్ ఇచ్చి ఇన్విజిలేటర్ కు కృతజ్ఞతలు చెప్పిరావాలి. పరీక్ష రాసిన తర్వాత దానిపై ఇక చర్చలు జరుపరాదు, భోజనం చేసి, కాస్త విశ్రాంతి తీసుకోని మరుసటి రోజు పరీక్షలకు మరింత సమర్ధవంతంగా సిద్ధం కావాలి.

### ఆత్మవిశ్వాసం :

“నేను సాధించగలను” అనే నమ్మకం మీలో ఉండాలి. భయం లేకుండా ధైర్యంగా పరీక్షలకు హాజరవండి. పరీక్ష రోజుల్లో పాఠ్యాంశాలను మళ్లీ చదవకుండా ఇది వరకు మనం చదివిని అంశాలను మాత్రమే చదవాలి. కొత్త అంశాలకు వీలైనంత దూరంగా ఉండాలి. చదివేక్రమంలో కొన్నిసార్లు సహచర విద్యార్థులతో క లి ని పాఠ్యాంశాలపై బృంద చర్చలు జరపాలి.

### చదువుతో పాటు విశ్రాంతి ముఖ్యం :

విద్యార్థులు చదువుకునే సందర్భంలో సిలబస్‌ను ఓసారి చెక్ చేసుకోవాలి. పుస్తకాలతో చెలిమి చేస్తూ సందేహాలున్న పాఠ్యాంశాలను ఎక్కువసేపు చదవాలి. సులువుగా అనిపించిన అంశాలకు తక్కువ సమయం కేటాయించాలి. గంటల తరబడి చదవకుండా మధ్యలో కాస్త ఆరుబయట తిరుగుతూ విశ్రాంతి తీసుకోవాలి. ప్రతి రోజు ఉదయం 5 గంటలకు లేచి ప్రశాంత మనసుతో చదివితే ప్రతి అంశం గుర్తుండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చదివిన అంశాలు గుర్తుండాలంటే విద్యార్థులు నిద్ర, ఆహారం విషయంలో నిర్లక్ష్యం చేయరాదు. సరైన వేళల్లో ఆహారం తీసుకోవాలి. రోజూ 6 నుంచి 8 గంటలు నిద్రపోవాలి. ఉదయం, సాయంత్రం కనీసం పది నిమిషాలు ధ్యానం లేదా దైవప్రార్థన చేసుకోవాలి. ఇవి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి.




### ఆ సమయం కీలకం :

దీనితో పాటు ఉదయం లేచిన సమయం నుంచి మధ్యాహ్నం వరకూ చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించాలి. మధ్యాహ్నం గంట వరకు పడుకోవాలి. ఇలా చేయడం ద్వారా శరీరానికి నూతనోత్సాహం వస్తుంది. మళ్లీ చదువుకునేందుకు ఇది ఎంతగానో సహాయపడుతుంది. రాత్రి 9 దాటితే నిద్రపోవడం ఉత్తమం. ఉదయం వీలైనంత త్వరగా నిద్ర లేవడానికి ఇది సహకరిస్తుంది. ఉదయం లేచే సమయంలో అంతా నిశ్శబ్దంగా ఉంటుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇలా అనేక అనుకూల పరిస్థితులు ఉన్నందున ఈ సమయంలో చదుకునే అంశాలు చక్కగా గుర్తుంటాయి. సమతుల్య ఆహారం తీసుకోండి. సరైన నిద్ర తీసుకోండి. ధ్యానం చేయడం ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచుకోండి.



### తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత :

విద్యార్థులకు ఈ పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా నిలవాలి. పిల్లలు చదివే తీరు, వారి గ్రాహకశక్తి, మేధా సంపత్తిని అంచనావేయాలి. ఇతర విద్యార్థులతో పోల్చవద్దు. ప్రాక్టీస్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని వాటిని చూసి ఓ అంచనాకు రావద్దు. వీటి ఆధారంగా పిల్లలను నిందించవద్దు. దీనికి బదులు తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులకు చదువుపై ఆసక్తి కలిగేలా మార్గనిర్దేశం చేయాలి. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఇంట్లో సరైన వాతావరణం కల్పించి,ఒత్తిడి, ఆందోళన కలిగించకుండా చూడాలి, ప్రోత్సాహక వాతావరణం ఉండేలా చూడాలి. ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గమనించి వాటిపై మరింత శ్రద్ధ పెట్టేలా చూడాలి. పిల్లలు చదువుకునే సందర్భాల్లో ఏవైనా సందేహాలు వస్తే వాటికి సమాధానాలు చెప్పి వారిని ఉత్తేజపరచాలి. తెలియకపోతే ఉపాధ్యాయులను సంప్రదించమని సలహా ఇవ్వాలి. పరీక్షల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆనందం, బాధ కలిగించే ఘటనలకు వారిని దూరంగా ఉంచాలి. లేదంటే వారి దృష్టి వినోదాలపై మరలుతుంది. దీనితోపాటు పరీక్షలు జరిగే రోజుల్లో విందులు, శుభకార్యాలకు దూరంగా ఉంచాలి.

### ఈ జాగ్రత్తలు పాటించండి :

మార్కెట్‌లోని లభించే చిరుతిళ్లు, నూనెలో వేయించి ఆహారాలు తీసుకోవడం, మసాలా దినుసులు, ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్‌లు వంటివాటికి వీలైనంత దూరంగా ఉండాలి. ఇంట్లో ఆహారాన్నే తినాలి. పండ్లు ఎక్కువగా తీసుకోవాలి.
వీలైతే ఉదయం కాసేపు యోగా, సాయంత్రం ధ్యానం వంటివి చేయడంతో మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

### ఆరోగ్యం మహాభాగ్యం :

పరీక్షల కోసం కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో.. అలా చదివిన చదువు గుర్తుండి పోవా లంటే.. తినే ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మిగతా సందర్భాల్లో మాదిరి పరీక్షల ముందు కూడా ఇష్టమొచ్చినట్లు తింటే అవి మెదడు, మనసు, శరీరం పైన ప్రభావం చూపి.. కొన్నిసార్లు ఇబ్బందికర పరిస్థితులను కలగజేస్తాయి. అందుకే పరీక్షల వేళ ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. తేలికగా జీర్ణం అయ్యే పదార్థాలు తీసుకోవాలి. పరీక్షల వేళ కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే.. జ్ఞాపకశక్తి పెరిగి ఎగ్జామ్స్‌లో మంచి మార్కులు సాధించే అవకాశం లభిస్తుంది.

**ఆకుకూరలు:** పరీక్షల వేళ ఆకుకూరలు తింటే చాలా మంచిది. మరీ ముఖ్యంగా పాలకూర వంటివి తీసుకుంటే వీటిలో ఉండే విటమిన్ కే, లూటిన్, ఫోలేట్ వంటివి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి.

**బెర్రీలు, పండ్లు:** పరీక్షల సమయంలో బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్ వంటి పళ్లు తింటే మంచిది. వీటిలో జ్ఞాపకశక్తిని పెంచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

**గింజలు, విత్తనాలు:** బాదం, వాల్‌నట్స్, గుమ్మడి గింజల్లో మెదడుకు కావలసిన విటమిన్ ఇ తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కనుక పరీక్షల వేళ తప్పకుండా వీటిని తినాలి.

**గుడ్లు:** గుడ్లలో కోలిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరుకు ఎంతో ముఖ్యం. అందుకే పరీక్షల వేళ ప్రతిరోజూ కచ్చితంగా గుడ్డు తినాలి.

డార్క్ చాక్లెట్, కాఫీ: పరీక్షల వేళ మితంగా కాఫీ తాగొచ్చు. కాఫీ ఏకాగ్రతను పెంచితే, డార్క్ చాక్లెట్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

**చేపలు:** సాల్మన్ వంటి చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి, ఇవి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**నీరు, ద్రవ పదార్థాలు:** వేసవి కాలం ప్రారంభం అయ్యింది. విపరీతమైన ఎండ కాస్తుంది. ఇలాంటి వేళ శరీరం డీహైడ్రేట్ కాకుండా చూసుకోవాలి. అందుకే తరచుగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకుంటుండాలి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచి మెదడును చురుకుగా ఉంచుతాయి.



**బ్రేక్ ఫాస్ట్ తప్పనిసరి:** పరీక్ష రోజున ఉదయం పోషకాహారం తీసుకోవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది.

**చక్కెర పదార్థాలు వద్దు:** అధిక చక్కెర ఉన్న ఆహారాలకు బదులుగా ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే మంచిది.

**నిద్ర:** రాత్రిపూట సరిపడా నిద్ర పోవడం అనే అలవాటు.. జ్ఞాపకశక్తిని పదిలపరుచుకోవడానికి సహాయపడుతుంది.

**నూనె పదార్థాలు,** బయట ఆహారం వద్దు: పరీక్షల వేళ నూనెలో వేయించిన పదార్థాలు, పిజ్జాలు, బర్గర్ల వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇంట్లో తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.

**రాపర్తి ప్రసాద్ - 92474 56702**

---


### పరీక్షా కేంద్రాన్ని ముందు రోజే చూసుకోండి



పరీక్షలకు ముందు రోజు కుటుంబ సభ్యులు ఎవరైనా వెళ్లి పరీక్ష కేంద్రం ఎక్కడ ఉంది, ఎంత దూరంలో ఉంది,రవాణా సౌకర్యాలు, ట్రాఫిక్ సమస్యలు, చేరుకోవడానికి ఎంత సమయం పడుతుంది అన్నిటినీ తెలుసుకోవాలి.పరీక్షల కు కనీసం అరగంట ముందుగా చేరుకొనేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలి. దీని వల్ల అనవసర ఆందోళనలు నివారించవచ్చును. రూమ్ నెంబర్ ,కేటాయించిన స్థలం చూసుకొని,అక్కడే ప్రశాంతంగా కళ్ళు మూసుకొని ,దీర్ఘంగా శ్వాస తీసుకొని వదులుతూ ధ్యానం చేసుకోవాలి.అనవసర సంభాషణలు, చివరి నిమిషం వరకు చదవటం చేయరాదు, దీని వల్ల ప్రయోజనం ఉండదు,పైగా అనవసర ఆందోళన కలుగుతుంది.సాధారణంగా, సౌకర్యవంతంగా వుండే కాటన్ దుస్తులు ధరించాలి. అద్దంలో చిరునవ్వుతో అల్ ద బెస్ట్ చెప్పుకోవాలి. స్కూల్ యూనిఫామ్, ప్రకాశవంతమైన, కొట్టొచ్చినట్లు వుండే,అత్యాధునిక వేషధారణ తో పరీక్ష కు వెళ్లరాదు. అల్పాహారం తీసుకొని పరీక్ష హాల్టికెట్,పెన్,పెన్సిల్,పాడ్, స్కేల్, ఏరాసర్ ,వాటరుబాటిల్ తో కేంద్రానికి చేరుకోవాలి.

---

### అద్భుత చేతిరాత



పరీక్షల్లో స్పష్టంగా, శుభ్రంగా వ్రాయండి. మంచిగా రాస్తే పేపర్ వాల్యూయేషన్ సమయంలో సులభంగా అర్థం చేసుకుంటారు. చాలా మంది విద్యార్థులు పరీక్షల కు బాగా ప్రిపేర్ అవుతారు. ఎలాంటి కఠినమైన ప్రశ్నలు ఇచ్చినా రాసేందుకు సిద్ధమవుతారు. కానీ చేతిరాత మాత్రం అంతంత మాత్రమే ఉంటుంది. ఫలితంగా వారు రాసింది పేపర్ దిద్దేవారికి అర్థం కాకపోవడంతో వారు పడిన శ్రమకు తగిన గుర్తింపు లేకుండా పోతుంది. దీనివల్ల తక్కువ మార్కులు వస్తుంటాయి. అందుకే ఎక్కువ మార్కుల సాధనకు అందమైన చేతిరాత అతిముఖ్యం. కొంతమంది విద్యార్థులు ఆన్సర్ షీట్‌లో మొదటి నుంచి చివరి వరకు కొంచం కూడా ఖాళీ విడిచిపెట్టకుండా మొత్తం రాసేస్తుంటారు. దీనివల్ల ఎంత కష్టపడి రాసినప్పటికీ మీ సమాధానపత్రాన్ని దిద్దేవారికి అర్థం కాకపోయే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల అన్ని ప్రశ్నలకు ఆన్సర్ రాసినప్పటికీ అనుకున్న ఫలితం రాలేదని, ఆ తర్వాత తెలిసినప్పటికీ ఉపయోగం ఉండదు.అందువల్ల సమాధానపత్రంలో ఎడమ, కుడి భాగంలో కొంచెం ఖాళీ వదిలి మధ్యలో అర్థమయ్యేవిధంగా సమాధానాలను రాసుకోవాలి. రెండు పదాలు, రెండు వాక్యాల మధ్య స్వల్ప దూరాన్ని పాటించాలి. అదేవిధంగా మీరు రాసిన సమాధానం పేరాలుగా విడదీసి రాయడం మంచిది. దీనివల్ల పేపర్ మూల్యాంకనం చేసేవారికి సులభంగా అర్థం అవుతుంది.

**అక్షరాలన్నీ ఒకే సైజులో :** కొంతమంది విద్యార్థులు అక్షరానికి మరో అక్షరానికి మధ్య పొంతన లేకుండా రాస్తుంటారు. ఒక అక్షరం పెద్దగాను, మరోటి చిన్నగా రాసేస్తుంటారు. ఇలా చేయడం వల్ల సమాధానపత్రం మూల్యాంకనం చేసేవారికి ఇబ్బందిగానే ఉంటుంది. మొదటి నుంచి చివరి వరకూ అక్షరాలన్నీ ఒకే సైజులో ఉండేవిధంగా చూడాలి. ఆన్సర్స్ చదివేవారికి మధ్యలో ఎక్కడా ఆటంకం కలగకుండా చూసుకోవడం ఉత్తమం.

**ప్రత్యేకంగా కనిపించాలి :** హెడ్‌లైన్స్, సబ్‌హెడ్‌లైన్స్, ముఖ్యమైన అంశాలు లాంటివాటిని అండర్‌లైన్ చేయడం మంచిది. దీనివల్ల మూల్యాంకనం చేసేవారికి సులభంగా గుర్తించేలా ఉంటుంది. ఫలితంగా మీకు అధికమార్కులు వచ్చేందుకు అవకాశం ఉంది. ఉదాహరణకు కిరణజన్య సంయోగ క్రియ గురించి రాస్తున్నామనుకోండి. ఆ టాపిక్ గురించిన ముఖ్యాంశాలను అండర్‌లైన్ చేయాలి. దీనివల్ల మూల్యాంకనం చేసేవారికి సదభిప్రాయం కలుగుతుంది.

**దిద్దుబాట్లు వద్దు :** సమాధానపత్రంలో ఒకసారి జవాబు రాసిన తర్వాత మళ్లీ కొట్టేయడం, దిద్దడం లాంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ చేయవద్దు. ఇలా చేయడం వల్ల మీ మార్కులను కోల్పోయే అవకాశం ఉంది. ఒక్కోసారి తప్పనిసరి పరిస్థితుల్లో కొట్టేయాల్సి రావొచ్చు. ఇష్టం వచ్చినట్లుగా అడ్డగీతలు గీస్తే ఆన్సర్ షీట్ చిరిగిపోయే ప్రమాదం ఉంది. ఒక వేళ మీరు రాసిన సమాధానం తప్పని గుర్తిస్తే ఆ పదంపై ఓ చిన్న అడ్డగీత గీస్తే చాలు. అందువల్ల సమాధానం రాసేముందే ఆలోచించి రాస్తే ఇలాంటి సమస్యే రాదు.

**స్పెల్లింగ్ మిస్టేక్స్ లేకుండా :** మీరు రాసే సమాధానంలో ఎలాంటి భాషాపరమైన దోషాలు లేకుండా చూసుకోవాలి. కొంతమంది విద్యార్థులకు గొలుసుకట్టుగా రాసే అలవాటు ఉంటుంది. అందువల్ల తలకట్టు, దీర్ఘాలు, ఒత్తులు ఒకదానితో ఒకటి కలిసిపోయేవిధంగా రాసేస్తుంటారు. దీనివల్ల పూర్తిగా అర్థం కావు. అందువల్ల పదాలు, వాక్యాలు, పేరాల మధ్య అవసరమైనంత మేర ఖాళీవదిలి రాయాలి.

**వేగంగా రాయడమూ ముఖ్యమే :** మీరు రాసే పరీక్ష సమాధానపత్రంలో చేతిరాత అవతలి వారికి అర్థమయ్యేవిధంగా ఉండాలి. అలా అని నెమ్మదిగా రాస్తే కుదరదు. పెన్ను పట్టుకునే విధానం కూడా చేతిరాతపై ప్రభావం చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల పరీక్ష రాస్తున్నప్పుడు నిటారుగా రాసేందుకు ప్రయత్నించాలి.



# సంజు సామ్సన్కు కేరళలో ఘన స్వాగతం



కేరళ కథ ఇప్పుడు కేరళ కనెక్షన్. మరియు మంచి కారణంతో. సంజు సామ్సన్ ఫుట్బాల్ పిచ్చి కేరళలో ముఖ్యాంశాలను తిరిగి వ్రాయడమే కాకుండా, ట20 ప్రపంచ కప్లో అతని ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ ప్రదర్శన కేరళను ఆనందంతో ముంచెత్తింది.ఆదివారం ట20 ఔజలో భారతదేశం విజయం సాధించిన తర్వాత, సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగినప్పుడు, భారతదేశాన్ని ప్రపంచ క్రికెట్ శిఖరాగ్రానికి తీసుకెళ్లడంలో సహాయపడిన స్టార్ను ఆలింగనం చేసుకోవడానికి ఆసక్తిగా ఉన్న తన స్వస్థలం నుండి వేలాది మంది అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు.

విమానాశ్రయంలో ఆనంద సముద్రం విమానాశ్రయ ప్రాంగణం గంటల ముందుగానే అభిమానులతో నిండిపోయింది. పిల్లలు, యువకులు మరియు వృద్ధులతో సహా భారీ సమూహం తమ అభిమాన నటుడిని చూడటానికి వచ్చారు. అతను బయటకు అడుగు పెట్టగానే, జనం "సంజు... సంజు..." అనే ఉరుములతో కూడిన నినాదాలు మరియు "చెట్టా (సోదరుడు)" అనే ఆప్యాయతతో అతన్ని స్వాగతించారు. భారీ జనసమూహం కారణంగా, సంజు విమానాశ్రయం నుండి బయటకు వెళ్ళడానికి ఇబ్బంది పడ్డాడు. గుమిగూడిన మద్దతుదారుల వైపు చేతులు ఊపుతూ మరియు నవ్వుతూ తన కృతజ్ఞతను వ్యక్తం చేశాడు.భావోద్వేగ స్పందన విమానాశ్రయంలో మీడియా మరియు అభిమానులతో మాట్లాడుతూ, భావోద్వేగానికి గురైన సామ్సన్ తన కెరీర్లో ఇది అత్యంత సంతోషకరమైన క్షణం అని అన్నారు. "మీ అందరి ప్రార్థనల వల్లే మేము ఇంత గొప్ప ఫలితాన్ని సాధించగలిగాము. దీనిని నేను గొప్ప బాధ్యతగా భావిస్తున్నాను. మీరందరూ నాకు ఎంతో మద్దతు ఇచ్చారు. వారు నాకు ఇచ్చిన ప్రేమకు అందరికీ ధన్యవాదాలు" అని స్టార్ క్రికెటర్ అన్నారు.అధికారిక స్వాగత స్వాగతం క్రీడర్ను స్వీకరించడానికి విమానాశ్రయంలో ఉన్న వారిలో రాష్ట్ర సాధారణ విద్యా శాఖ మంత్రి వి. శివన్కుట్టి మరియు సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ ఎ.ఎ. రహీమ్ ఉన్నారు. ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు మరియు సాంప్రదాయ పొన్నాడాలు (గౌరవ బంగారు శాలువా)తో స్టార్ను స్వాగతించారు. సామ్సన్ సాధించిన విజయానికి రాష్ట్రం గర్విస్తుందని, రాబోయే రోజుల్లో రాజధానిలో రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రాండ్ అధికారిక స్వాగత కార్యక్రమం జరుగుతుందని మంత్రి శివన్కుట్టి అన్నారు. సంజు సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని వేడుక తేదీ మరియు సమయాన్ని తరువాత ప్రకటిస్తారు.



ఇండియన్ వెల్స్లో

## జొకోవిచ్ నాలుగో రౌండ్



సోమవారం జరిగిన మ్యాచ్లో నోవాక్ జొకోవిచ్ 6-4, 1-6, 6-4 తేడాతో 72వ ర్యాంక్ అమెరికన్ అలెగ్జాండర్ కోవాసెవిచ్పై విజయం సాధించి ఇండియన్ వెల్స్లో నాల్గవ రౌండ్కు చేరుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో కార్లోస్ అల్కరాజ్ చేతిలో ఓడిన తర్వాత తన తొలి టోర్నమెంట్ ఆడుతున్న జొకోవిచ్, సెర్బ్ సూపర్స్టార్ను 16 ఏళ్లతో ఓడించిన 27 ఏళ్ల న్యూయార్కర్ నుండి తాను నిర్వహించగలిగినదంతా సాధించాడు. జొకోవిచ్ తొలి సెట్ను కైవసం చేసుకోవడానికి ముందుగానే బ్రేక్ స్టాండ్ అప్ చేశాడు, కానీ కోవాసెవిచ్ తన గాడిని కనుగొన్నాడు మరియు స్పష్టంగా నిరాశ చెందిన జొకోవిచ్పై రెండవదాన్ని సాధించాడు.జొకోవిచ్ మూడవ గేమ్లో తిరిగి జట్టుకట్టాడు -- చివరకు చివరి గేమ్లో అతనికి అవసరమైన బ్రేక్ను కనుగొన్నాడు."అతను బాగా సర్వ్ చేస్తే మరియు బాక్స్లో తన స్థానాన్ని ఎంచుకుంటే అతన్ని బ్రేక్ చేయడం కష్టమవుతుందని మ్యాచ్లోకి వచ్చేటప్పటికే నాకు తెలుసు" అని జొకోవిచ్ అన్నాడు."ఈరోజు ఆ రిటర్న్లో నా లయ నాకు అంత బాగా అనిపించకపోవచ్చు, కానీ అతను నా జీవితాన్ని చాలా కష్టతరం చేస్తూ, సర్వ్ను తిరిగి ఇస్తున్నాడు."అతను నన్ను పూర్తిగా ఉత్తేజపరుస్తూ, చాలా ఫ్రీ పాయింట్లను పొందాడు."ఈరోజు చివరి రెండు పాయింట్ల వరకు నిజంగా ఎవరి ఆట అయినా. మూడవ ఆటలో అతను కొన్ని మొదటి సర్వ్లను స్ చేసుకున్నాడు, రెండవ సర్వ్లను నాకు చూపించాడు మరియు నేను దానిని ఉపయోగించుకున్నాను. అంతే."ఐదు ఇండియన్ వెల్స్ టైటిళ్లతో జొకోవిచ్ స్విస్ గ్రేట్ రోజర్ ఫెదరర్తో రికార్డును సమం చేశాడు.కానీ సెర్బియన్ సూపర్స్టార్ 2016లో తన చివరి టైటిల్ రన్ తర్వాత కాలిఫోర్నియా ఎడారిలో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకోలేదు మరియు ఇప్పుడు అతను చివరి 16కి తిరిగి రావడానికి మూడు సెట్టర్ల జత ద్వారా వెళ్ళవలసి వచ్చింది.బ్రిటన్ అర్జెంటీనాకు చెందిన ఫ్రాన్సిస్కో సెరుండోలోను 6-1, 7-5 తేడాతో ఓడించిన తర్వాత క్వార్టర్ ఫైనల్స్లో స్థానం కోసం అతను డిఫెండింగ్ ఛాంపియన్ జాక్ డ్రేపర్ను ఎదుర్కొంటాడు.గత సంవత్సరం ఇక్కడ డ్రేపర్ విజయం - కార్లోస్ అల్కరాజ్ పై సెమీఫైనల్ విజయం - అతను ప్రపంచంలో నాల్గవ స్థానానికి ఎదగడానికి దారితీసింది.కానీ ఆ తర్వాత అతను చేతి గాయంతో ఆరు నెలల పాటు ఎక్కువ సమయం మిస్ అయ్యాడు మరియు కాలిఫోర్నియా ర్యాంక్లో 14వ స్థానానికి చేరుకున్నాడు, సెరుండోలోపై అతని విజయం జూన్ తర్వాత అతను వరుసగా ూ విజయాలు నమోదు చేయడం ఇదే మొదటిసారి.సెరుండోలో 5-4తో రెండవ సెట్కు సర్వీస్ చేశాడు, కానీ కొన్ని తప్పులు డ్రేపర్కు ఓపెనింగ్ ఇచ్చాయి మరియు బ్రిటన్ తిరిగి విరమించుకున్నాడు, సెరుండోలో సర్వ్ను దానిని ముగించే ముందు తదుపరి ఆటలో రెండు బ్రేక్ పాయింట్లను ఆదా చేశాడు.బ్రిటన్కు చెందిన కామెరాన్ నోరీ ఎనిమిదో ర్యాంక్ ఆస్ట్రేలియన్ అలెక్స్ డి మినౌర్ను 6-4, 6-4తో మరియు ఆస్ట్రేలియన్ క్వాలిఫైయర్ రింకి హిజికాటా 10వ ర్యాంక్ అలెగ్జాండర్ బుబ్లిక్ను 6-7 (3/7), 7-6 (7/3), 6-3తో ఓడించడంతో టాప్-10 సీడ్ల జతను పంపారు.ప్రపంచ ర్యాంక్లో 117వ స్థానంలో ఉన్న హిజికాటా, టాప్-10 ఆటగాడిపై తన తొలి విజయాన్ని సాధించి నోరీతో సమావేశానికి చేరుకున్నాడు.మూడో ఇండియన్ వెల్స్ టైటిల్ను వెంబడిస్తూ 13-0 మ్యాచ్ విజయాల పరంపరను నడుపుతున్న అల్కరాజ్, నైట్ సెషన్లో ఫ్రాన్స్కు చెందిన ఆర్థర్ రిండర్నెచ్ను ఎదుర్కొన్నాడు.22 ఏళ్ల స్పెయిన్ ఆటగాడు ఆస్ట్రేలియన్ ఓపెన్ విజయం అతన్ని కెరీర్ గ్రాండ్స్లామ్ పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిపింది మరియు ఫిబ్రవరిలో దోహాలో టైటిల్ను గెలుచుకుంది.ఇప్పుడు అల్కరాజ్ ఇండియన్ వెల్స్లో విజేత సర్కిల్కు తిరిగి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు, అక్కడ గత సంవత్సరం వరుసగా మూడో టైటిల్ కోసం అతని ప్రయత్నం సెమీ-ఫైనల్స్లో డ్రేపర్ చేతిలో పరాజయం పాలైంది.

# బోడో/గ్లిమ్ట్ అద్భుత యూరోప్ ప్రయాణం



ఈ వారం ఛాంపియన్స్ లీగ్ యొక్క 16వ రౌండ్లో ఉన్న జట్ల అద్భుతమైన లైనప్ను చూస్తే, మీరు యూరోపియన్ సాకర్లోని సూపర్-రిచ్ కులీనులను కనుగొంటారు: రియల్ మాడ్రిడ్, లివర్పూల్, బార్సిలోనా, బేయర్న్ మ్యూనిచ్, పారిస్ సెయింట్-జర్మైన్, మాంచెస్టర్ సిటీ మరియు మరిన్ని. ఆపై బోడో/గ్లిమ్ట్ ఉన్నాయి. ఉత్తర నార్వేలోని దాదాపు 55,000 మంది జనాభా కలిగిన మత్స్యకార పట్టణం నుండి వచ్చిన ఈ స్వదేశీ మరియు వినయపూర్వకమైన క్లబ్ నిజంగా యూరప్ యొక్క పవర్హౌస్ క్లబ్లతో కలవకూడదు. సరే, అవి - మరియు అంతే కాదు, అవి వాటన్నింటినీ ఓడిస్తున్నాయి.బోడో/గ్లిమ్ట్ను యూరప్లోని అగ్ర క్లబ్ పోటీలో నాకౌట్ దశకు చేర్చిన ఈ నాలుగు విజయాల పరంపరను చూడండి: మాన్ సిటీకి స్వదేశంలో 3-1, అట్లెటికో మాడ్రిడ్కు 2-1, ఆపై నార్వేజియన్ సాకర్ ఆఫ్ సీజన్లో జరిగిన ప్లేఆఫ్లలో - గత సీజన్ రన్నరప్ - ఇంటర్ మిలన్పై హోమ్-అండ్-అవే విజయాలు.తర్వాత బుధవారం జరిగే చివరి 16 జట్ల మొదటి లెగ్లో పోర్చుగీస్ ఛాంపియన్ స్పోర్టింగ్ లిస్బన్ ఉంది.ఈ లేదా ఏదైనా ఛాంపియన్స్ లీగ్ ప్రచారం యొక్క ఫీల్గుడ్ కథను అందించే చిన్న క్లబ్ గురించి ఇక్కడ తెలుసుకోవాలి బోడో ఆర్కిటిక్ సర్కిల్ పైన, నార్వేజియన్ రాజధాని ఓస్లోకు ఉత్తరాన 1,000 కిలోమీటర్ల (620 మైళ్ళు) కంటే ఎక్కువ దూరంలో ఉంది. నార్వేజియన్ సముద్రం నుండి పశ్చిమ తీరప్రాంతంలో ఉన్న ఇది, సాకర్ యొక్క అగ్ర క్లబ్ పోటీ కంటే ఉత్తరాన ఉంది.సొంత విమానాశ్రయం ఉన్న ఈ పట్టణం దాని అతి తక్కువ రోజులలో ఒక గంట కంటే తక్కువ సూర్యరశ్మిని కలిగి ఉంటుంది, అంటే ఆటగాళ్ళు సూర్యరశ్మి లేకపోవడాన్ని ఎదుర్కోవడానికి సప్లిమెంట్లను తీసుకుంటారు.దీర్ఘ శీతాకాలంలో ఇది చాలా చలిగా మరియు గాలులతో ఉంటుంది, కానీ స్థానికులు తాజా దాని ద్వారా వెళతారు. స్పోర్టింగ్తో జరిగిన కిక్ఆఫ్ కోసం అంచనా వేసిన ఉష్ణోగ్రత 3 సెల్సియస్ (37 ఫారెన్హీట్).సాకర్కు దూరంగా, బోడో 2024లో యూరోపియన్ సంస్కృతి రాజధానిగా పేరుపొందినప్పుడు కొంత ఖ్యాతిని పొందింది.బోడో/గ్లిమ్ట్లోని ఆస్పైరా స్టేడియం దాదాపు 8,000 మంది ప్రేక్షకుల సామర్థ్యాన్ని కలిగి ఉంది, యూరప్లోని అగ్ర క్లబ్ పోటీలలో పెద్ద మ్యాచ్లను నిర్వహించడానికి ఇది చాలా అరుదుగా నిర్మించబడింది.10,000 సీట్ల ఆర్కిటిక్ అరీనా అనే కొత్త స్టేడియం పట్టణం అంచున నిర్మించబడుతోంది కానీ అది అంత పెద్దది కాదు.ఆస్పైరా యొక్క విచిత్రమైన అనుభూతికి తోడుగా ఇది ఒక కృత్రిమ మైదానాన్ని కలిగి ఉంది, దీనిని గడ్డితో పోలిస్తే బంతి దొర్లడం మరియు బౌన్స్ అయ్యే విధానం కోసం సాకర్లోని కొందరు విమర్శిస్తున్నారు.ఖజుఖీూ దాని పోటీల సెమీఫైనల్స్ వరకు మరియు సెమీఫైనల్స్లో సహా ఆమోదించబడిన కృత్రిమ పిచ్లను ఉపయోగించడానికి అనుమతిస్తుంది.1916లో స్థాపించబడిన బోడో/గ్లిమ్ట్ మొదటిసారిగా నార్వేజియన్ ఛాంపియన్గా పట్టాభిషేకం చేయడానికి ఒక శతాబ్దం కంటే ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చింది - మరియు అదృష్టంలో మార్పు మాజీ ఫైటర్ పైలట్ను నియమించడంతో ముడిపడి ఉంది.ఆ జట్టు నార్వేలో రెండవ శ్రేణికి దిగజారింది - నార్వేలో దీనిని "ఎలివేటర్ క్లబ్" అని పిలుస్తారు, ఇది మొదటి రెండు విభాగాల మధ్య ముందుకు వెనుకకు వెళ్ళడం ద్వారా - 2017 ప్రారంభంలో బ్జోర్న్ మాన్స్వెర్క్ను మానసిక కోచ్గా బ్యాక్రూమ్ సిబ్బందిలో చేరమని అడిగినప్పుడు.లిబియాలో బాంబు దాడులకు ముందు మాన్స్వెర్క్ తన స్క్వాడ్రన్ కోసం పద్ధతులను అభివృద్ధి చేశాడు మరియు అతను బోడో/గ్లిమ్ట్లో ఒక తత్వశాస్త్రం మరియు సంస్కృతిని తీసుకువచ్చాడు, ఇది ఆటగాళ్లు వారి భావాల గురించి బహిరంగంగా మాట్లాడేలా, తయారీ మరియు పోషకాహారం వంటి విషయాల గురించి వారి వైఖరులు మరియు దినచర్యలను మార్చుకునేలా మరియు మానసిక శిక్షణ చుట్టూ ఉన్న కళంకాన్ని తొలగించేలా చేసింది.

ఆటగాళ్ళు మరియు కోచ్ క్జెటిల్ నట్సెన్ మాన్స్వెర్క్ యొక్క మార్గాలను పూర్తిగా అంగీకరించారుదాని మరొక ప్రముఖ దాడిదారుడు జెన్స్ పీటర్ హాగ్, అతను 2024లో బోడో/గ్లిమ్ట్కు తిరిగి వచ్చాడు మిలన్కు బయలుదేరిన నాలుగు సంవత్సరాల తర్వాత కానీ తనను తాను స్థిరపరచుకోలేకపోయాడు.2018లో చేరి జట్టు ఎదుగుదలకు సూత్రధారిగా నిలిచిన నట్సెన్ ఆధ్వర్యంలో, బోడో/గ్లిమ్ట్ వెనుకబడి ఉండి రక్షణ కల్పించే ధైర్యవంతుడు కాదు. ఇది స్వేచ్ఛగా ప్రవహించే, అధిక తీవ్రత కలిగిన, దాడి చేసే జట్టు, ఉదాహరణకు, పెప్ గార్డియోలా బృందం ఆస్పైరా స్టేడియంను సందర్శించినప్పుడు, ఇది మ్యాన్ సిటీని అధిగమించింది.2017లో, బోడో/గ్లిమ్ట్లో దాదాపు 40 మంది ఉద్యోగులు మరియు 4.2 మిలియన్ యూరోల ($5 మిలియన్లు) బడ్జెట్ ఉంది.గత సంవత్సరం, క్లబ్ ఆదాయం 80 మిలియన్ యూరోలు ($93 మిలియన్లు), యూరోపా లీగ్లో 26 మిలియన్ యూరోలు ($30 మిలియన్లు) కంటే ఎక్కువ సంపాదించడం ద్వారా మరియు తరువాత ఛాంపియన్స్ లీగ్ నుండి ఆదాయాలు పెరగడం ద్వారా ఇది పెరిగింది. డెలాయిట్ ప్రకారం, 2025 ఆదాయం 1 బిలియన్ యూరోల కంటే ఎక్కువగా ఉన్న రియల్ మాడ్రిడ్తో దీన్ని పోల్చండి.ఇది 2026లో 50 మిలియన్ యూరోలకు ($58 మిలియన్లు) బడ్జెట్ చేస్తోంది, అయితే ఆ సంఖ్య జట్టు ఎంత లోతుగా వెళ్తుందో పెరుగుతుంది. ఛాంపియన్స్ లీగ్లో.బోడో/గ్లిమ్ట్ మరిన్ని చరిత్ర సృష్టించి స్పోర్టింగ్ను అధిగమించగలిగితే, అది క్వార్టర్ ఫైనల్స్లో ప్రీమియర్ లీగ్ లీడర్ ఆర్సెనల్ లేదా 2023-24 సీజన్లో జర్మన్ ఛాంపియన్ అయిన బేయర్ లెవర్కుసేన్ను ఎదుర్కొంటుంది.

ఎస్ఎంఎస్

## గోల్డ్ వాజ్ జైపూర్కు




ఈ సీజన్లో జైపూర్ పోలో జట్టు తమ అద్భుతమైన పరుగును కొనసాగించింది, ప్రతిష్టాత్మక ఎస్ఎంఎస్ గోల్డ్ వాస్లో హహ మహారాజా సవాయి పద్మనాభ్ సింగ్ జట్టును విజయానికి నడిపించారు, హోరాహోరీగా జరిగిన ఫైనల్లో కృష్ణ పోలోపై 6-5.5 తేడాతో స్వల్ప విజయం సాధించి సీజన్లో తొమ్మిదవ టైటిల్ను కైవసం చేసుకున్నారు. ఆ జట్టు ముందుగా ఆర్పిసితో జరిగిన బలమైన సెమీ-ఫైనల్ ప్రదర్శనతో ఫైనల్లో తమ స్థానాన్ని నిర్ధారించుకుంది. ఫైనల్ హోరాహోరీగా సాగింది, రెండు జట్లు చుక్కర్లలో ఊపును మార్చుకున్నాయి. జైపూర్ సానుకూలంగా ప్రారంభమైంది, ప్రారంభ దాడి ఒత్తిడి ద్వారా మొదటి చుక్కర్ ముగింపులో 2-1.5 ఆధిక్యాన్ని సాధించింది. రెండవ చుక్కర్లో కృష్ణ పోలో స్పందించాడు, క్రిస్ విశాల్ సింగ్ రాథోడ్ నాయకత్వం వహించి హాఫ్ టైం నాటికి తన జట్టుకు 3.5-3 ఆధిక్యాన్ని అందించాడు.మూడవ చుక్కర్లో జైపూర్ గేర్ మార్చాడు, స్వాధీనంపై నియంత్రణను తిరిగి పొందాడు మరియు స్కోరింగ్ అవకాశాలను ఉపయోగించుకున్నాడు. హహ మహారాజా సవాయి పద్మనాభ్ సింగ్ క్లినికల్ ఫినిషింగ్తో దాడికి నాయకత్వం వహించాడు, జట్టు 5-3.5తో ముందుకు సాగడానికి సహాయం చేశాడు.కృష్ణ పోలో చివరి చుక్కర్లో కృష్ణ విశాల్ సింగ్ రాథోడ్ మరియు ఆర్కే సిద్ధాంత్ సింగ్ గోల్స్తో దృఢమైన సవాలును ఎదుర్కొన్నారు. అయితే, చివరి దశల్లో జైపూర్ ప్రశాంతతను కొనసాగించింది, వారి రక్షణాత్మక నిర్మాణాన్ని నిలుపుకుంది మరియు ఆటను సమర్థవంతంగా నిర్వహించి 6-5.5 విజయాన్ని సాధించింది మరియు ఎస్ఎంఎస్ గోల్డ్ వాజ్ను ఎత్తివేసింది.సెమీ-ఫైనల్స్ - జైపూర్ జం ఆర్పీసీ ఆర్పిసితో జరిగిన సెమీ-ఫైనల్లో, మొదటి చుక్కర్ చివరిలో ఆర్పిసి 3.5-1 ఆధిక్యంలోకి వెళ్లడంతో జైపూర్ ప్రారంభ లోటును అధిగమించింది. రెండవ చుక్కర్లో బ్రదర్ హర్షోద్య సింగ్ మరియు మిస్టర్ యోగేంద్ర సింగ్ గోల్స్ ద్వారా జైపూర్ స్థిరంగా స్పందించింది, హాఫ్ టైం నాటికి 4.5-4తో వెనుకబడి అంతరాన్ని తగ్గించింది.మూడవ చుక్కర్లో జైపూర్ తమ రక్షణను కఠినతరం చేసి, ఆధిక్యాన్ని నియంత్రించడంతో జోరు నిర్ణయాత్మకంగా మారింది.

ఇరాన్ మహిళా ఫుట్బాల్

## ఆటగాళ్లకు ఆస్ట్రేలియా ఆశ్రయం



ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పుడు టోర్నమెంట్ కోసం ఆ దేశాన్ని సందర్శిస్తున్న ఇరాన్ మహిళా సాకర్ జట్టులోని ఐదుగురు సభ్యులకు ఆస్ట్రేలియా ఆశ్రయం మంజూరు చేసిందని ఆస్ట్రేలియా హోం వ్యవహారాల మంత్రి టోనీ బర్క్ మంగళవారం తెలిపారు.ఆశ్రయం పొందాలనే కోరిక గురించి బహిరంగంగా మాట్లాడని మహిళలకు సహాయం అందించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వానికి ఆస్ట్రేలియాలోని ఇరాన్ గ్రూపులు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రోజుల తరబడి విజ్ఞప్తి చేసిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఆటగాళ్ళు తమ మొదటి మ్యాచ్కు ముందు ఇరాన్ గీతాన్ని పాడనప్పుడు జట్టు ఆస్ట్రేలియాలో విస్తృతమైన ఊహాగానాలు మరియు వార్తా కవరేజీని పొందింది.స్థానిక సమయం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున, ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసు అధికారులు ఐదుగురు మహిళలను ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్లోని వారి హోటల్ నుండి ఆశ్రయం అభ్యర్థనలు చేసిన తర్వాత "సురక్షిత ప్రదేశానికి" తరలించారు. అక్కడ, వారు బర్క్ను కలిశారు మరియు వారి మానవతా వీసాల ప్రాసెసింగ్ను ఖరారు చేసినట్లు మంత్రి గంటల తర్వాత బ్రిస్బేన్లో విలేకరులకు తెలిపారు."ఆ నిర్ణయం ప్రతి ఒక్కరికీ ఎంత కష్టమో నేను ఊహించుకోవాలనుకుంటున్నాను, కానీ నిన్న రాత్రి అది ఆనందంగా, ఉపశమనంగా ఉంది" అని బుర్కే అన్నారు, పత్రాలపై సంతకం చేస్తున్నప్పుడు మహిళలు నవ్వుతూ, చప్పట్లు కొడుతున్న ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "ఆస్ట్రేలియాలో జీవితాన్ని ప్రారంభించడం పట్ల ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారు."ఆశ్రయం పొందిన మహిళలు తమ పేర్లు మరియు చిత్రాలు ప్రచురించబడినందుకు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఆటగాళ్ళు తాము "రాజకీయ కార్యకర్తలు కాదు" అని స్పష్టం చేయాలనుకుంటున్నారని బుర్కే జోడించారు.జట్టులోని 21 మంది మరియు ఇతరుల భవిష్యత్తు ఇంకా తెలియదు ఇరాన్ జట్టు గత నెలలో మహిళల ఆసియా కప్ కోసం ఆస్ట్రేలియాకు చేరుకుంది, ఇరాన్ యుద్ధం ప్రారంభమయ్యే ముందు. వారాంతంలో ఆ జట్టు టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది మరియు బాంబు దాడులకు గురైన దేశానికి తిరిగి వచ్చే అవకాశాన్ని ఎదుర్కొంది. ఇరాన్ ప్రధాన కోచ్ మార్జియే జాఫారి ఆదివారం ఆటగాళ్ళు "వీలైనంత త్వరగా ఇరాన్కు తిరిగి రావాలనుకుంటున్నాము" అని అన్నారు, ఆస్ట్రేలియన్ వార్తా సంస్థ ూూ ప్రకారం. అధికారిక జట్టు జాబితాలో 26 మంది ఆటగాళ్లు, జాఫారి మరియు ఇతర కోచింగ్ సిబ్బంది ఉన్నారు. జట్టులోని అందరికీ ఆశ్రయం కల్పించే అవకాశాన్ని కల్పించామని బర్క్ చెప్పారు."ఈ మహిళలు ఆస్ట్రేలియాలో బాగా ప్రాచుర్యం పొందారు, కానీ వారు తీసుకుంటున్న నిర్ణయాలతో వారు చాలా క్లిష్ట పరిస్థితిలో ఉన్నారని మేము గ్రహించాము" అని బర్క్ అన్నారు. "వారు కోరుకుంటే ఆస్ట్రేలియా అధికారులతో మాట్లాడే అవకాశం వారికి ఉంటుంది." మిగిలిన ఆటగాళ్ళు ఎప్పుడు ఆస్ట్రేలియాను విడిచి వెళ్ళాలో స్పష్టంగా తెలియలేదు.ఆస్ట్రేలియాలో ప్రసిద్ధి చెందిన ఇరానియన్ జట్టు ఇరాన్కు తిరిగి వస్తే ఆటగాళ్ళు ఎదుర్కొనే బెదిరింపులను బుర్కే వివరించలేదు. టోర్నమెంట్ సందర్భంగా, స్వదేశంలో పరిస్థితిపై వ్యాఖ్యానించడానికి మహిళలు ఎక్కువగా నిరాకరించారు, అయితే ఇరాన్ ఫార్వర్డ్ సారా దిదార్ బుధవారం ఒక వార్తా సమావేశంలో తమ కుటుంబాలు, స్నేహితులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

# తారక్ 'డ్రాగన్' సంగతేంటి?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. ఇప్పుడు టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ మూవీతో బిజీగా ఉన్నారు. భారీ బడ్జెట్ తో.. హై రేంజ్ లో రూపొందుతున్న ఆ సినిమాపై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో మూవీ కోసం అంతా వెయిట్ చేస్తున్నారు. అయితే డ్రాగన్ రిలీజ్ డేట్ వాయిదా పడుతుందేమోనని ఇప్పుడు రూమర్లు వినిపిస్తున్నాయి. నిజానికి డ్రాగన్ మూవీని 2026 జూన్ లో విడుదల చేయాలని మేకర్స్ టార్గెట్ గా పెట్టుకున్నారు. షూటింగ్ షెడ్యూల్ ను కూడా అదే ప్రకారం ప్లాన్ చేశారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్నేషనల్ ఇష్యూస్ సినిమా పనులకు అడ్డంకిగా మారినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ ఆగిపోయినట్లు సమాచారం. దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్రత్యేకంగా ఎడారి నేపథ్యంలో సినిమాలోని కొన్ని యాక్షన్ సన్నివేశాలు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. వాటిని జోర్డాన్ దేశంలోని ఎడారి ప్రాంతాల్లో చిత్రీకరించాలని భావించారట. ఇప్పటికే అక్కడ ఒక చిన్న షెడ్యూల్ ను కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రశాంత్ నీల్ విజన్ కు తగ్గట్టుగా ఇంకా కొన్ని సన్నివేశాలను ఇక్కడ షూట్ చేయాల్సి ఉందని సమాచారం. కానీ ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ లో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా అక్కడ షూటింగ్ చేయడం మేకర్స్ కు పాజిబుల్ అవ్వడం లేదట. కొన్ని సెక్యూరిటీ సమస్యలతోపాటు జర్నీ లిమిట్స్ కూడా ఉండటంతో మేకర్స్ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. దీంతో ఆ ఎడారి సన్నివేశాలను ఎక్కడ చిత్రీకరించాలనే దానిపై వేరే లొకేషన్స్ ను పరిశీలిస్తున్నారని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. ఆఫ్రికాలోని కొన్ని దేశాలు, అలాగే ఇతర ఎడారి ప్రాంతాలు షూటింగ్ కు సెట్ అవుతాయా అనే దానిపై మేకర్స్ పరిశీలిస్తున్నారని సమాచారం. అయితే కొత్త లొకేషన్స్ ఫిక్స్ చేయడం, అక్కడ అనుమతి పొందడం, కొత్తగా షూటింగ్ ప్లాన్ చేయడం వంటి ప్రాసెస్ లకు సమయం పట్టే అవకాశముంది. అందుకే సినిమా 2026లో రిలీజ్ అవ్వదేమోనని ఇప్పుడు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ పరిస్థితులు చూస్తే మాత్రం.. జూన్ లో డ్రాగన్ విడుదల కావడం కష్టమేనని కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఏంటి ఇంకా లేట్ అవుతుందా అంటూ ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే సినిమా పోస్ట్ పోన్ విషయంపై మేకర్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు.

# కత్తి కాంతరావు స్మారక జాతీయ పురస్కారం ప్రధానోత్సవం



భారత కల్చరల్ అకాడమి, తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో నటప్రపూర్ణ కత్తి కాంతరావు స్మారక జాతీయ పురస్కారాన్ని నటకిరీటి డా.రాజేంద్రప్రసాద్ కు అందజేశారు. ఘనంగా జరిగిన ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్ధసారథి ఐఎఎస్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ప్రముఖ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, సీనియర్ నటి కవిత, తెలంగాణ ఎఫ్ డీసీ ఎండీ, ఐ అండ్ పీఆర్ కమిషనర్ శ్రీమతి ప్రియాంక, దర్శకులు ప్రేమ్ రాజ్, విజన్ వీవీకే అధినేత విజయ్ కుమార్, నాగబాల డి.సురేష్ కుమార్, గీత రచయిత వెనిగళ్ల రాంబాబు, శ్రీ చిత్తరంజన్, శ్రీ శ్రీనివాసరాజు, శ్రీ అక్కినేని శ్రీధర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారథి, రచయిత మామిడి హరికృష్ణ, సినీ పాత్రికేయుడు ప్రభు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిపి నటి జ్యోతి, సీనియర్ నటి డబ్బింగ్ జానకి, కాంతరావు కుమార్తె సుశీలతో పాటు వివిధ రంగాల్లోని మహిళల్ని సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నటకిరీటి డా.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ – నటుడిగా 48 ఏళ్ల సుదీర్ఘ అనుభవం నాది. ఐదు జనరేషన్స్ హీరోలతో కలిసి నటించే అదృష్టం నాకు దక్కింది. ఇది నా జీవితంలో మర్చిపోలేని రోజు. ఎంతోమంది గొప్ప గొప్ప అతిథుల సమక్షంలో నాకు కాంతరావు స్మారక జాతీయ పురస్కారం అందించారు. ఇందాక మామిడి హరికృష్ణ గొప్పగా చెప్పాడు. రామారావు గారు, నాగేశ్వరరావు గారు ఇండస్ట్రీకి రెండు కళ్లు అయితే, కాంతరావు గారు తిలకం లాంటివారు. లవకుశ చిత్రంలో లక్ష్మణుడి పాత్రలో ఆయన చిరస్మరణీయ నటన చూపించారు. అలాగే మనకు నారదుడు అంటే కాంతరావు గారే. ఆయనను ఎన్నోసార్లు కలిసే అవకాశం నాకు దక్కింది. ఎన్టీఆర్, ఏఎన్నార్ తో కలిసి ఎన్నో చిత్రాల్లో నటించారు. జానపద చిత్రాల్లో కాంతరావు గారికి సాటి ఎవరూ లేరు. అలాంటి గొప్ప నటుడి అవార్డ్ నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నా. మా పార్థసారథి, ఎస్వీ కృష్ణారెడ్డి, కవిత, రామచందర్ రావు గారు ..ఇలా ఆత్మీయ అతిథులు ఎందరో నా పురస్కార కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. నేను తయారు చేసుకున్న దర్శకుడు ఎస్వీ. ఆయన నాతో చేసిన రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు చిత్రాలను ఇప్పటికీ పిల్లలు, పెద్దలు తేడా లేకుండా ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారు. కవిత నాతో నటించిన హీరోయిన్, డబ్బింగ్ జానకి గారు నాకు అమ్మగా ఎన్నో చిత్రాల్లో నటించారు. ఎన్నో వైవిధ్యమైన చిత్రాల్లో నటించే అవకాశం నాకు దక్కింది. నాకన్నా నాకు దక్కిన అవకాశమే గొప్పదని భావిస్తుంటా. గత నలభై ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువాళ్లు నా సినిమాలు చూసి వాళ్ల జీవితంలోని కష్టాలు మర్చిపోతున్నారు అంటే నటుడిగా నాకు సార్థకత చేకూరినట్లే, ఇలాంటి అవార్డులు తీసుకునే అర్హత నాకు ఉన్నట్లే అన్నారు.

# మార్చి 27న వరల్డ్ వైడ్‌గా సుయోధన



ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రియదర్శి, ద్రిషిక చందర్ హీరో హీరోయిన్ గా డైలాగ్ కింగ్ సాయికుమార్, సీనియర్ హీరోయిన్ ప్రేమ కీలకపాత్రల్లో నటించిన చిత్రం సుయోధన. వై ఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని బోసుబాబు నిడుమోలు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా మార్చి 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ డేట్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత బోసుబాబు నిడుమోలు మాట్లాడుతూ మంచి కదా కదానాలతో అత్యుత్తమ ప్రమాణాలతో సుయోధన చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. ప్రియదర్శి సాయికుమార్ ద్రిషిక చందర్ , సీనియర్ హీరోయిన్ ప్రేమ కీలక పాత్రలు పోషించారు. జై క్రిష్ సంగీత దర్శకత్వం వహించారు. రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ ను అందించారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమాను మార్చి 27 న ప్రేక్షకులముందుకు తీసుకువస్తున్నాము. త్వరలో ఈ సినిమా టీజర్ ట్రైలర్ మరియు పాటలను రిలీజ్ చేస్తాము అన్నారు.

# సమ్మర్ రిలీజ్‌కు రెడీ అవుతున్న దీవాన



శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా దీవాన. ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తున్నారు. దీవాన సినిమాను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సమ్మర్ లో దీవాన సినిమా గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. దీవాన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ సినిమా స్టోరీ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఇంటెన్స్ లవ్ స్టోరీగా వస్తున్న దీవాన హర్షిత్ రెడ్డి కెరీర్ లో మరో గుర్తుండిపోయే సినిమా కానుంది.



# సత్యవతిగా రీతు వర్మ

మ్యాచో స్టార్ టి గోపీచంద్, విజనరీ దర్శకుడు సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న హిస్టారికల్ మూవీ గోపీచంద్33 తో రాబోతున్నారు. పవన్ కుమార్ ప్రజెంట్స్ చేస్తున్న ఈ చిత్రం గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రాలలో ఒకటిగా రూపొందు తోంది. ఈ చిత్రంలో రీతు వర్మ, టి గోపిచంద్ సరసన కథానాయికగా నటిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె పాత్ర సత్యవతిని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా పరిచయం చేశారు. పోస్టర్‌లో రీతూ వర్మ అద్భుతమైన గ్రేస్‌తో పాటు ఫియర్స్, కమాండింగ్ లుక్‌లో కనిపిస్తు న్నారు. విల్లు ఎక్కుపెట్టి ఏకాగ్రతతో కనిపిస్తూ, ఒక యోధురాలిలా ధైర్యం, సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నారు. పీరియడ్ స్టైల్ దుస్తులు, సంప్రదాయ ఆభరణాలు, యుద్ధానికి సిద్ధంగా ఉన్న లుక్ ఆమె పాత్రలోని పవర్ ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ సినిమాలో రీతూ వర్మ పూర్తిగా కొత్త తరహా పాత్రలో కనిపించనున్నారు. 7వ శతాబ్దంలో పర్వత ప్రాంతాల్లో నివసించే ఒక గిరిజన తెగకు చెందిన మహిళగా ఆమె పాత్ర ఉంటుంది. తన నటన ద్వారా రీతూ వర్మ ఆ పాత్రకు సహజత్వం, భావోద్వేగాలను తీసుకురానున్నారు. ఈ చిత్రంలో హీరో గోపీచంద్ ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా మేకోవర్ అయ్యి ప్రత్యేకంగా సిద్ధమయ్యారు.

## "ఇంకా ఎం అనుకోలేదు"

# క్రేజీ టైటిల్ అనౌన్స్‌మెంట్



ఈటీవీ విన్‌తో కలిసి గతంలో పలు విజయవంతమైన ప్రాజెక్టులను అందించిన నిర్మాత వంశీ నందిపాటి, మరోసారి ఈటీవీ విన్‌తో కలిసి "ఇంకా ఎం అనుకోలేదు" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముందుగా వచ్చిన వారి కలయికలోని సినిమాలు వినోదభరితంగా, ప్రత్యేకమైన హాస్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. "ఇంకా ఎం అనుకోలేదు" చిత్రానికి రచయిత–దర్శకుల జోడీ ప్రణయ్ వల్లూరిపల్లి, గిరి పెమ్మసాని దర్శకత్వం వహిస్తున్నారు. సంగీతాన్ని సింజిత్ ఎర్రమిల్లి అందిస్తుండగా, సినిమాటోగ్రఫీని రేహాన్ షేక్ నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను మంగళవారం విడుదల చేశారు. ఇప్పుడు సోషల్ మీడియా అంతా ఈ అనౌన్స్‌మెంట్ వీడియోపై, టైటిల్‌పైనే ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సాధారణ ప్రమోషన్ విధానాన్ని కాకుండా, వినూత్నంగా మీమ్స్‌తో నిండిన సరదా వీడియో ద్వారా టైటిల్‌ను ప్రకటించారు. ఇందులో వ్యంగ్యంతో పాటు పాత ఈటీవీ థీమ్‌ను గుర్తుచేసే అంశాలు, హాస్యభరితమైన శైలి కనిపించాయి. వీడియోలో వివిధ మీమ్ రిఫరెన్స్‌లు, చమత్కారమైన పంచ్‌లు వినోదాన్ని పెంచాయి. ఇంటర్నెట్ స్టైల్ కామెడీతో రూపొందిన ఈ క్లిప్ ప్రారంభం నుంచి చివరి వరకు ఆసక్తిని కలిగిస్తుంది. అలాగే ఈ ప్రకటనలో నటీనటుల వివరాలను మేకర్స్ వెల్లడించకుండా ఉంచడం ఆసక్తిని మరింత పెంచింది.

# మేగజైన్ షీ ఇండియా కవర్‌పేజ్ కోసం నభా

ఇంటర్నేషనల్ వుమెన్స్ డే సందర్భంగా ప్రముఖ మేగజైన్ షీ ఇండియా స్టార్ హీరోయిన్ నభా నటేష్ ను తన కవర్ పేజీగా పబ్లిష్ చేసింది. నభా నటేష్ తన యాక్టింగ్ జర్నీతో ఎంతోమంది వుమెన్ ను ఇన్స్ పైర్ చేస్తోందని ఈ సందర్భంగా కవర్ పేజీ స్టోరీలో ప్రచురించారు. నభా తన గ్రేస్, గ్లోరీతో ఆకట్టుకుంటోందని, ఆమె అన్ స్టాపబుల్ గా తన కెరీర్ కొనసాగిస్తోందని షీ ఇండియా మేగజైన్ ప్రశంసించింది. గత కొన్నేళ్లుగా టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్‌గా కెరీర్ కొనసాగిస్తోంది నభా నటేష్. అందం, ప్రతిభ కలగలిపిన నటిగా ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. ఈ నాయిక ప్రస్తుతం రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధంలో నటిస్తోంది. ఈ రెండు చిత్రాలు త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. స్వయంభు, నాగబంధం చిత్రాలతో మరోసారి తన సత్తా చాటబోతోంది అందాల తార.


# 'టెక్స్‌లా' గ్రాండ్ లాంచ్



ఐశ్వర్యా రజినీకాంత్ దర్శకత్వంలో కన్నన్ రవి గ్రూప్ బ్యానర్‌పై నిర్మాత కన్నన్ రవి నిర్మిస్తున్న 'టెక్స్‌లా' చిత్ర ప్రారంభ వేడుక చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ చిత్రంలో జై, సురాజ్ వెంజరమూడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆనంద్ రాజ్, జి.ఎం. సుందర్, జార్జ్ మారియన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. నిర్మాత కన్నన్ రవి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, దీపక్ రవి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఇంట్రో వీడియోకు మంచి స్పందన వచ్చింది. చెన్నైలోని ఒక స్టార్ హోటల్‌లో అధికారికంగా సినిమా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు నామ్ తమిళర్ కచ్చి చీఫ్ కోఆర్డినేటర్ సీమన్, లతా రజినీకాంత్, ప్రముఖ నిర్మాత ఆర్.బి. చౌదరి, దర్శకుడు బాలా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమిళ సినీ పరిశ్రమకు చెందిన పలువురు నిర్మాతలు, నటులు, టెక్నీషియన్లు, డిస్ట్రిబ్యూటర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాత కన్నన్ రవి మాట్లాడుతూ.. "ఇలాంటి వేదికపై మాట్లాడటం ఆనందంగా వుంది. సినిమా రంగంలో నేను ఇంకా చిన్న చిన్న అడుగులు వేస్తున్నవాడినే. వ్యాపార రంగంలో ధైర్యంగా మాట్లాడగలిగినా, సినిమాల విషయానికి వస్తే నేను ఇంకా నేర్చుకుంటున్న విద్యార్థినే. తమిళనాడుకు చెందిన సూపర్ స్టార్ కుటుంబంతో కలిసి పని చేసే అవకాశం రావడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.

## 'రాకాస' నుంచి ఆకట్టుకునే

# 'రపప్పా.. రపప్పా' సాంగ్



'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఎన్నో అవార్డుల్ని, రివార్డుల్ని అందుకు న్నారు. అలాంటి ఓ అద్భుతమైన సినిమా తరువాత జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో రిలీజ్ చేసిన 'రాకాస' గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇంత వరకు చేసిన ప్రమోషనల్ కార్యక్రమాలు ఆడియెన్స్‌ని ఆకట్టుకున్నాయి. ఇక ఈ టీం మ్యూజికల్ ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేసింది. 'రపప్పా.. రపప్పా' అంటూ సాగే ఈ పాట ఎంతో చక్కగా ఉంది. హీరోయిన్ పట్ల హీరోకి ఉన్న ప్రేమ, తనకి బదులుగా వేరే వాడ్ని పెళ్లి చేసుకుంటోన్న తరుణంలో హీరోయిన్ గురించి హీరో చెప్పడం, తన బాధను వివరించడం ఈ పాటలో కనిపిస్తోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044